ఆంధ్ర సచిత్ర వారపత్రిక

30-1-81

ఒక రూపాయి





ఎక్కువ నురుగుతో హిమానీ మీ ప్రతీ అంగాలలో నున్న మురికిని నిర్మూలించగలదు


మీ చర్మాన్ని ఏ విధంగా వుంచాలో అటువంటిదే హిమానీ ఒక స్వచ్ఛమైన పారదర్శకమైన సబ్బు.

ఇప్పుడు మీ పట్టణానికి కూడా వచ్చింది


గ్యారంటీ

60 సంవత్సరముల నుండి హిమానీ గ్లిసరిన్ సబ్బు ప్రకృతి శుద్ధమైన నూనెలతో తయారు చేయబడుతుంది ధరలు బాగా హెచ్చింప

B/I TEL

లోకంపోకడ * ఊరిమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938 1972]

శుక్రవారం : 30-1-'81

రౌద్రినామ సం. పుష్య బ. దశమి

సంపుటము 74 సంచిక 20

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30


విడి ప్రతి వెల ఒక రూపాయి

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

1950 కి ముందుగా మీరు జన్మించినట్లైతే ఈ ప్రకటన పూర్తిగా చదవండి.



10 కి 9 మంది ప్రజలకి 30 ఏళ్ళకి పైబడ్డ వారికి జుట్టు వూడటం సంభవిస్తుంది...మరి ఇది వారికి తెలియదు!

ఆ 9 మందిలో మీరు ఒక్కరైతే ప్యూర్ సిల్విక్రిన్ వాడటం నేడే ప్రారంభించండి.

మీ దువ్వెనతో మీ జుట్టును గట్టిగా దువ్వండి. మీ దువ్వెన మీదకి వెంట్రుకలు వచ్చినట్టయితే ఆనవాలు మీ జుట్టు వూడిపోతుందన్నమాట. మీరు వెంటనే—అంటే యిప్పుడే చర్య తీసుకోవాలి. లేకపోతే మీ జుట్టు పల్చనైపోయినట్టు మీకు అద్దంలో స్పష్టంగా కన్పించటం ప్రారంభిస్తుంది. ముఖ్యమైన ఎమినో ఏసిడ్‌లు జుట్టుకి సహజమైన ఆహారం. అవి కొరతైతే, జుట్టుపల్చబడిపోయి ఆరోగ్యం కోల్పోతుంది. వాటి కొరతని తొలగించక పోయినట్టయితే



జుట్టు వూడిపోతూనే వుంటుంది. అందుచేత మీరు ప్యూర్ సిల్విక్రిన్ వాడటాన్ని ఈరోజే ప్రారంభించటం అవసరం.

ప్యూర్ సిల్విక్రిన్‌లో ఏమిటి ఉంటాయంటే :

① పెద్దది చేసిన ఒక ప్యూర్ సిల్విక్రిన్ చుక్క సహజ జుట్టు అవసరాలని తీర్చేందుకు దేహం సమకూర్చే 17 ఎమినో ఏసిడ్‌ల అపూర్వ సమ్మేళనమే ప్యూర్ సిల్విక్రిన్.

ప్యూర్ సిల్విక్రిన్ ఎలా పని చేస్తుందంటే :

② లోపలకు చొచ్చుకు వెళ్ళే చర్య.

ప్యూర్ సిల్విక్రిన్ వెంట్రుకల మొదళ్లలోవరకు వెళ్ళేదాక దాన్ని తలమీద చర్మ భాగంలో యింకేట్టు బాగా మర్దనం చెయ్యండి. శాస్త్ర పరిశోధనలతో రూపొందించి ప్యూర్ సిల్విక్రిన్‌లో ఇమిడ్చిన ప్రక్రియ పద్ధతి యిప్పుడు పని చెయ్యటం ప్రారంభిస్తుంది ; మళ్ళీ జుట్టు పెరుగుదల కొనసాగేట్టు దోహదం చేస్తుంది. మీ జుట్టు మళ్ళీ యథా ప్రకారం అరోగ్యంగా పెరిగే వరకూ మీరు ప్యూర్ సిల్విక్రిన్‌ని రోజుకి రెండుసార్లు చొప్పున ప్రతి రోజూ వాడండి.

ప్యూర్ సిల్విక్రిన్

ఇప్పుడు కొత్త పేక్‌లో వస్తోంది.



OBM/5005/Tel

ఉత్తరాలు

ఒక పాఠకుని లేఖ

గత 74 సంవత్సరాలుగా ఆంధ్రుల అభిమాన వారపత్రికగా తెలుగు పాఠకుల మనస్సులో స్థిర స్థానం ఏర్పరచుకున్న ఆంధ్రుల ప్రియ అగ్రశ్రేణి వారపత్రిక ఆంధ్ర సచిత్ర వారపత్రిక గత సం. లో — అంటే, 1980లో తెలుగు పాఠకులకు చేసిన సేవను చిన్న సింహావలోకనం చేసి పాఠకుల ముందుంచుతున్నాను.

1980లో ఆంధ్ర సచిత్ర వారపత్రిక ది. 4 1 80 నుంచి 26 12 80 వరకు మొత్తం 53 సంచికలు వెలువడ్డాయి ఈ 53 సంచికల్లో మొత్తం 138 మామూలు కథలు, 4 పెద్ద కథలు, ఒక నాటకం ప్రచురించబడ్డాయి పెద్ద కథలో "ఏమిస్తే ఏమవుతుంది?" అనేది ఎక్కువ వారాలు అంటే 5 వారాలు ప్రచురింపబడింది. క్రొత్త పాత భేదం లేకుండా అనేకమంది రచయిత[త్రు]ల కథలు ఆం స వా ప ప్రచురించింది మొత్తం 6 సీరియల్ నవలలు సంపూర్తిగా ప్రచురింపబడ్డాయి వీటిల్లో 4 నవలలకు మహిళలు కర్తలుగా, 2 నవలలను పురుషులు రచించారు అన్నింటిలోని అనుభూతి — అనుబంధం వైవిధ్యం గలదిగా ఉంది మువ్వలమురళి [రచయిత్రి ఆర్ సంధ్యాదేవి] నవలపై అనేక విమర్శలు వచ్చాయి. ఈ నవలే కాకుండా కళ్యాణి సత్యరాజు రచించిన ప్రేమ పిపాసం సైతం ఫార్ములా ధోరణిలో ఉంది విసుగు కలిగించింది దిగిరాని స్వర్గాలు మాత్రం కొద్దిపాటి సంతోషం కలిగించింది

ఇక ముఖ చిత్రాల విషయానికొస్తే ఆంధ్ర సచిత్ర వారపత్రికపై సింగిల్‌గా కుమారి శ్రీదేవి ఎక్కువగా అంటే నాలుగుసార్లు ప్రచురింపబడగా, కుమారి రతి, శ్రీమతి సీమ, శ్రీ కృష్ణంరాజు రెండేసి సార్లు ప్రచురింపబడ్డారు. ది.7.3.80 సంచికపై ప్రచురింపబడ్డ ప్రేమ్‌నారాయణ్ ముఖ చిత్రం నిండుగా ఉంది. ది. 12 12 80 సంచికపై ప్రచురింపబడ్డ కృష్ణంరాజు ముఖ చిత్రం హ్యాండ్‌గా ఉంది

పంతంగి రవీంద్ర శ్రీనివాస్ [ఖమ్మం]

"ఉత్తరాలు"

16.1 81 ఆంధ్రపత్రిక చ ది వా ప. ఉత్తరాలు శీర్షికలో శ్రీనివాసరావు, సత్యప్రసాద్‌రావు గార్ల అభిప్రాయంతో మేము కూడా ఏకీభవిస్తున్నాము 80వ సం పత్రిక ముఖచిత్రాలన్నీ ఇంచుమించు నటీమణులవే చాల ఎక్కువ ముఖచిత్రాల విషయంలో తగు జాగ్రత్త తీసుకుని, అప్పుడప్పుడు ప్రకృతి దృశ్యాల వంటివి కూడా ప్రచురిస్తే పత్రిక మరింత ఎక్కువ ప్రజాదరణపొంది, ఎక్కువ కాలం నిలిచిపోవాలని మా అభిలాష.

ఈ వారం కథలు చక్కని శైలితో హృదయ రంజకంగా ఉన్నాయి. కార్టూన్స్ ఎక్కువ వేస్తే బాగుంటుంది

ఎస్ వి ఉమా శ్యామల [భువనేశ్వర్]

* * *

16.1 81 తేది మాధవి ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో ఉత్తరాలులో ప్రచురించిన 1980లో ముఖచిత్రాల సమీక్ష బాగుంది కాని ఇందులో కొందరు నటుల ముఖచిత్రాలను ప్రచురించక వారిపై శీతకన్ను వేశారన్న ఆరోపణ సమంజసంగా లేదు. ఎందుకంటే పత్రిక నడిపే యాజమాన్యం వారం వారం ప్రచురించే ఎన్నో శీర్షికల గురించి ఆలోచించి ప్రతి వారం పాఠకులకు నచ్చేలా అందజేయాలనే ఉంటారు. కాని ఇలాంటి విమర్శలు కూడా ఉంటాయని ఆలోచించేందుకు వారికి వ్యవధి ఉండదని మనము గ్రహించాలి.

అస్సర్ హుస్సేన్ [గిరింపేట]

"శుభాకాంక్షలు"

ఒక రోజు రెండు రోజులు కాదు. ఇప్పుడూ అప్పుడూ కాదు. ఎల్లవేళలా ఆంధ్ర సచిత్ర వారపత్రిక విరిసిన గులాబీలా, మూడు పూవులూ ఆరు కాయలుగా వెలుగొందాలని కోరుతూ జరుగుతున్న కాలాన్ని [సంవత్సరాన్ని] వీడి, కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న శుభ సందర్భంలో నా హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు.

సురేంద్రనాథ్ [ఆదోని]

కార్టూన్స్

ఆంధ్రసచిత్ర వారపత్రికకు నా హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు! రాధిక ముఖచిత్రంతో వెలువడిన 9 1 81 పత్రిక మమ్మల్ని ఎప్పటిలా ఆకట్టుకోలేకపోయింది. కారణం ముఖచిత్రం ఆకర్షణగా లేకపోవటం. రాగలహరి సీరియల్ బోరు కొడుతోంది. స్పందన ఫరవాలేదు బాగా సాగుతోంది. చల్లని మాట కథ చప్పగా ఉంది. ఎన్నో మంచికథలు అందించే పత్రిక ఈ వారం ఏమీ బాగా లేదు జి. వి. జి. గారి సినిమా వార్తలు, ఫోటోలు బాగున్నాయి. ఈ వారం పత్రికలో కటూరిగారి కార్టూన్ల కోసం ఎంతో వెతికాను ప్రచురించిన కార్టూనులు నవ్వుకు బదులు విసుగుతెప్పిస్తున్నాయి.

జి. శ్రీనివాసరావు [వేదరపెట్ల]

డాక్టర్ సలహాలు

9 1 81వ తేది పత్రిక ముఖ చిత్రం ఏమంత ఆకర్షణీయంగా లేదు ఈ వారం ప్రచురించిన చల్లని మాట కథ చాల బాగుంది. సీరియల్స్ చాల ఇంటరెస్టింగ్‌గా ముందుకు సాగుతున్నాయి ఈ వారం అమర్ మోహన్, బి ఎస్ రెడ్డిగార్ల కార్టూన్స్ చాల బాగున్నాయి, డాక్టరు సలహాలు శీర్షిక మాకెంతో బాగా ఉపయోగపడుతోంది.

ఆర్. పార్వతి, ప్రమీళ, సావిత్రి, సుధ [అనంతపురం]

ముఖ చిత్రం


ఎం. ఆర్. రాధిక ముఖచిత్రముతో వెలువడిన 9 1 81వ తేది సంచిక అరవిచ్చిన అరవింద పుష్పములా ఆకర్షణీయంగా ఉంది ప్రస్తుతం ప్రచురిస్తున్న రెండు సీరియల్స్ ఆసక్తికరంగా సాగిపోతున్నాయి. ఈ వారం ప్రచురించిన కార్టూన్స్ మమ్మల్ని కడుపుబ్బ నవ్వించాయి.


గీతాంజలి [మహబూబ్‌నగర్]

సీరియల

రాగలహరి సీరియల్ ఏమంత బాగాలేదు. కాని దానిలో పల్లవి చనిపోవడం మరింత బాధాకరంగ ఉంది.

పి ఎస్ రత్నం, పి. భవాని [తిరుపతి





శాశ్వతం

పి.వి.ఆర్. శివకుమార్

అంతవరకూ జోరుగా కురిసిన వాన హఠాత్తుగా వెలిసింది. మబ్బులు కరిగిపోవడంతో వాటి చాటున పడిపోయిన సూర్యుడు బయట పడ్డాడు. ప్రక్షాళితమైన ప్రకృతి సూర్య కాంతితో కొత్త అందాలు కొని తెచ్చుకుని మిలమిల మెరుస్తోంది. సంధ్యా సమయపు నీరెండ కావటాన అరుణవర్ణం ప్రకృతిని మరింత అందంగా మెరిపిస్తోంది.

కిటికీ దగ్గరగా స్టూలుమీద కూర్చుని ప్రకృతి అందాల్ని చూస్తోంది గాయత్రి. వాన నీటికి తడిసిన చెట్ల ఆకులు, పూలు నీరెండ పడి తళతళ లాడుతున్నాయి. అక్కడక్కడ నిలిచిన నీటి బిందువులమీద పడ్డ సూర్య కిరణాలు విశ్లేషణం చెంది వివిధ రంగుల్ని ప్రదర్శిస్తూ కిందికి జారిపోతున్నాయి.

సాయంత్రం కావటాన వార్డులన్నీ రోగుల తాలూకు బంధుమిత్రులతో సందడిగా వున్నాయి. ఆ సందడి గాయత్రికి చిరాకు. అందుకే ఆ సందడికి దూరం కావాలన్నట్టుగా తన స్టూలుని కిటికీ దగ్గరగా వేసుకుని తోటలో లీనమైపోయింది.

"ఏమేవ్!" సదాశివ కేకతో గాయత్రి ఏకాగ్రత భగ్నమైంది. తలతిప్పి, వెనక్కి, భర్తవైపు చూసింది ఎప్పుడొచ్చాడో, ఏమో ఆయన మంచం పక్కనే వున్న మరో స్టూలు మీద కూర్చుని వున్నాడు కాశ్యప. ఆమె లేచి నిలబడింది.

"ఏమిటా పరధ్యానం ? కాశ్యప పిలిస్తే వినపడలేదూ?" గట్టిగా అన్నాడు సదాశివ.

"ఆవిడగారు ఏ అనంత లోకాల్లో విహరిస్తున్నారో ?" వ్యగ్యంగా నవ్వాడు కాశ్యప.

'తప్పురా, వదిన్ని అలా అనకూడదు' అన్నేదు సదాశివ.

"అంతే. దానికి ఏ బాధలూ, కష్టాలూ పట్టవ్. దాని లోకమే దానిది! మొగుడికి రోగమొచ్చి మంచమెక్కినా ఊహల విహారాలకి లోటుండదు" ఈసడించాడు !

పెళ్ళయిన మొదట్లో అయితే యిటువంటి వ్యంగ్య భాషణాలకి కళ్ళవెంట గిరుక్కున నీళ్ళు తిరిగేవి గాయత్రికి.

'భర్త యింత కరుగ్గా ఎలా మాట్లాడగలడో' అనుకుంటూ బాధపడేది కాని రోజులు గడిచేకొదీ ఆ నిరాదరణ కూడా అలవాటయిపోయింది. అందుకే మారు మాట్లాడకుండా లేచి, కప్‌బోర్డులోంచి ఫ్లాస్క్ అందుకుని రెండు కప్పుల్ని కాఫీతో నింపి, ఇద్దరికీ అందించింది.

'నువ్వుకూడా తాగు' అని ఆ ఇద్దర్లో ఎవరూ అనలేదు.

'పడుచు పెళ్ళాన్ని గారాబంచేస్తే అలుసు తీసుకుని తన నెత్తిన స్వారి చేస్తుందేమో' నన్న భయం సదాశివది.

'ముసలి అన్నయ్యని నమ్ముకుని, తనని నిరాకరిస్తోంద'న్న కోపం కాశ్యపది.

పూర్వజన్మ పాపాలకి ప్రతిఫలం ఈ జన్మ అన్న నిర్వేదం గాయత్రిది.

"ఏమంటున్నాడన్నయ్యా, డాక్టర్ ?" అడిగాడు కాశ్యప.

"ఏమంటాడురా ? రోజులు లెక్కపెట్టుకోమంటున్నాడు. ఈ వయసులో రెండోసారి అటాక్ రావటం ప్రమాదకరమే. ఇకనైనా జాగ్రత్తపడమంటున్నాడు."

"ఈ వయసు, యీ వయసంటావ్, ఎన్నేళ్ళు వున్నాయన్నయ్యా నీకు ? యాభై

ధర్మపథం

మానవతా దృష్టి

— బులుసు వెంకటరమణయ్య

ఇప్పటి వారిలో కొంతమంది ఆధ్యాత్మిక విషయాల్లో విశ్వాసం లేనివారు తాము మానవతా వాదులమనీ, పూర్వులు ఆధ్యాత్మిక దృష్టి కలవారనీ అనుకుంటారు. అంటే— తమది చాలా విశాలమైన దృష్టి కాని సంకుచితమైన దృష్టి కాదనీ, విశ్వమానవ సౌభాగ్యమే తమకు ప్రధానమనీ, చెప్పుకుంటారు. ప్రాచీనుల దృష్టి సంకుచితమనీ, స్వార్థంతో కూడినదనీ, వైదిక వాఙ్మయంలో కానవస్తున్న ప్రార్థనలు తమ శ్రేయస్సును తాముకోరుతున్నట్లు తెలుపుతున్నవనీ కొందరుతలుస్తున్నారు.

"అప్పటి రాజులు తమకు ఉన్న రాజ్యంతో తృప్తిపడక తమ అధికారం విస్తరించడం కోసం ఇతరదేశాలమీదికి యుద్ధానికి పోయేవారు. ఇది వారి స్వార్థ బుద్ధికి తార్కాణ వారికి సార్వభౌమతా దృష్టేగాని మానవతా దృష్టి లేనేలేదు" అని మనం సులభంగా అనుకోవచ్చు. రాజ్యకాంక్ష నాటికీ, నేటికీ సమానమే. పెద్ద పెద్ద రాజ్యాలు చిన్న రాజ్యాలను కబళించదలచడం అప్పుడే కాదు— ఇప్పుడూ కానవస్తున్నది. అప్పటి రాజులు అధికారం కోసమే ఎక్కువ పాకులాడేవారు. జన సామాన్యాన్ని హింసించడం వారికి అణుమాత్రమూ ఇష్టం కానేకాదు. అందువల్లనే వారు నగరాలకూ, గ్రామాలకూ దూరంగా యుద్ధరంగాన్ని నిర్ణయించుకొని, అక్కడనే తమ బలాబలాలు చూపుకునేవారు యుద్ధరంగానికి సమీపంలోనే గుడారాలు వేసుకని, యుద్ధం పూర్తి అయే వరకూ అక్కడే నివసించేవారు. యుద్ధాలు పగటి పూట మాత్రం జరిగేవి. రాత్రి జరిగేవికావు రాత్రులు ఆలోచనలతోను, శత్రు రహస్యాలు కనుగొనే యత్నంతోనూ గడిచి పోయేవి ప్రజలకు ప్రాణభయంగాని, ఆస్తిపోతుందనే భయంకాని ఉండేవికావు.

నాగరికత అత్యున్నత స్థాయిని చేరుకొన్న యీ కాలంలో శాస్త్రవేత్తల దృష్టి క్రొత్త క్రొత్త మారణాయుధాలు కనిపెట్టి తయారు చెయ్యడం పైకే ప్రసరించినది శత్రు నగరములపై విమాన దాడులు జరిపి, ప్రజలకు ప్రాణనష్టం, ఆస్తినష్టం కలిగించడమే వారి ముఖ్యోద్దేశంలా కన్పిస్తుంది. ప్రజలను బాధిస్తే, వారు ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసి, శత్రు పక్షంతో సంధి కుదుర్చుకునేటట్లు చెయ్యాలని వారి కోరిక దీనికై వందల వేలకోట్ల ధనం ఖర్చుపాలవడమే కానవస్తున్నది. పూర్వుల స్వార్థపరత్వాన్ని నిందించే యీ మానవతా వాదుల కృత్యాలు సమర్థించాలని ఎవ్వరూ అనలేరు నాగరికత, శాస్త్రవిజ్ఞానం అభివృద్ధి అయిన కొలదీ అవి విశ్వశాంతికి మార్గదర్శాలు కావాలిగాని, సర్వనాశనానికి దారితీసేవిగా ఉండకూడదు. మానవతావాదానికి ప్రయోజనం విశ్వశాంతి! ఆస్తికులైనా— నాస్తికులైనా— ప్రజా సామాన్య హితమే తమకు ప్రధాన ధ్యేయమని గుర్తించవలసి ఉన్నది

శాశ్వతం

దాటి అయిదేళ్లేగా! ఓపిక చచ్చి జాగ్రత్తగా వుండేసరి .."

మనసులోనే కాశ్యప ధోరణికి ఛీత్కరించింది గాయత్రి

'ఎంత నంగనాచిలా మాట్లాడతాడు! ఈ దుర్మార్గపు నాలుకతోనేకదూ 'వాడింక ఎన్నాళ్లో బతకడు. అన్నిరోగాల పుట్ట— యింకేం బతుకతాడు? నా మాట విని, నే చెప్పినట్లు చెయ్. మనిద్దరం + ఈ ఆస్తి కలిస్తే జీవితంలోకి స్వర్గాన్ని తెచ్చుకోవచ్చు' అని అన్నాడు! తను మొహాన ఉమ్మిందని కక్ష తీర్చుకో చూస్తున్నాడు! మళ్ళీఆయనో ఎంత తియ్యగా మాట్లాడుతున్నాడో! దుర్మార్గుడు...'

"అంతేరా, నీ ఓదార్పులే నాకు కొంత ఆసరా. మీ వదినకెలాగూ నేను అక్కర్లేదు. నా ఆరోగ్యమూ అక్కర్లేదు. ఎప్పుడెప్పుడు చస్తానా- ఆస్తి స్వంతం చేసుకు సుఖంగా బతుకుదామా అని చూస్తోంది—"

సదాశివ మాటలు వంటిమీద కిరోసిన్‌పోసి అగ్గి పెట్టినట్లనిపించాయి గాయత్రికి.

"ఎంత వంకరగా ఆలోచిస్తాడు భర్త! ఆయనే ఛస్తే నేనిఆస్తినమభవిస్తానా! ఏం, ఆస్తిమీద వ్యామోహం వుంటే ఇప్పుడు మాత్రం తనకి అడ్డేముంది? లేనికుటుంబం నుంచి వచ్చినంతమాత్రాన కలిమి మీద తప్ప మరిదేనిమీద ఆశ వుండదా మనిషికి?

తాళి కట్టిన మొదటిరోజు నుంచీ భార్య మీద అనుమానం పెట్టుకు బతికే మనిషి అసలు పెళ్లెందుకు చేసుకున్నట్లు? అందుకే నేమో ఆ మొదటిభార్య ఆత్మహత్య చేసుకుంది! ఓపిక చచ్చిననాడే యింత పరుషంగా వుండేమనిషి, వయసులో వుండగా ఇంకెంత కాల్చుకు తినేవాడో ఆమెని!"

మరికాసేపు కూర్చుని ఆ మాట, యీ మాట ఆడి వెళ్తున్నానని లేచాడు కాశ్యప.

"రేపు వస్తావుగా "అన్నాడు సదాశివ.

"ఆ-వస్తాను" గాయత్రి కేసి వంకరగా చూస్తూ జవాబిచ్చాడు అతను. గాయత్రి విసురుగా మొహం తిప్పుకుంది. అతడు వెళ్లిపోగానే ఆమెకి గాలి ఆడినట్లయింది. బాత్‌రూమ్‌కి వెళ్తానన్న భర్తని తీసుకు వెళ్ళి, తీసుకువచ్చి, పడుకోబెటి, మళ్లి తను కిటికీదగ్గర కూర్చుంది.

ఏడుగంటలు దాటుతుండటంతో వచ్చిన బంధుమిత్రులంతా తిరుగుముఖం పట్టారు. వాళ్ల కబుర్లు, నడకల్తో వరండా మళ్ళీ చైతన్యం పుంజుకుంది.

పక్క బెడ్‌కేసి చూసింది గాయత్రి. పలకరింపుగా నవ్వాడు ప్రభు కళ్లలోనే జవాబిచ్చింది గాయత్రి.

చటుక్కున ఆమె కళ్లనిండా నీళ్ళు నిండాయి.

"నేను చస్తే వాడితో లేచిపోదామని చూస్తున్నావా?" అన్నాడు సదాశివ నాలుగు రోజులనాడు గాయత్రితో! వాడంటే మరెవరో కాదు— పక్కబెడ్ పేషెంట్ ప్రభు... ప్రభాకర్!

ఆరోజు అతడికి విపరీతంగా గుండెనొప్పి వచ్చి, విలవిలలాడి పోతుంటే, తను వెళ్లి నర్సునీ, డాక్టర్నీ పిల్చుకు వచ్చింది. అది చూసే అంతమాటన్నాడు సదాశివ.

అనాథాశ్రమంలో పెరిగిన ప్రభాకర్‌కి బంధువులంటూ ఎవరూలేరు. అందుకే నెల్లాళ్ళుగా ఆస్పత్రిలో విశ్రాంతి తీసు

కుంటున్న అతణ్ణి కలిసేందుకు ఆఫీసు మిత్రులు తప్ప బంధువులు రారు. అనాధగా పెరిగినా సరస్వతీ కటాక్షంవల్ల చదువు మాత్రం బాగానే అబ్బింది అతనికి. ఆ వూళ్ళోనే ఓ పెద్ద కంపెనీలో అకౌంటెంట్ గా పనిచేస్తున్నాడు. తరచుగావస్తున్న గుండెనొప్పివల్ల — అతడిని ఆస్పత్రిలో చేర్పించింది కంపెనీ వాళ్ళే! ఆ నొప్పి ఏమిటో, ఎందుకొస్తోందో స్పెషలిస్టులకున్నూ అర్థం కాలేదు. అర్థంకాని వ్యాధుల్ని ముదరబెట్టడంలో స్పెషలిస్టులైన డాక్టర్లు అతనికి వయసుకి మించిన శ్రమవల్లనే గుండెనొప్పి వస్తోందనీ, మరో నెల రోజులపాటు డాక్టరుపర్యవేక్షణలో రెస్టు తీసుకుంటే, తగ్గిపోతుందనీ చెప్పారు. ప్రస్తుతం ఆ రెస్ట్ లో వున్నాడతను

అతని కథవిన్న గాయత్రి మనసు చలించింది. అనాధగా పెరగటమే ఓ శాపమైతే, అనాధగా జబ్బుపడటం మరీ పెద్ద శాపం. నా అన్నవారు లేకుండా హాస్పిటల్ మంచానికి కాపలా కాయటం కష్టమనిపించింది. అందుకే, ఎప్పుడూ ఏదో పుస్తకం చదువుతూ, లేదా కిటికీలోంచి కనబడే ఆకాశాన్ని, తోటనీ, చెట్లమీద పిట్టల్నీ, ఆకాశంలోని మబ్బుల్నీ చూస్తూ, గుండెనొప్పివస్తే బాధపడుతూ, అదికాస్త తగ్గితే సేద తీరుతూ పడివుండే అతను ఆమె మనసులో చోటు చేసుకున్నాడు.

అంతలోనే సదాశివ చటుక్కున అంతమాట అన్నాడు. నిర్ఘాంతపోయిన గాయత్రి, తేరుకున్నాక అసహ్యంనిండిన చూపుల్తో ఒక్కసారి ఒళ్ళుమండి మౌనంగా వూరుకుండిపోయింది. ఆనాటి అప్పట్నించి భర్త మెలకువతో వుండగా అతనితో మాటలు మానేసింది. అటువైపు చూడటమూ మానేసింది. ఆ మౌనం ఆమె మనసులో అతడి రూపుని మరింత చిక్కగా దిద్దింది.

"ఆకలిగా వుంది. అన్నం పెట్టవోయ్" అన్నాడు సదాశివ. గాయత్రి ఆలోచనల్లోంచి బయటపడి, కాశ్యప తెచ్చిన కారియర్ విప్పింది భర్తకి వడ్డించింది. అతడు తిన్న తర్వాత తనూ తినేసి వెళ్ళి తోటలో కారియర్ తొల్చుకు వచ్చేసింది.

క్రమంగా నిద్రకి పడ్డాడు సదాశివ. అతడికి పెందరాళే నిద్రపోవటం అలవాటు. ఆ మధ్యాహ్నం హాస్పటల్ పక్కనేవున్న అద్దె లైబ్రరీనుంచి తెచ్చుకున్న నవల చదవటం ప్రారంభించింది గాయత్రి.

సగందాకా చదివేసరికి విసుగుపుట్టింది. టైం చూసుకుంది. పదికావస్తోంది. పుస్తకం మూసి కప్ బోర్డు మీద పడవేసింది. లేచి నిలబడి వళ్ళు విరుచుకుంది. కిటికీ దాకా వెళ్ళింది. తోటలో వెన్నెల... గుండెల్ని బరువెక్కిస్తూ... వెనక్కి వచ్చేసిందామె— రెండు మంచాలకీ మధ్యగా. ఒక వైపు సదాశివ. మరోవైపు ప్రభు.

'ఏమీ అనుకోకపోతే ఒకమాట ... ఇలా చేసుకున్నారండీ ఆయన్ని ?'

అనడిగాడు నాలుగురోజుల క్రితమే — సదాశివ ఆ మాట అన్నాక, ఆ రాత్రి అతను నిద్రపోతుండగా ప్రభు.

అప్పుడూ కళ్ళలో నీళ్ళు తిరిగాయామెకి.

'నేను చేసుకోలేదండీ, ఆయనే నన్ను చేసుకున్నారు— నా కుటుంబ బలహీనతని ఆర్థిక బలహీనతని—ఆసరాగా తీసుకుని !'అని చెప్పింది ఆ తర్వాత చాలాసేపటికి.

'నిజమే — ఏ వృద్ధ వివాహానికైనా కారణాలు అలాగే వుంటాయి. 'వివాహానికి కనీసం ఇన్నేళ్ళ వయసుండాలి' అని చట్టం చేసిన ప్రభుత్వం, ఇన్నేళ్ళు దాటేక పెళ్ళి నిషేధం అంటూ ఓ అప్పర్ లిమిట్ కూడా ఎందుకు చట్టం చెయ్యదో! ఇలాటి వందలు, వేల పెళ్ళిళ్ళు ... స్త్రీల పాలిట శాపాలు కావటం,అవుతుండటం ప్రభుత్వానికితెలీదా?' అనుకున్నాడు ప్రభు మనసులోనే.

రెండు మంచాలవైపూ మార్చి, మార్చి చూసింది గాయత్రి. ఇద్దరూ ప్రశాంతంగా నిద్రపోతున్నారు; ఆకలికీ, నిద్రకీ అందరూ సమానులే !

అక్కణ్ణుంచి కదిలి, కిందివున్న బొంతని చాపమీద పర్చుకొని, నిద్రకి పడింది తను కూడా !

* * *

ఉలిక్కిపడిలేచింది గాయత్రి. ఎందుకు మెలుకువొచ్చిందో క్షణకాలం అర్థం కాలేదు. గట్టిగా వినిపిస్తున్న మూలుగు చెవుల్లో పడగానే అర్థమయింది, అందుకే మెలుకువొచ్చిందని.

లేచినిలబడింది. సదాశివ మూలుగుతున్నాడు. గట్టిగా, మెలికలు తిరుగుతూ మూలుగుతున్నాడు. తడబడే అడుగుల్తో గబగబవెళ్ళి నైట్‌డ్యూటీ నర్సుని లేపింది. ఆమె విసుక్కుంటూ లేచి, పరిస్థితి గ్రహించి చటుక్కున డాక్టర్ కి ఫోన్ చేసింది. అయిదు నిమిషాల్లో డాక్టర్ రావటం, ఓ ఇంజక్షన్ ఇవ్వటం, అతణ్ణి ఎమర్జెన్సీ వార్డుకి పంపటం జరిగిపోయాయి. అదే గదిముందు కూర్చున్న గాయత్రిని చూసి, "మీరు ఇక్కడెందుకమ్మా ? వార్డులో వుండండి. ఏదైనా అవసరమొస్తే పిలుస్తానులే" అంది నర్సు. నిర్లిప్తంగా లేచి వార్డువైపు అడుగువేసింది గాయత్రి. ఖాళీబెడ్ ఆమెని వెక్కిరిస్తూ కనబడింది. గాయత్రికి ఏడుపు రాలేదు. కళ్ళు పొడిగా మండుతున్నాయి

మండుతున్న కళ్ళని మూతలు వేసుకు అక్కడే కూలబడింది గాయత్రి.

* * *

అగ్నిశిఖలు ఆరడుగుల ఎత్తున లేస్తూ



భయంకరంగా నాలుకలు చాస్తున్నాయి. మొట్టమొదట చిన్న చితుకుల మంటగా కనిపించినదే రానురాను పెద్దదైపోయింది.

ఓ చెట్టుమీద కూర్చుని వున్నారు గాయత్రీ, సదాశివ.

"వద్దండీ, నాకుభయంగా వుందండీ..." అంటోంది గాయత్రి.

"నోర్మూయ్ జరుగు ముందుకు..." అంటున్నాడు సదాశివ.

గాయత్రి నడుముకి ఓ తాడు బిగించి వుంది క్రింద నిలబడ్డ కాశ్యప చేతిలో ఆతాడు రెండో కొసవుంది. దాన్నిపట్టి లాగుతున్నాడు అతను. అతనిపక్కనే అంతెత్తు మంటలు.

కళ్ళు మూసుకుని, దేవుణ్ణి తల్చుకుని దూకేసింది గాయత్రి – ఆ మంటల్లోకే!

విచిత్రం. ఒళ్ళు కాలలేదు. అసలేమీ కాలేదు

కళ్ళు తెరచి చూసేసరికి ఆమె ఎవరి ఒళ్ళోనో పడుకొని వుంది. ఆమెకళ్ళు ఆమొహాన్ని గుర్తుపట్టాయి – అది ... అది ప్రభు.

తను .. ప్రభువళ్ళో పడిందా! మంట లేవీ? అతను ఆర్పాడా!? వాటి స్థానే తను నిలబడ్డాడా?

మరి ... భర్త? చెట్టుమీదకు చూసింది.

సదాశివ ఏదో అడవి పిల్లిలా మారిపోయి పారిపోతున్నాడు దూరంగా ... ఓ చెట్టు మీంచి మరోచెట్టుమీదికి దూకుతూ!

* * *

ఎవరో కుదిపినట్టు కళ్ళు తెరిచింది గాయత్రి ఎవరూ లేరు. కల గుర్తుకు వచ్చింది!

'ఎంత భయంకరమైన కల! ఎందుకు వచ్చింది అలాటికల! ఓ వైపు భర్త చావు బతుకుల్లో వుంటే తనకళ్ళు మూతలెలా పడ్డాయి? పడినా కలలు గనేటంత నిద్ర ఎలా పట్టింది? పట్టినా, యిలాటి కలా? భర్త ప్రమాదంలో వుండగా తనకి అతడు పారిపోతున్నట్టు కలొచ్చిందంటే అర్థం? తన పసుపు కుంకుమలు 'శాశ్వతం' కాదా?

ఎంత విషాదం! తనకి ఏడుపు రావటం లేదేం?...!'

ఆలోచనల్లోంచి బయటికి వచ్చింది నర్సు అడుగుల చప్పుడుతో గాయత్రి దూరంగా కపడింది తమ వార్డువైపే వస్తున్న నర్సు.

శాశ్వతం

'ఏ వార్త మోసుకువస్తోంది? అయామ్ సారీ.. అనబోతోంది. అంతేగా!'

గాయత్రి గుండెలు గుబగుబలాడాయి. క్షణంపాటు పెదవులు వణికాయి. బిగబట్టి లేచి నిలబడింది గాయత్రి

నర్సు సూటిగా నడిచి గాయత్రిని సమీపించింది.

"ఇంకేంఫర్వాలేదు. మీ ఆయన నిద్రపోయేందుకు మందిచ్చారు రేపు ఉదయం డాక్టర్‌గారు మళ్ళీవచ్చి చూశాక, వార్డులోకి పంపిస్తారు" చెప్పింది ఆమెతో.

గాయత్రి నిట్టూర్చి, మళ్ళీ అక్కడే కూలబడింది.

మనసుకి టెన్షన్ తగ్గింది. కొంత రిలీఫ్‌గా అనిపించింది కానీ, ఎంచేతో 'భర్త ప్రమాదం నుంచి బయటపడితే భార్యకు కలగవల్సినంత రిలీఫ్ తనకి కలగలేదేమో' అనిపించిందామెకి.

మళ్ళీ కళ్ళుమూసుకుంది. మళ్ళీ ఆలోచన్లు ముసురుకున్నాయి.

'రాత్రల్లా నేను ఎమర్జెన్సీవార్డులో చావు బతుకులమధ్య పడివుంటే, నువ్వు 'పీడ' మొహం తిలకిస్తూ యిక్కడే హాయిగా కూర్చున్నావా?' అంటూ భీకరంగా సదాశివ తనని అడుగుతాడా రేపు?

ఆ ఆలోచన రాగానే భయంతో వణికింది గాయత్రి 'లేచివెళ్లి ఆ వార్డుముందే కూలబడితే?'

'ఎందుకు అంత భయం? అయినా, తను ఇక్కడ కూర్చున్నట్టు ఆయనకి ఎవరు చెపుతారు?'

'ఎవరేనా చెప్పొచ్చు. కాశ్యప రేపొచ్చి, రాత్రల్లా ఆయన ఎమర్జెన్సీవార్డులో వున్నారని తెలియగానే లాపాయింటు తీసినట్టు తను రాత్రల్లా ఎక్కడుందీ? అన్న విషయం ఆరా తీయడూ?'

'పోనీయ్. మరీ అంతటి దుర్మార్గం ఎదురౌతుంటే, తను ఎంతకని ఎదుర్కోగలదు? ఎంతకని వాళ్ళని సంతృప్తిపరచ గలదు?'

భయంస్థానే ఓ విధమైన మొండితనం చోటు చేసుకుంది గాయత్రి మనసులో.

కళ్ళుతెరుచుకు అలాగే కూర్చుంటే ఎదురుగా నిద్రపోతున్న ప్రభు కన్పిస్తున్నాడు.

'నేను చస్తే వాడితో లేచిపోదామని చూస్తున్నావా?' నవ్వుకుంది పేలవంగా. 'అంత అదృష్టమా నాకు?'

వెంటనే ఎవరో వెన్నుచరిచి అడిగినట్టు అనిపించింది

'అంటే...అదృష్టం కల్సివస్తే నీకూ లేచిపోవాలనే వుందా?'

'ఏం? మొదటి భార్య చచ్చిపోగానే మొగుడు రెండో పెళ్లి చేసుకోవచ్చు. మరి ముసలిమొగుడు పోతే, పడుచు భార్య రెండో పెళ్లి చేసుకోకూడదా?'

'అంటే .. నువ్వు ముసలి మొగుడు చచ్చిపోవాలనికూడా కోరుకుంటున్నావా?'

"ఛీఛీ" విసుక్కుంటూ లేచి నిలబడింది గాయత్రి.

ఇహలాభంలేదనుకుంటూ బ్రష్‌మీద పేస్టు వేసుకుని బాత్‌రూమ్ వైపు నడిచింది. మొహం కడుక్కువచ్చి, రాత్రి వదిలేసిన నవల చదువుతూ, ఆలోచనల్నుంచి మనసు మళ్ళించుకునే ప్రయత్నం చేయసాగింది, ఎమర్జెన్సీవార్డుముందు కూర్చుని.

* * *

తెల్లగా తెల్లవారింది. వార్డుల్లో సందడి మొదలయింది. ఆయాలు అటూ యిటూ హడావిడిగా తిరుగుతున్నారు. పేషెంట్లు ముఖాలు కడుక్కుని, బంధువులో, మిత్రులో తెచ్చిన కాఫీలు సేవిస్తున్నారు.

రోజూ ఆ సరికి ప్రభుదగ్గరకు వచ్చి, అతడిదగ్గర డబ్బులు తీసుకుని కాఫీ తెచ్చిపెట్టే అటెండరు వచ్చాడు. కానీ, ప్రభు ఇంకా నిద్రపోతూ వుండటంతో, అతణ్ణి లేపబోయాడు.

ప్రభు దేహం చల్లగా...మంచులా...

గబగబా పరుగెత్తి నర్సుని పిల్చుకొచ్చాడతను.

డాక్టర్ వచ్చాడు. అధికారికంగా ప్రభు మొహంమీదికి దుప్పటి పడిపోయింది!

అదేసమయానికి, ఎమర్జెన్సీ వార్డులోంచి, స్ట్రెచర్‌మీదుగా బయటకు వచ్చిన సదాశివ వెనుకే నడుస్తూ తమ వార్డులోకి వచ్చిన గాయత్రి కళ్లల్లో మెరుస్తున్న ఆనందానికి నల్లటి మబ్బుతెర పడగా, నిశ్చేష్టురాలై స్థాణువులా నిలబడిపోయింది గుండెనొప్పినుంచి శాశ్వతంగా విముక్తి పొందిన ప్రభుని చూస్తూ!


డాక్టరుగారూ! మా బొమ్మ పాపాయికి వంట్లో బాగాలేదు. కొంచెం చెక్ చేసి చెప్పండి సార్.
జ్వరంలాంటిదేంకాదు. కడుపులోనే ట్రబుల్. ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వండి. తగ్గిపోతుంది
ఇది వర్షాకాలం కదా డాక్టర్. ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వవచ్చా?
దానికేం? ఎండాకాలమైనా, వర్షాకాలమైనా చలికాలమైనా ఏ కాలమైనా సరే, పిల్లలకు కడుపులో ఎలాంటి ట్రబుల్ వచ్చినా ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇవ్వండి.
IMPORTANT TO MOTHERS
WOODWARDS CELEBRATED
GRIPE WATER
INFANTS' PRESERVATIVE,
FOR THE DISORDERS OF CHILDREN VIZ:-
100 ఏళ్లుగా మాతృలోకం విశ్వసించినది
ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్
CAS/OPPL/3/80/TEL

(గతసంచిక తరువాయి)

ఆ రోజు చొరవచేసి ఎదురింట్లోకి వెళ్ళింది శృతి.

లావాటి ఆవిడ, పిల్లలు, అంతా సినిమాకి వెళ్ళడం చూసింది, అంతకుముందే కిటికీ లోంచి. వాళ్ళంతా పెద్దగా ఆ సినిమాపేరూ, దాంట్లో నటించే వాళ పేర్లూ మాట్లాడుకుంటూండడం విన్నది శృతి.

అందుకే తెలిసింది సినిమాకి వెళ్ళారని.

ఆ అమ్మాయి, పాప మాత్రం ఇంట్లోనే వున్నారు. వాళ్ళ పాప కూడా వళ్ళుచేసి అందంగా వుంది. పాపని బొమ్మలతో ఆడిస్తోంది ఆ అమ్మాయి. వరండాబైట నిలబడి ఆ దృశ్యం చూస్తూ వుండిపోయింది శృతి.

పిలవాలంటే ఏమనిపిలవాలో తెలియలేదు. కొంతసేపటికి తలెత్తిన ఆ అమ్మాయి, శృతినిచూసి చిరునవ్వునవ్వుతూ లేచివచ్చింది.

"రామ్మా పాపా! అట్లా నిలబడి పోయావేం? లోపలికి రా...!" చెయ్యిపట్టుకుని లోపలికి తీసికెళ్ళింది.

కుర్చీలో కూర్చో బెట్టింది.

"మీ చెల్లెల్ని తీసుకురాలేదా?"

బిడియంగా తలతిప్పింది శృతి లేదన్నట్లుగా.

"నీ పేరేమిటి?" అడిగింది ఆప్యాయంగా.

"శృతి"

"శృతి - ఎంత తియ్యటిపేరు! మీ చెల్లెలి పేరు?"

"స్మృతి"

"భలే కలిశాయ్ మీ పేర్లు! మరి... నా పేరేమిటో చెప్పనా!"

చెప్పమన్నట్లు చూసింది శృతి.

"మరి నువ్వు నాతో అసలు మాట్లాడడం లేదే? మాట్లాడితేనే, నా పేరు చెబుతా"

"... ..."

"ఏం మాట్లాడుతావా?"

తలూపింది శృతి.

"నా పేరేమో గీతిక బాగుందా?!"

"గీతిక... గీతిక... బాగుంది. చాలా బావుంది" అంది శృతి.

"అబ్బో నీకు చాలా మాటలు వచ్చే? మరి ఇంకా విను.మా పెద్ద చెల్లెలు పేరేమో చంద్రిక, ఈ పాప పేరేమో...రాధిక..." పాపని ఎత్తుకుని అంది.



సీరియల్

రాగలహరి

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

"చాలా బావున్నాయి అన్నిపేర్లూ..." చిలకలాగా పలికింది శృతి

"నేను మిమ్మల్నేమని పిలవను ? ఆంటీ అనచ్చా ?" అంది తన సందేహాన్ని బయట పెడుతూ శృతి.

"నీ ఇష్టం. నువ్వెట్లా పిలిచినా నాకిష్టమే" నవ్వింది గీతిక.

"ఆంటీ! మీరు చాలా బాగా పాటలు పాడుతారు. కస్తూరి రంగరంగా, పాట ఎంత బాగా పాడతారో మీరు" ఆరాధనగా చూస్తూ అంది శృతి.

"ఆహాఁ! అట్లాగా ?" అంది గీతిక మొదటిసారి విన్నట్టుగా.

"నిజం ఆంటీ ... మీ పాటతోనే మేము నిద్రపోతున్నాము రోజూ నేనూ—మా రామూ పాపా గూడా" నవ్వింది శృతి.

"నువ్వు భలే మాట్లాడతావే తియ్యగా!" అంది శృతిని ముద్దు పెట్టుకుని గీతిక.

"ఆంటీ, నేను మీ ఇంటికెందుకొచ్చానో తెలుసా? మీ పాప గౌన్లు చాలా బావుంటాయి. అట్లాంటి గౌన్లు కొన్ని మా కృతికి గూడా కొందామని. రేపు నేను మా నాన్ననడిగి డబ్బులు తెస్తాను. బజారు మాతో మీరు రారా ? మా పాపకి మంచి గౌన్లు కొందాము. దానికి మంచివసలు లేనేలేవు అన్నీ నా పాత గౌనులే—అది వేసుకునేది. కొత్తవి కొందామంటే నాకు తెలీదు. అసలు నాకూ కొత్తవి లేవు. నాకు లేకపోయినా ఫరవాలేదు. అది చిన్నపాపగా, దానికుండాలి" ఎంతో ఆరిందాలాగా చెప్తోంది శృతి.

ఆశ్చర్యంగా చూస్తూ వింటోంది గీతిక. తమింట్లో పిల్లలగోల· ఒకళ్లకి కొంటే ఇంకోళ్ళకి కుళ్ళు, ఓర్వలేనితనం. వీటిముందు శృతి ధోరణి అద్భుతంగా కనిపిస్తోంది గీతికకి!

అంతలోనే తేరుకుని—

'సరే అట్లాగే బజారెళ్దాం. నీకు కావలసినవీ, చెల్లెలికి కావలసినవీ అన్నీ కొందాం... సరేనా ?" అంటూ లేచి లోపలికి వెళ్లింది.

లోపల్నించి రెండు సున్నుండలూ, నాలుగు చేగోడీలూ, ఒక ప్లేటులో పెట్టి ఇచ్చింది శృతికి తినమని.

మొదట వద్దని సిగ్గుపడుతూనే తరువాత తీసుకుంది శృతి.

ఎన్నాళ్లో అయిపోయింది ఇట్లాంటివి తిని. అమ్మ వున్నప్పుడు ఎప్పుడూ డబ్బాల్లో ఇట్లాంటివిచేసి వుంచేది తనకోసం.

తరువాత రాజమ్మ కూడా చేసేది అప్పుడప్పుడు. కానీ శాంతమ్మ చేసేది కాదు. రామూకివి తెలియవు.

ఆప్యాయంగా అవి తిని, మంచినీళ్ళుతాగి, "ధ్యాంక్యూ ఆంటీ—మా అమ్మ పెట్టినట్లు వుంది" అంది అప్రయత్నంగా.

నవ్వింది గీతిక.

'మాట్లాడ్డం కూడా ఒక ఆర్టు. అది చిన్నప్పటినించే రావాలి" అనుకుంది.

గీతికకి శృతిని చూస్తుంటే పదే పదే ముచ్చటేస్తోంది.

"నేనింక ఇంటికెళ్తానాంటీ — పాప ఏడుస్తుందేమో" అని లేచింది శృతి.

"నువ్వు చిన్నపిల్లవయినా నీకెన్ని తెలుసునమ్మా — అయితే మీ అమ్మగారికి నువ్వు చాలా సహాయమన్నమాట" అంటూ నవ్వింది వాకిట్లోకి శృతితోపాటు వస్తూ గీతిక.

"మా అమ్మ వుంటే నేను సహాయం చేసేదాన్నే — ఆంటీ — కానీ — మా అమ్మ...

వీందుకోమరి ... దేవుడి దగ్గిరికి వెళ్ళి పోయింది'' అంది శృతి దిగాలుగా

''శృతీ ..'' అంది ఉలికిపాటుగా గీతిక. ఆమెకళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

వెళ్ళున్న శృతినాపి – గట్టిగా గుండెలకు హత్తుకుంది.

''ఏంటమ్మా – ఏమన్నావు తల్లీ ?'' అంది పెదవులు వణకగా !

''అవునాంటీ! నిజంగా అమ్మలేదు...'' శృతికి కూడా ఏడుపు వచ్చింది

''ఎంత దౌర్భాగ్యం...ఎంత దురదృష్టం అయితే నాలాటి అభాగ్యులేనా వీరు ?... నాకంటే నిర్భాగ్యులా ?...'' జలజలా కారాయి కన్నీళ్ళు.

కాసేపు మాటాడ లేకపోయింది గీతిక. ప్రపంచంలో తల్లిలేని పిల్లలబాధ – తల్లిలేని వాళ్ళకే అర్థమవుతుంది.

ఇంకా పసికందులు వీళ్ళు.

వీన్నేళ్ళు గడపాలి – వీళ్ళు పెద్ద కావడానికి? ఆడపిల్లకి తల్లిలేకపోతేఎంతకష్టమో, ఎంత నష్టమో ఈనాడు తనకి స్వయంగా తెలిసివస్తోంది. వీళ్ళిద్దరూ ఆడపిల్లలే ! 'భగవంతుడా! ఆ పిల్లలకి నీవేరక్ష. వాళ్ళని చల్లగాచూడు తండ్రీ' మనసులోనే దేవుణ్ని ప్రార్థించింది గీతిక. పాపని ఉయ్యాల్లో పడుకోబెట్టి, శృతిని గేటువరకూ దింపి వచ్చింది గీతిక. వచ్చేస్తూ ''రోజూరామ్మా– మావాళ్ళతో ఆడుకోవచ్చు'' అంది శృతితో.

శృతి తలూపుతూ లోపలికి పరుగెత్తింది.

*　　*　　*

రాగలహరి

గీతిక సన్నగావున్నా ఆకర్షణీయంగా వుంటుంది. చామన చాయ అయినా, పెద్ద కళ్ళు ప్రశాంతంగా వుంటుంది మొహం. ఇంటెడు చాకిరీ చేసినా సవతితల్లి రత్నమ్మ గారికి గీతికంటేనే పడదు. ఎప్పుడూ సాధిస్తూ, తిడుతూనే వుంటుంది. తండ్రి వేదాంతంగారు ఏదీ పట్టించుకోడు. తల్లి ఉన్నప్పుడు తనని ఎంత ప్రేమగానో చూసే వాడు తన తండ్రి ! కానీ తల్లిపోగానే తనని పట్టించుకోవడం మానేశాడు ఆయన !

భార్య చనిపోతే, ఆపోయినభార్యసంతానాన్ని కూడా దూరం చేసుకుంటాడన్నమాట మగవాడు !

ఏదో భరించాలి కాబట్టి, గుప్పెడు మెతుకులువేస్తూ, పీడనిస్తాడు !

అదీ రెండోభార్య ఇష్టపడితేనే–! తన పదో ఏట తల్లి పోయింది.

తన వైభోగమూ అప్పుడే పోయింది. ఇప్పుడు తను కేవలం ఈ ఇంటో జీతంలేని దాసిది అంతే

సవతితల్లి కట్టిపారేసిన చీరలు తనకి–

అందరూ తిన్నాక మిగిలిన అన్నం తనకి–

అందరూ మంచాలమీదపడుకుంటే–తను చాపమీదే పడుకోవాలి

ఇవన్నీ తండ్రి చూస్తూనే వున్నాడు.

కానీ,

వారించలేడు – వారించడు. అశక్తుడు.

రేపు ఆ పిల్లల జీవితాలూ అంతేనా ఆలోచిస్తూ వుండిపోయింది గీతిక.

17

''అమ్మా'' పిలిచింది గీతిక

''ఏడిసినట్టేవుంది నీపిలుపు అమ్మట– అమ్మ !'' యథాప్రకారంగానే విసుక్కుంది రత్నమ్మ.

పదోయేటే సవతితల్లి వచ్చింది గీతికకి. వచ్చినరోజునే కఠినంగా చెప్పాడు తండ్రి– ''నువ్వు ఈమెని 'అమ్మా' అని పిలవాలి–'' అని !

ఇష్టంలేకపోయినా సరేనంది గీతిక. అప్పట్నుంచీ అట్లాగే పిలుస్తూ వచ్చింది. వచ్చిన కొత్తల్లో భర్తమాట ఎదిరించడం ఎందుకని వూరుకుంది రత్నమ్మ

ఆ తరువాత కూడా ఏమనలేదు ఆవిడకి చిక్కొచ్చిందల్లా తను తల్లయ్యాకే! మొదట 'అమ్మా' అని గీతిక పిలిచినా దాని అర్థం అంత తరచి చూడలేదామె. కానీ తను తల్లయ్యాక, ఆ హక్కు తను కడుపునగన్న పిల్లలకి తప్ప ఇంకెవ్వరికీ వుండకూడదన్న స్వార్థం వచ్చింది. అప్పటితోబాటు అదీ పెరిగింది

కానీ అలవాటయిన గీతిక ఆ పిలుపును మార్చుకోలేదు.

'అమ్మా' అని పిలుస్తున్నందుకయినా తనను వాళ్ళతో ఆవిడ సమానంగా చూస్తుం దేమోనని ఆ పిల్ల ఆశ.

అది అంతకంతకూ అణగారిపోతూనే వుంది ఉన్న పన్లన్నిటితోబాటు, ఆవిడ పిల్లలకి దాసి దానిగా కూడ మారింది గీతిక. ఏన్నిపనులు, ఎంత బాగాచేసినా మెచ్చుకోలు అనేదేలేదు రత్నమ్మకి.

ఆ మెచ్చికోలు కోసం ఎదురు చూడడం మానదు గీతిక. సాధ్యమయినంతవరకు మంచిగా మెలుగుతూ, ఆవిణ్ని మెప్పిద్దామని పాటుపడుతూ వుంటుందెప్పుడూ తనకావిడ అప్పగించిన పనులేగాక, ఇంకా ఎన్నెన్నో కల్పించుకుని చేస్తూవుంటుంది అయినా ఆవిడ సాధిస్తూనే వుంటుంది ఏదో చెయ్య లేదని చెప్తూనే వుంటుంది చేసిన ప్రతి దాంట్లోనూ వంకలెన్నుతూ వుంటుంది. ముఖ్యంగా గీతిక 'అమ్మా' అని పిలిస్తే చాలు– ఆవిడ ఏదో వంకన తిడుతూనే వుంటుంది గీతిక ఎన్నిసార్లు 'అమ్మా' అంటుందో ఆవిడ అన్నిసార్లూ తిడుతుంది.

జరిగినకథ – 7 : ఆదర్శ దాంపత్య జీవితం సాగిస్తున్న చరణ్, పల్లవిలకు సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు కలగక పోవటంతో, బంధువుల దృష్టంతా వాళ్ళ మీదే వుండేది. కొంత కాలానికి పల్లవికి 'గొడ్రాలు' అన్న పేరు స్థిరపడి పోయింది. ఓ శుభ ముహూర్తాన ఆమె కడుపు తోందన్న వార్త ఆ దంపతులను ఆనంద పరచినా, బిడ్డ నెత్తుకునే వరకూ నమ్మకం లేదేమో! అన్న అనుమానం వాళ్ళని విచార సాగరంలో ముంచెత్తుతూ వుంటుంది. చరణ్ పల్లవిలకు పుట్టిన పాపకు 'శృతి' అని పేరు పెట్టు కొంటారు. చరణ్‌కి ప్రమోషన్ రావటంతో చాలా బిజీ అయి పోతాడు డ్రామాలో బాగా యాక్టింగ్ చేసిందని శృతిని అందరూ మెచ్చుకుంటుంటే, ఆమె కన్నతండ్రి చరణ్ రాక పోవడం తీరని వ్యధకు గురి చేస్తుంది పల్లవిని. పల్లవి మళ్ళీ గర్భవతి అయిందని తెల్సిన చరణ్‌కి లోగడ డాక్టర్ చెప్పిన విషయం గుర్తుకు వస్తుంది. అతని మనస్సు పరి పరి విధాల ఆలోచిస్తుంటుంది పాపను కన్న పల్లవి ప్రాణం పోవడంతో చరణ్ పిచ్చివా డవుతాడు. ఇక శృతి పరిస్థితి వర్ణనాతీతం పల్లవి మరణానికి కృతే కారణంగా భావించిన చరణ్, ఆపాప ప్రసక్తి వస్తేనే మండిపడుతుంటాడు. చరణ్ ఇప్పుడిప్పుడే కోలుకొంటుం టాడు. శృతి తన పనులు తాను చేసుకోవటమే గాక పాప పనులన్నీ తనే చేస్తుంటుంది



శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యం చిందే గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
రాత్రిపూట భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన అటైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనం కాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించటానికి, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క పొంగే నురుగు చొచ్చుకుపోయి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆరోగ్యమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా, ఉండవచ్చు నమ్మకం, దంతక్షయం నుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate
Colgate
DC.G.74 TL

రాగలహరి

"ఏ మొచ్చింది చెప్పు ?" మొహం మొట మొట లాడించింది.

"ఏంలేదు ఒకసారి బజారు వెళ్ళి వద్దామని" ఆగింది గీతిక.

"బజారా ? నువ్వా ? ఏం మగరాయుడి లాగా వీధిమీద గూడా పడదామనా ?"

"కాదమ్మా — పాప పాలడబ్బా అయిపోయింది. పౌడరూ — సబ్బూ కూడా కొనాలి. ఒక డెట్టాల్ బాటిల్... ఇంకా రెండుమూడు లాగూలు. కొందామని... బాబిగాడికి కు డా ఏవో కావాలిట.. నేనెళ్లక పోతే ఈ ఎండలో నాన్నగారిని పంపించాలి. పాప నిద్రపోతోంది. లేస్తే పాలు పట్టాలి గదా?... ఈలోగా వచ్చేస్తాను. ఒకగంటలో" గబగబా చెప్పింది గీతిక

అప్పటికీ అడ్డంకులు వెతికింది రత్నమ్మ కానీ—పాలడబ్బాలకి ఏ అడ్డంకి వెతుకుతుంది? పాప ఏడిస్తే ఐదు నిముషాలు ఎత్తుకోలేదు ఓదార్చలేదు ఇప్పుడీ ఎండలో ఎవరెళ్ళి తెస్తారు పాలడబ్బా ? మగపిల్లలు ఉన్నారన్న మాటేగానీ చెప్పినమాట అసలు వినరు. వెళ్ళి తీసుకురారు. పాపం! ఆయనెందుకు లేపాలి ? ఈ ఎండలో ఆయనెందుకు వెళ్ళడం? పోనీలే దీన్నే వెళ్ళనీ...

దీం దుంపతెగ- వెళ్తే అన్నటైముకి వస్తుందా అని ! తీరా రాకపోతే! పాపలేస్తే ? ఇంకేమైనా వుందా ? ఎవరెత్తుకోగలరు, దాన్ని ? ఉహూం తనవల్లకాదు అయినా మధ్యాహ్నం కాఫీలు ఎవరు కలిపిస్తారు ? పని మనిషి వస్తే అంట్లెవడు వేస్తాడు ? దానిచేత మిగిలిన పనులెవడు చేయిస్తారు ? అదో తలకాయనెప్పి !

"ఏమే- అంత అర్జెంటా ? సాయంత్రం వెళ్ళరాదూ ?" తగ్గుతూ అంది రత్నమ్మ.

"మరి - పాపలేచి ఏడిస్తే పాలో ?" కనిపెట్టిన గీతిక అంది.

"నీకిదో పాడుబుద్ధి — చివరిక్షణంలో ఇప్పుడా చూసుకోడం ? కాస్త ముందు ఆలోచన వుండద్దూ ? ఇప్పుడు ఇట్లా నువ్వెళ్ళగానే అట్లా పాపలేస్తే — ఎవడు చూస్తాడు దాన్ని ?" మళ్ళీ గయ్ మంది

పాపని కన్నది ఈ రత్నమ్మే అంటే ఎవరూ నమ్మరు

"తొందరగానే వచ్చేస్తానుగా ?" అంది నెమ్మదిగానే గీతిక

"సరే - తొందరగా ఏడు -"

అప్పటికి అనుమతి లభించింది గీతిక కదల్లేదు

"ఏం " గద్దింపు మళ్ళీ.

"నా దగ్గిర డబ్బులులేవు -" గీతిక.

"ఏమని బయల్దేరావు బజారుకి ?" చేతులు తిప్పుతూ అని లేచింది

"ఊం - తీసుకు పో .. పో.. "

ఇరవై రూపాయల నోటుని విసిరేసింది గీతిక మీదికి.

"ఇది చాలదేమో —" నోటుని అందుకుంటూ అంది గీతిక

"కొనేవి కొన్ని తగ్గించుకో, అంతకు మించిలేదు నా దగ్గిర" విసురుగా అంది రత్నమ్మ

తల పైపైన దువ్వుకుని, చిరచెంగు కప్పుకుని, చెప్పులేసుకుని బయటికి నడిచింది గీతిక

తలుపు మూసి ఉస్సురంటూ నడుము వాల్చింది రత్నమ్మ

గీతిక ఎదురింట్లోకి వెళ్ళింది.

శృతి చెల్లెలితో ఆడుకుంటోంది.

"శృతీ..." మెత్తగా పిలిచింది

"మిరా...ఆంటీ రండి..." సంబరంగా లేచింది శృతి

"కూర్చోండి ఆంటీ- కాఫీ తాగుతారా?"

"ఇప్పుడేంవద్దు శృతీ నేను బజారుకి వెళ్తున్నాను నువ్వూ వస్తావా ? పాపకి గౌనులు కొందామన్నావుగా ?"

"ఇప్పుడా ఆంటీ! ఇప్పుడు నాన్న నిద్ర పోతున్నారే.. ఇవాళ ఆఫీసుకికూడా వెళ్ళలేదు. ఎందుకో...కానీ ... ఇప్పుడెట్లా ? డబ్బులు నాన్నని అడగాలంటే చాలా టైము పడుతుంది అంతసేపు మీరుంటారా ?" సందేహంగా అడిగింది


గీతిక ఏదో అడగబోయేంతలో "వెళ్ళండి చిన్నమ్మా, పాపని నేను చూసుకుంటాను. నాన్నగారు లేచేవున్నారు వెళ్ళి చూడండి" అన్నాడు రామూ.

"ఒక్కసారి వుండండి ఆంటీ—నాన్న ఏం చేస్తున్నారో చూసివస్తా" మేడ మీదికి పరుగెత్తింది శృతి

చరణ్ టేబిల్‌మీది తన పెళ్ళి ఫొటోని తదేకంగా చూస్తూవున్నాడు శృతి రావడంతో తలతిప్పి చూసి — చిరునవ్వు నవ్వుతూ —

"రా చిట్టీ ఆగిపోయావేం ?" చేతులు

చాచాడు ఒక్క క్షణం- సందేహించిన శృతి కున్నాడు. కిష్టమయినవి చెయ్యాలి. ఏం చేద్దాం -
రివ్వున పరుగెత్తుకొచ్చి చరణ్ చేతుల్లో "ఆఁ! చూద్దుశల్లీ - ఇవాళ మా నువ్వే చెప్పు"
గలింది పెళ్ళయిన రోజు - అందుకనే ఆఫీసునుంచి చప్పున ఏమీ తోచలేదు శృతికి. ఏమీ
రెండు బుగ్గలమీదా ముద్దు పెట్టు వచ్చేశాను. ఇవాళ్టి రోజున మీ అమ్మ మాట్లాడలేదు.



davp 80/38

"నీకేం కావాలో అడుగు — అవి కొని పెడతా..." అన్నాడు తిరిగి ముద్దాడుతూ.

అప్పుడు గుర్తొచ్చింది — కింద ఆంటీ వెయిట్ చేస్తోందని! అడగమన్నారు గదా అని — "నాన్నా — నేను ఎదురింటి ఆంటీతో బజారెళ్తున్నాను. నాకేం కావాలో అన్నీ కొనుక్కుంటా—"

"ఆంటీనా —? ఆవిడెవరు ?"

"అవును. నాన్నా — మన ఎదురింట్లో కొత్తగా వచ్చారు. వాళ్ళు" అంది శృతి.

"వాళ్ళతో వెళ్ళి కొనుక్కుంటావా ?" చరణ్.

"అవును నాకు కొన్ని డబ్బులు కావాలి" శృతి.

"ఓయస్ ... నీకేం కావాలంటే అదల్లా కొనుక్కో. కానీ— డబ్బులు నీకిస్తే లెక్క తెలీదు. ఆ ఆంటీ ఎవరో నాకు చూపించు. ఆవిడతో నేను మాట్లాడి డబ్బిస్తాను" అన్నాడు చరణ్.

శృతికి ఆశ్చర్యం వేసింది.

అంతకుముందు అడగంగానే,డబ్బిచ్చేవాడు చరణ్— అడ్డూఆపడికి మనస్థిమితంలేదు. ఇప్పుడు ఆరోగ్యం చేకూరింది. మామూలుగా ఆలోచించ గలుగుతున్నాడు.

కానీ, ఇవన్నీ ఆలోచించలేదు శృతి — ఆలోచించినా ఆ చిన్నబుర్రకు అంతగా అర్థంకావు! తండ్రి ఆంటీని పిలవమన్నాడని, ఆంటీని పిలవడానికి కిందికి దిగివచ్చింది.

"రా—శృతీ — రెడీనా ?" అంది గీతిక కుర్చీలోంచి లేస్తూ.

"ఊహూఁ!" తల అడ్డంగా ఆడిస్తూ "మా నాన్న మిమ్మల్ని రమ్మన్నారు" అంది.

తెల్లబోయింది గీతిక.

ఆ వెంటనే కాస్త చికాకు కలిగింది కూడా!

"ఎందుకు ?"అంది మొహం చిట్లిస్తూ. అన్నది కానీ అక్కడ్నించీ కదల్లేదు.

రమ్మని మరీ బలవంతం చెయ్యడానికి ధైర్యం చాలలేదు శృతికి.

మొహంలోని మార్పుని గమనించి దూరం గావే నిలబడింది.

మళ్ళీ మెల్లిగా పైకి వెళ్ళింది.

గీతికకి విసుగేస్తోంది. "తను అనవస రంగా పెట్టుకుందా, ఈ జంజాటాన్ని?" ఆలోచిస్తోంది.

రాగలహరి

శృతి పైకెళ్ళి "నాన్నా! ఆంటీ రాదుట" అంది.

చరణ్ తనే లేచాడు. ఒక్కొక్క మెట్టే దిగి కిందికి వచ్చాడు. వెంట శృతి వుంది. గీతిక నిలబడేవుంది.

"నమస్తే..."

తనూ నమస్కరించింది.

"మీరు..."

"నాపేరు గీతిక—" అంది.

"కూర్చోండి "

"ఫరవాలేదు, వెళ్ళాలి. శృతీ వస్తావా?" అడిగింది గీతిక.

మృత్యుస్పర్శ

రెటీనా మీది అస్పష్ట
చిత్రశకలాలపై మెల్లగా జాల్వారుతున్న తెర—
విషాద వర్షంలో తడిసిన
చీకటి గదిలో
గడియారంలో హఠాత్తుగా
మాయమైన ముళ్ళు—
ఒక మౌన క్షణాన
గుండె స్పందనమై నిశ్శబ్దం విసిరిన పంజా—
తెగిన నరాల తీగలు చర్మం కింద
నా పాటకు ఉరి పేనుతాయ్.
మంత్రనగరి వాకిట స్వాగతిస్తున్న
ఓ హసన్మందార అమృత పరిరంభంలో
నేను అదృశ్యమౌతాను.

— 'ప్రెపీస్'

"ఆ సంగతే చెబుదామని వచ్చాను. మా పాపని మీతో బాటు తీసికెళ్ళి ఈ డబ్బుతో దానికి కావలసినవి కొనిపెట్ట గలరా ?..." అన్నాడు డబ్బున్న చెయ్యి ముందుకు చాస్తూ.

ఒక్కక్షణం చెయ్యివంకే చూసి ఆడబ్బు నందుకుంది.

"థాంక్సు — థాంక్యూ"

గబగబా పైకెళ్ళిపోయాడు చరణ్.

శృతి చెయ్యిపట్టుకుని వెళ్ళబోతూ ఆగి — చిన్నపాపనోసారి చూసి,అదికోసం ఆపాపగౌను తీసుకుంది గీతిక

రిక్షాలో అపరిమితంగా కబుర్లు చెప్పేస్తున్న శృతిని చూస్తుంటే చాలా జాలేసింది గీతికకి. రెడీమేడ్ షాపుముందు రిక్షాఆపి దిగింది గీతిక శృతితో.

ఇద్దరూ షాపులోకి వెళ్ళారు.

వందరూపాయల నోటు ఇచ్చాడు చరణ్. గౌనుపై జామాపించి అరడజను రంగురంగుల రకరకాల గౌన్లు, చెడ్డీలు బేరమాడి పేక్ చేయించింది శృతి కోసం.

డెబ్భైఅయిదురూపాయలైంది బిల్లు. మిగిలిన ఇరవైఅయిదు పెట్టి మంచి గౌను ఒకటి కొన్నది శృతికోసం. ముదురు నీలం ఎంబ్రాయిడరీ గౌనది. చాలా బావుంది. అది చూసి శృతికి ఎంత సంతోషమో! ఆ రెండు బిల్లులూ ఆ పాకెట్లలోనే పెట్టి పాక్ చేయించింది.

బయటికి వస్తూంటే అనిపించింది"వంద రూపాయలూ ఖర్చుపెట్టేసింది — చరణ్ ఏమీ అనుకోడు కదా కొంపదీసి" అని!

ఇప్పుడనుకునీ ఏం లాభం ?

ఏటు తిరిగీ ఖర్చైపోయింది. అయినా తన పిల్లలకోసమే ఖర్చుచేసిందిగా అసలివి వాళ్ళిద్దరికీ అవసరమే కూడా!

వేరే ఫ్యాన్సీ స్టోర్సులో కెళ్ళి తనకు కావల్సినవి కొనుక్కుని ఇంటిదారి పట్టింది గీతిక శృతితో.

ఈ కాసేపూ రెక్కలు విప్పిన పక్షిలా, స్వేచ్ఛగా, హాయిగా, తెరిపిగా అనిపించిందామె ప్రాణానికి!

ఇంటికి వెళ్ళాలనిపించలేదు.

శృతిని ఇంటిదిగ్గిర దింపి, గుమ్మంలో కాలు పెట్టేసరికి ఇల్లు రణగొణధ్వనితో నిండివుంది. పిల్లలంతా ఏదో తినడానికి పోట్లాడుకుని కొట్టుకుంటున్నారు. పసిపాప ఒకటే ఏడుపు. వస్తువులన్నీ చిందరవందరగా వున్నాయి. ఆశ్చర్యం ఏమిటంటే, రాంగానే 'ఇంతాలస్య మయిందేం' అని విరుచుకుపడే రత్తమ్మ—

"గీతీ వచ్చావా! అన్నీ కొన్నావా ? ఏదీ ఏంకొన్నావో చూపించు" అని ఆప్యాయంగా మాట్లాడుతుంటే, రెప్పవాల్చడం మర్చిపోయి చూస్తూండిపోయింది అట్లాగే.

(ఇంకావుంది)

మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి



Imageads-AL-1240 R-Tel

85 సంవత్సరాల భారత చలన చిత్ర చరిత్ర

భారత చలన చిత్ర పరిశ్రమకు 85 సంవత్సరాల క్రితం 1895 జూలై 7వ తేదీన బొంబాయిలోని వాట్సన్ హోటల్‌లో ల్యూమియర్ సినిమాటోగ్రాఫ్ ప్రదర్శనతో శ్రీకారం చుట్టబడింది.

1899 లో హరిశ్చంద్ర సఖారామ్ భాటవడేకర్ ఉర్ఫ్‌సావ్ దాదా కుస్తీలపై తొలి చిత్రాన్ని నిర్మించారు ఎఫ్ బి రాణావాలా 1900 లో బొంబాయి మహానగరంలో ఊరేగింపు దృశ్యాని చిత్రీకరించారు హీరాలాల్‌సేన్ బెంగాలీ నాటకం 1901 లో కలకత్తాలో చలన చిత్రంగా రూపొందింది మొట్టమొదటి చిత్ర ప్రదర్శనశాల 'మాధన్ థియేటర్''ని 1905 లో జె ఎఫ్ మాధన్ నిర్మించారు దాదాసాహెబ్ తోరణే తొలి చిత్రం 'పుండలీక' 1912 మే 8వ తేదీన విడుదలై రెండు వారాలు ప్రదర్శింపబడింది 'టైమ్స్ ఆఫ్ ఇండియా'లో ఈ చిత్రాన్ని సమీక్షించారు మరొక సంవత్సరానికి కారొనేషన్ థియేటర్‌లో భారత చలన చిత్ర పితామహుడు స్వర్గీయ దాదాసాహెబ్ ఫాల్కే చిత్రం ''రాజా హరిశ్చంద్ర'' విడుదలైంది వ్యాపార పరంగా చిత్ర పరిశ్రమ ముందడుగు వేయడం ఈ చిత్రంతోనే ప్రారంభం అయిందని చెప్పవచ్చు

ఆనాడు అలా సాధారణంగా ప్రారంభం అయిన భారత చలన చిత్ర పరిశ్రమ నేడు మూడు పువ్వులూ ఆరు కాయలుగా వర్ధిల్లి అంతర్జాతీయంగా కూడా అగ్రస్థానాన్ని అలంకరించింది 1970 లో 432 చిత్రాలు, 1976 లో 714 చిత్రాలు, 1978 లో 620 చిత్రాలు, 1979వ సంవత్సరాంతానికి 34 భాషలలో మొత్తం 1419 చిత్రాల నిర్మాణం జరిగింది తమిళంలో 140, తెలుగులో 133, మలయాళం 131, హిందీలో 114 (113 వర్ణచిత్రాల) చిత్రాలు నిర్మించబడ్డాయి. చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం చెప్పుకోదగ్గ ప్రోత్సాహాన్ని అందిస్తూంది

''పిక్టోరియల్ హిస్టరీ ఆఫ్ ఇండియన్ సినిమా'' అన్న గ్రంథంలో శ్రీ ఫిరోజ్ రంగూన్‌వాలా భారత చలనచిత్ర పరిశ్రమాభివృద్ధిని గురించి సమగ్రంగా వివరించారు లండన్ ప్రకాశకులు 'హమ్లిన్' ద్వారా గత ఆగస్టులో ఈ పుస్తకం విడుదలైంది

తొలి భారతీయ హిందీ చిత్రం 'ఆలం ఆరా'లో మాస్టర్ విఠల్, జుబేదా



తెలుగు చిత్రాల ముందంజ

భారత చలన చిత్ర పరిశ్రమ పెట్టుబడి మొత్తం 725 కోట్ల రూపాయలు ఉంది ఈ ఏడాది తెలుగు భాషా చిత్రాలు ఎక్కువగా నిర్మాణమవుతున్నాయి దేశంలోని సుమారు 65 సినిమా స్టుడియోలలో దాదాపు రెండు లక్షల మంది ఈ పరిశ్రమపై ఆధారపడ్డవారున్నారు గత సంవత్సరం నిర్మించిన చిత్రాల ద్వారా ప్రభుత్వానికి వినోదపు పన్ను రూపేణా 125 కోట్ల రూపాయలు లభించింది 1976 వ సంవత్సరంలో చలన చిత్ర పరిశ్రమ పరిస్థితి మెరుగ్గా ఉండి 714 చిత్రాలు తయారై అంతర్జాతీయంగా వ్యాపారాభివృద్ధికి అవకాశం కల్గింది కానీ 1978వ సంవత్సరంలో ముడి ఫిలిం అధిక ధరల కారణంగా 620 చిత్రాల నిర్మాణానికే అవకాశం కలిగింది.

ఈ ఏడు ప్రథమార్ధంలో 79 తెలుగు చిత్రాలు సెన్సారు అనుమతి పొందాయి తమిళంలో 66 చిత్రాలైతే హిందీలో కేవలం 64 చిత్రాలు నిర్మించబడినవి

ఈ ఏడు హిందీ చిత్ర నిర్మాణంలో మాంద్యం ఏర్పడింది మరాఠీలో 9 చిత్రాలు మొదటి 6 మాసములలో తయారైనాయి గత సంవత్సరంలో 19 చిత్రాలు నిర్మించారు గుజరాతీ చిత్రాలు ప్రస్తుతం 14 తయారవగా యింకో 34 చిత్రాలు నిర్మాణ దశలో ఉన్నాయి

హాలీవుడ్ కళాకారుల సమ్మె!

హాలీవుడ్ నటీనటులు తమ రేట్లు పెంచమని గత సంవత్సరంలో సమ్మె చేశారు. ఈ సమ్మె కారణంగా వారికి లక్షలాది డాలర్ల నష్టం కల్గింది నటీనటుల సంఘం, నిర్మాతల సంఘం మధ్య ఒప్పందం కుదరని కారణంగా మొదటి 18 నెలల్లో 15 శాతం కూడా పెరగలేదు. రాబోయే 18 నెలల్లో 32.5 శాతం పెంచడానికి అంగీకారం కుదిరింది ఇప్పుడు కుదిరిన ఒప్పందం కారణంగా నిర్మాతలకి లభించే ఆదాయంలో 5 శాతం నటీనటులకు దక్కుతుంది

మహాత్మా పాత్రకి ఎవరు ?

బ్రిటిష్ దర్శకుడు సర్ రిచర్డ్ అటెన్‌బర్గ్ తాను రూపొందిస్తున్న భారీ ఆంగ్ల చిత్రం ''మహాత్మా గాంధీ''లో గాంధీజీ పాత్రధారుని ఎన్నిక విషయంలో తుది నిర్ణయం యింకా బయట పెట్టలేదు మహాత్మా పాత్ర స్వరూప స్వభావాల విశ్లేషణ గురించి భారతీయ ప్రముఖ కళాకారులు, దర్శక నిర్మాతలతో చర్చించే నిమిత్తం గత రెండేళ్ళలో మూడుసార్లు అటెన్‌బర్గ్ మనదేశానికి వచ్చారు భారతీయ నటునికే ఆ పాత్రని యివ్వాలని సిఫార్సు చెయ్యడం కూడా జరిగింది ఇటీవల అటెన్‌బర్గ్‌ని ఢిల్లీలో పత్రికలవారు ఆ విషయాన్ని గురించి అడిగినప్పుడు కూడా ఆయన తన తుది నిర్ణయాన్ని వెల్లడి చెయ్యలేదు అయితే మొత్తం మీద ఒక ప్రముఖ భారతీయ నటునికే ఆ పాత్ర నివ్వడానికి నిశ్చయించినట్లు తెలుస్తూంది మరి ఆ అదృష్టం ఎవర్ని వరిస్తుందో వేచిచూడాలి

16 కోట్లరూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ చిత్రంలో భారతీయ నాయకుల పాత్రలన్నిటినీ భారతీయులే పోషిస్తారు ఈ చిత్రంలో 432 చిన్నపాత్రలు ఉన్నాయి

సర్దార్ పటేల్ పాత్ర భారతీయ కళాకారుడు, ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్న సయీద్ జాఫర్‌కి యివ్వడానికి నిశ్చయించారు సత్యజిత్‌రే చిత్రం ''శత్రంజ్ కే ఖిలాడీ'', ''ఏక్ బార్ ఫిర్'', ''అండర్ ఫాయర్''లో నటించారు 'పండిత నెహ్రూ జీవిత చరిత్ర' చిత్రంలో నెహ్రూ పాత్రని సయీద్ జాఫర్ పోషించారు ఆ చిత్రం మన దేశంలో ప్రదర్శితం కాలేదు

మహాత్మా గాంధీ చిత్రంలో బ్రిటిష్‌వారి పాత్రలకు బ్రిటిష్ నటీనటులనే ఎన్నిక చేశారు.

ఇక కస్తూరిబాయి పాత్రకు నలుగురు భారతీయ నటీమణుల పేర్లు అటెన్‌బర్గ్ దగ్గర ఉన్నాయి బెంగాలి నటి సుచిత్రాసేన్‌కి అది లభిస్తుందా లేక మరాఠీ నటి స్మితాపాటిల్‌ని వరిస్తుందా అన్నది అటెన్‌బర్గ్ నిర్ణయించాల్సి ఉన్నది

– మాస్టర్ రచ్చభూమేశ్వర్



daCunha-S-22 Revi TL

ప్రవంచన

మంథా వెంకట రమణారావు

(గత సంచిక తరువాయి)

ఇంక మూడో కారణం కాశీపతి కూతురు చంపా ఆ నాయిళ్ల కుర్రాడు అప్పారావుతో పబ్లిక్‌గా కలుపుగోలుగా మాట్లాడుతుందిట అతగాడు ఆమెతో చిన్ననాడు చదువుకొని ఉండొచ్చు ఎందరో ఆడపిల్లలు ఎందరో అబ్బాయిలతో చదువుకుంటూ ఉండొచ్చు – కాని వారి మధ్య ఏనాడూ ఒక్క కబురు కూడా నడవటం జరిగదే తనతో చదివిన చంద్రమ్మతో తను ఒక్కనాడూ మాట్లాడ్డానికి సాహసించలేకపోయేడే – ఆడా, మగా మధ్య తన కాలంలో ఒక గీత గీసేసినట్టు ప్రవర్తించడం జరిగేది – ఈనాడు ఇదంతా మారిపోయిందా? మారిపోవచ్చు సరే కాని కాపు కుర్రాడితో కబుర్లేమిటి? ఆ కాశీపతి కన్నా బుద్ధి ఉండొద్దూ? ఇద్దరూ కలిసి ఎప్పుడే కొంప ముంచుతారో? అది జరిగేలోపున తనకూతురు పెళ్లి శ్రీనుతో జరిగిపోతే, శ్రీనుని ఆల్‌మోస్ట్ ఇల్లరికం తెచ్చేసుకోవచ్చు ఆ సంసారంతో వేరు చేసేవచ్చు రాళ్లలోంచి రత్నాన్ని తీసేసుకొని రాళ్లను మరిచిపోవచ్చు

ఈ కారణాలన్నింటి వల్లా, ఒకరోజున ప్రకాశరావూ, భార్య రాధమ్మ కాశీపతి ఇంటికివెళ్లి, ఈ నెలతో శ్రీను చదువు పూర్తవుతోంది కాబట్టి మరో నెలలో ఉన్న ముహూర్తానికి శ్రీనివాస్, మీనాక్షిదేవుల పెళ్లి జరిపించగలమని చెప్పారు

"పెద్దవాడి పెళ్లి కాకుండా చిన్నవాడి పెళ్లి జరిపించడం ఆనవాయితీ కాదు బావగారూ!" కాశీపతి ఇబ్బందిగా అన్నాడు – అతడు మాత్రం ఏం అనగలడు? మీకు బయానా ఇచ్చి వగ పశువుని కొనుక్కున్నాం పట్టుకపోతాం అంటున్నారు!

"రామం పి జీ వచ్చే ఏటికవుతుంది కదా? అంతవరకూ ఎలా ఆగ్గలం చెప్పండి? ఆయనకి సంబంధం కుదిరి పెళ్లి జరగలంటే మరో ఏడాదీ, రెండేళ్లు కదా? శ్రీనివాస్ మా ఇంట్లో మనిషిలా కలిసిపోయేడు – అతడి చదువూ పూర్తవుతోంది – పెళ్లి ఆలస్యం చేస్తే, నలుగురూ నాలుగుమాటలూ అంటారు అన్నగారూ మా గురించి!" రాధమ్మ కలుగజేసుకుంది తన కూతుళ్ళ శ్రీనుతో సినిమాలకీ, షికార్లకీ వెళ్ళడం బహిరంగ ప్రదర్శన–పెళ్లి తప్పిపోతే తమ కుటుంబం అభాసవుతుంది!

ఇలా కొంతసేపు వాద ప్రతివాదాలు నడిచిన మీదట ఒక నిర్ణయానికి రావడం జరిగింది కేలిఫోర్నియాలో ఉన్న రామంకి కాశీపతి ఉత్తరం రాస్తాడు అన్ని సంగతులూ వివరిస్తూ – వచ్చేఏడు ఇండియా వచ్చి వెంటనే తగిన సంబంధం చూసి పెళ్లి చేసుకుంటే, శ్రీనుపెళ్లి, రామం పెళ్లి ఒకేసారి జరిపించడం జరుగుతుంది ... లేనప్పుడు శ్రీను పెళ్లి ముందుగా జరుగుతుంది –

ఆ ఉత్తరానికి రామం నించి వెంటనే జవాబొచ్చేసింది. తను వచ్చేఏడు ఇండియా రాకపోవచ్చు. రీసెర్చ్ చేస్తూ పి హెచ్ డీ చెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి తను అమెరికాలోనే ఉద్యోగం సంపాదించి ఉండిపోవచ్చు. తాను పెళ్లి చేసుకోడమన్నది శ్రీను పెళ్లికి అడ్డంగా మాత్రం రానివ్వద్దు ప్రకాశరావుగారు కోరినట్టు శ్రీను పెళ్లి జరిపించడం మంచిది...అని

ఆ జవాబు వచ్చేక కాశీపతి ప్రకాశరావుని కలుసుకొని, "మీ ఇష్టప్రకారం కానీండి!" అంటూ బేషరతుగా లొంగిపోయేడు!

డబ్బూ, పలుకుబడీ, మోహాన్నాణి కాక ఇంట్లో మొదటి పెళ్లి, ఇవన్నీ ప్రకాశరావు వంటి ప్రముఖ న్యాయవాది ఇంట సంభవించినప్పుడు ఎంత ఆర్భాటంగా జరగాలో అంతకన్న ఎక్కువ ఆర్భాటంగా జరిగింది తంతు

వీధి వీధంతా పందిరి వేసేరు ఆడపెళ్లివారు–విద్యుద్దీపాలు వీధంతా అలంకరించేరు వారంరోజులు ముందునించీ వంట పుట్లని పెట్టి లడ్లు, మినపసున్ని, చక్కిలాలు, అరిసెలు వేల సంఖ్యలో చేయించేరు. వచ్చే బంధువర్గం కోసమని వీధి కొసనున్న స్కూలుని విడిదిగా తీసుకోడం జరిగింది వేసంగి శెలవలవడాన ప్రకాశరావు బంధువర్గం వారం రోజుల ముందే వచ్చి పెళ్లి పనులలో సాయపడ్డారు పూటకి వంద విస్తర్లు పడ్డాయి పెళ్లి తంతు ప్రారంభం కాగానే

ప్రకాశరావు, కాశీపతికి ఐదువేలు రొఖ్ఖం ఇచ్చేడు – ఇది ఆనాటి ఒప్పందం! పెళ్లిజరిగిపోయి అబ్బాయి తమవాడయిపోయిన సందర్భంలో ఆ ఆనందంలో చెల్లించే కట్నం అన్నమాట – ఆ డబ్బులోంచి బట్టలు కొన్నాడు తమ కుటుంబానికి, పెళ్లి కుమార్తెకేకాక తన అప్పచెల్లెళ్లకీ, తమ్ముళ్లకీ, వారి కుటుంబాలకీ పెళ్లికూతురుకి ఐదు తులాల బంగారం పెట్టి గాజులు, గొలుసు చేయించేడు. శుభలేఖలు అచ్చువేయించడం, గృహప్రవేశం ఇత్యాది కార్యక్రమాలకి మిగిలిన డబ్బు ఖర్చు చేసేడు కాశీపతి కేలిఫోర్నియానించి రామం రాలేకపోయేడు -- తమ్ముడుకి గ్రీటింగ్ పంపించేడు

పెళ్లి మూడురోజులు ఘనంగా జరిపేడు ప్రకాశరావు ఒకనాడు ఘంటసాల పాటకచేరీ రెండోనాడు బిస్మిల్లాఖాను సన్నాయి, మూడవనాడు ద్వారం వెంకట స్వామినాయుడుగారి వయొలిను ఏర్పాటు చేసేడు స్కూలు ఆవరణలో –

తెల్లవారుఝాము ముహూర్తమైనా పిలిచిన వారంతా వచ్చేరు పెళ్లికూతురుకి వచ్చిన కానుకలతో ఒకగది నిండింది వస్తురూపేణాకాక డబ్బు రూపేణా చదివింపులు పదివేల రూపాయలు దాటిపోయింది వచ్చిన వారిలో ఎందరో అతడి పాతా కొత్తా క్లయింట్స్–మిగిలినవారు బంధువులు, పురప్రముఖులు

పెళ్లి జరిగేక గృహప్రవేశం. పెళ్లికుమార్తె, ఆమె బంధువులూ, తమ బంధువులూ వీరందరినీ భరించవలసి వచ్చినప్పుడు కాశీపతికి, కొడుకుపెళ్లి చేసినా, కూతురు పెళ్లి చేసినా ఖర్చు ఒకటే అనిపించింది సారె, చీరా పెట్టి అత్తవారింటికి పంపించేసి, చేతులు దులిపేసుకున్నాడు ప్రకాశరావు అప్పటికి

శ్రీనివాస్‌కి పెళ్లి ఇష్టమే కాని, పిల్లలూ సంసారం గొడవా ఇప్పట్నించి ఇష్టం లేదు–శోభనం

జరిగిన కథ-12 · చంప నాన్న కాశీపతి చాలీ చాలని జీతంతో ఆ ఇంటని అలానే నెట్టుకొస్తున్నాడు మధ్య తరగతి కుటుంబంలో ఉండే చికాకులు, సమస్యలు ఆ ఇంట్లోనూ వున్నాయి చంప నాన్నమ్మకి ఓపిక ఉన్నంత కాలమూ చాకిరీ చేయించుకొన్న కొడుకులూ, కూతుళ్ళూ ఆమెకు ఓపిక తగ్గడంతో ఆమెను పోషించటానికి వంతులుపడ్డారు. చంప మామ అవధానివల్ల నాన్నకి ఏర్పడ్డ చిలుముగొట్టం అలవాటుతో అమ్మా, నాన్నల మధ్య వాదోపవాదాలు చెలరేగేవి చంప అన్న రామంని కాలేజీలో చేర్పడానికి అమ్మ గాజులు అమ్మక తప్పలేదు ఖర్చులు పెరగడంతో నాన్న సిగిరెట్లు మానివేయగా చంప బాధపడుతుంది గతంలో తన కంపాస్ బాక్స్ దొంగిలించిన అప్పారావ్‌ని తన పుట్టినరోజు అని చెప్పి తన ఇంటికి నాన్న చెప్పగా ఆహ్వానిస్తుంది చంప. అతను వెళ్ళింతర్వాత అలా దొంగిలించడం అతని తప్పు కాదని ఆ విషయంమీద ఓ లెక్చర్ ఇచ్చాడు నాన్న గీతత్త అంటే రామానికి ఓ ప్రత్యేకమైన అభిమానం ఆమెకు అన్నీ వున్నా పిల్లలులేరు నాన్న చెయ్యి చూసి నీకు ఇద్దరు పిల్లలున్నారని చెప్పగా, ఆమె ముఖం వికసించేది. శ్రీనుమీద ప్రేమ కురిపించే చిన్నాన్న పార్వతీపురంలో ఉన్న ఇల్లు అమ్మేసి తన భాగం డబ్బు తనకు పంపమని ఉత్తరం వ్రాస్తాడు నాన్నకు అమ్మ ఆలోచించి ఆ ఇల్లు అమ్మటానికే నిశ్చయించుకొంటుంది నాన్నతో సంప్రదించినమీదట అనుకోకుండా అనేకమైన ఖర్చులు నెత్తినపడడంతో ఇల్లు అమ్మగా వచ్చిన తనవాటా మొత్తం ఖర్చయిపోతుంది ఈలోగా చంపా పెద్దమనిషయి కూర్చుంటుంది రామంని వైజాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పిస్తాడు నాన్న, బంధువుల స్నేహితుల సలహా ప్రకారం చంపా కాలేజీలో చేరుతుంది. తాము చేసుకున్న పెళ్లి ఒప్పందం ప్రకారం లాయర్ ప్రకాశరావు శ్రీనుని మెడికల్ కాలేజీలో చేరేట్లు చేస్తాడు రామం, లిల్లీలు ప్రేమించుకొంటుంటారు. రామం ఇంజనీరింగ్ ఫస్ట్‌క్లాస్ ఫస్ట్ రేంక్‌లో పాసవగా, ఆ ఆనందాన్ని లిల్లీతో పంచుకుంటాడు శాంతమ్మ, లిల్లీల బలవంతంతో లిల్లీని రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొని అమెరికా వెళ్తానని చెప్తాడు రామం శాంతమ్మకు. రామం, లిల్లీల పెండ్లి అయిన తరువాత వాళ్ళు హానీమూన్ యాత్రకి వెళ్లి తిరిగివస్తారు. తను చదువుకున్న స్కూల్లోనే ఉపాధ్యాయినిగా చేరుతుంది చంప కాశీపతి కుటుంబం గురించి తను వింటున్న వార్తలే నిజమైతే శుభస్య శీఘ్రంగా తన కూతురితో శ్రీను పెళ్లి జరిపించడం ఉత్తమం అని తలుస్తాడు ప్లీడరు ప్రకాశరావు

మూడు రాత్రులూ భార్యతో తమ భావి గురించి ఎన్నో సంగతులు చర్చించేడు — పి జీ చేసి ఒక నిశ్చితాదాయం సంపాదిస్తున్నప్పుడు పిల్లలు కాని, ఇప్పట్నించి పిల్లలు అనవసరం అనుకున్నారు. ఆనాటికింకా సంతాన నిరోధక కార్యక్రమాలూ, ప్రచారాలూ అంత ఉధృతంగా లేకపోయినా, డాక్టరవడం మూలాన్ని భార్యకీ విషయంలో విజ్ఞానం కలిగించి అమలు జరిపించడం కష్టం కాలేదు అతడు ఎంత ప్రాక్టికల్ మనిషో ఆమె అందుకేమీ తీసిపోక పోవడం వల్ల ఎన్నో నిర్ణయాలకి రావడం వారికి కష్టం కాలేదు

శోభనం గదిలో భార్య తెల్లచీరా, తెల్ల రవికా, పూల అలంకరణలో ఎంతో అందంగా కనిపించింది శ్రీనుకి గదిలోకి పంపి తలుపు వేశాక ఆమె సిగ్గుతో అక్కడే ఉండిపోయింది శ్రీను లేచి వెళ్ళి, తలుపు గడపెట్టి, ఆమె వేళ్ళని మృదువుగా పట్టుకొని తీసుకువచ్చి సోఫాలో కూర్చోపెట్టేడు — తరవాత మెల్లిగా కబుర్లలోకి దించి, కొన్ని హాస్యపు జల్లులు కురిపించి ఆమె సిగ్గుని తగ్గించి, ఆమెచేత నవ్వింపించి తరవాత తమ భావి గురించి ప్లానింగ్ ప్రారంభించేడు .

"నా ఎమ్ డీ . లేదా ఎం ఎస్ అయినంత వరకూ మనకు పిల్లలు ఉండకూడదు ఒప్పుకుంటావా ?" శ్రీను ఆమె గడ్డం కింద చెయ్యుంచి, తలఎత్తి ఆమె కళ్ళలోకి చూసి అడిగేడు.

మీనాక్షి సిగ్గుతో తలదించేసుకుంది తల తాటించింది ఔనన్నట్టు .

"నేను విశాఖలోనే సెటిలవ్వాలనుకుంటున్నాను ... ప్రయివేట్ ప్రాక్టీసే ఉత్తమం అనుకుంటాను .

మీనాక్షి ఔనని తల ఊపింది . అప్పుడు తన మనసులోని మాట చెప్పింది ... "మీరు ఎం. డీ చేసినప్పుడు నేను మా ఇంటే ఉంటాను !"

"ఇదే కదా నీ ఇల్లు ?" శ్రీను కొద్దిగా ఆశ్చర్యపోయి అడిగేడు .

"అంటే మా పుట్టింట ! ... "

"అందరూ ఏమనుకుంటారు ?"

"అలా అయితే నన్నూ మీతో విశాఖపట్నం తీసుకపోండి ! అక్కడ మా చిన్నాన్న ఇల్లుంది ... పెద్ద ఇల్లు .. ! మనకోసం ఒక చిన్నభాగం అద్దె లేకుండా ఉత్తినే ఇస్తారు !" మీనాక్షి కళ్ళలోకి నీరు తెప్పించింది ఆ మాటలంటూ . .

ఆ కన్నీరు కానగానే శ్రీను కరిగిపోయి . "సరే ... సరే . మావగారితో ఇవన్నీ తరవాత డిస్కస్ చేస్తాను ... నా పోస్ట్ గ్రేడ్యుయేషన్ గురించి మీ నాన్నతో గట్టిగా కదుపు ... నువ్వు చెప్పాకనే చెప్తాను ... "

మీనాక్షి పెదవులమీద చిరునవ్వు ! ఇంత సులభంగా తన మొగుడు తన మాట వినేస్తాడనుకోలేదు ... ఈ పాత బొక్క కొంపలో ఈ ముసలి అత్తమామల సేవచేస్తూ తను మాత్రం ఉండలేదు భర్తని పూర్తిగా తనవాడ్ని చేసుకోవాలని అతడి భుజానికి తన గడ్డం ఆన్చి, అతడి కళ్ళలోకి చూస్తూ .. అంది ... "పిల్లలు ఉండకూడదన్నారు .. ఎలా ?" ఆ మాటలని తెగసిగ్గు పడిపోయి, ముఖం ఎర్ర చేసేసుకుని, తల దించేసుకుంది కాలేజిలో చదివేటప్పుడు తన మిత్రురాళ్ల వద్దనించి సేకరించి సెక్స్ విజ్ఞానం పుస్తకాలన్నీ చదివిందని ఎలా చెప్పగలదు ?

"ఎలాగంటే " ఆమెను తన కౌగిలిలోకి తీసుకొని ముద్దు పెట్టుకొని ఒక డాక్టర్‌గా తన విజ్ఞానాన్ని ఆమె ముందు ప్రదర్శించడం ప్రారంభించేడు అనర్గళంగా ఒక గంట ఉపన్యసించేడు అంతా చెప్పేక "అర్థమయిందా ?" అని అడిగినప్పుడు, ఈ పెళ్లి తంతుతో అలసిపోయి ఉన్న ఆమె, అతడు లెక్చర్ ప్రారంభించగానే నిద్రపోయిందన్న సంగతి తెలిక మంచంమీద ఆమె అటు తిరిగి (సిగ్గువల్ల) వింటోందనుకుంటున్న శ్రీను ఆమె జవాబివ్వక పోవడంతో .. "అంత సిగ్గు పడిపోతే ఎలా ?" అంటూ తనవేపు తిప్పుకోగా మగత నిద్దలోంచి కొద్దిగా తేరుకొని ఆమె అంది "పడుకోండి ! ఎంతో పొద్దుపోయింది ! మిగతాది రేపు చెబుదురుగాని " అంటూ అతడి ఒడిలోకి వచ్చింది

తొందరేల ? జీవితం అంతా ముందుంది పాపం ! అలసిపోయింది ! అనుకుంటూ శ్రీను ఆమె తల నిమురుతూ కళ్ళు మూసుకున్న ఆమెకేసి చూసేడు లాలనగా

30


కాలం ఒకొక్కప్పుడు ఒకేరోజు గడిచినా ఒక నెల గడిచినట్టూ, ఒక ఏడాది గడిచిపోయినా ఒకే రోజు గడిచినట్టూ ఉంటుంది కాని లిల్లీకి మాత్రం రామునించి ఎడబాటు, ప్రతిరోజూ ఒక ఏడాదిలా గడిచింది నర్స్‌గా ట్రెయినింగ్ అయినంత కాలం ఒక మనస్సు ఇక్కడా, ఒక మనస్సు కేలిఫోర్నియాలోనూ స్త్రీ పురుషులు ఒకరొకరు ప్రేమించుకున్నప్పుడు ఒక్క క్షణమన్నా విడిపడి ఉండడం ఎంత దుర్భరమో ఆమెకు అర్థమవడానికి మొదటి ఒక్కనెలా చాలనిపించింది కేలిఫోర్నియాలో చదువు మానేసి వచ్చేయమని రాసింది లేదా తనని వెంటనే తీసుకపొమ్మంది రెండేళ్ళ తమ విలువైన యవ్వన జీవితం శూన్యంలోకి కొట్టుకపోయినట్టే !

"రెండేళ్ళు మనం ఇద్దరం ఓపిక పట్టాలి లిల్లీ ! తరవాత మనం ఏనాడూ ఒక్క క్షణమన్నా విడిపడి ఉండనవసరం లేదు !" అంటూ ఆమెకెన్నో విధాల నచ్చచెప్తూ రాము రాసిన ఉత్తరాలలోని మాటలేకాక, అతడి ఆశాభావం ఆమెకి ఓదార్పుగా ఉండేది క్రమం తప్పకుండా ప్రతివారం అతడి నుంచి ఉత్తరం వచ్చేది ఆమె నించి ఉత్తరం వెళ్ళేది ఈ కాగితాలలోని సిరాతో అక్షరాలు మానవాకారాలు దాల్చేవి భావాలకి ప్రతీకలుగా నిలిచేవి స్పర్శానుభూతి కలిగించేవి

నర్సింగ్ ట్రెయినింగ్ పూర్తికాగానే అమెరికా పోయే ఏర్పాట్లు చెయ్యడానికి బరువునంతా విలియమ్ మీద పెట్టింది రాము ఇంకా అమెరికన్ సిటిజన్ కాదు విద్యార్థి మాత్రం. కాబట్టి అతడి భార్యని తీసుక వెళ్ళడానికి సాధ్యపడదు తను నర్స్‌గా అక్కడ ఉద్యోగం కోసం వెళ్ళడానికి వీసాకోసం ప్రయత్నించాలి ట్రెయినింగ్ పూర్తి అయిపోగానే వీసా కోసం దరఖాస్తు పంపింది.

కేలిఫోర్నియాలోని ఒక హాస్పిటల్ మేనేజ్‌మెంట్ నించి, తాము లిల్లీని నర్స్‌గా తీసుకుందుకి సుముఖులుగా ఉన్నామన్న ఒక సర్టిఫికేటు, తన ప్రొఫెసర్ల మద్దతువల్ల రాము సంపాదించి, దానిని లిల్లీకి పంపేడు వీసాకి దరఖాస్తుతోపాటు ఆ ఉత్తరం కాపీని జతపరచి పంపిందామె అందువల్ల

[31 వ పేజీ చూడండి]





ఇల్లాలు లో కల్పన

స్త్రీ సౌభాగ్యం భర్త, పిల్లలు—తన సంసారం. జీవితంలో సుఖాలన్నీ డబ్బుతో కొనవచ్చుననుకోవటం ఎంతో దురహంకారాన్ని సూచిస్తుంది. ఎంత డబ్బున్నా — తనకు కావల్సిన వారి ప్రేమను, అనురాగాన్ని కోల్పోతే — మనసంతా వెలితిగా, తీరని బాధగా పరితపించాల్సిందే. కల్పన కలల మేడల్లో ఎదిగింది. కొన్నాళ్ళను అవి కూలిపోతుంటే, ప్రేమాభిమానాలు కావాలని కలవరించింది. ఆ కలవరింపుల్లో ప్రకాష్ ముద్దుముద్దుగా కనిపించి నవ్వించాడు. తనకా బాబు కావాలి ... భర్త కిరణ్ (శోభన్‌బాబు), కొడుకు బాబు (మాస్టర్ సుందర్) ఆడుకుంటూండగా కల్పన (జయసుధ) వచ్చింది.

బిడ్డనీ, తల్లినీ దూరం చేసేటంత కిరాతకుడి ననుకున్నావా ? ఆ రోజయినా అన్నీ వదులుకొని వెళ్ళింది నువ్వు. ఇన్నాళ్ళూ బాబుకి అన్నీ ఇచ్చాను కాని, తల్లిప్రేమను మాత్రం ఇవ్వలేకపోయాను. ఇప్పుడా అదృష్టాన్ని వాడికి ఆనందంగా కల్పిస్తాను,'' అని కిరణ్ అంటూండగా ప్రకాష్ పరుగున కల్పన దగ్గరికొచ్చి, ''గుడ్ మార్నింగ్ ఆంటీ !'' అన్నాడు.

'ఆంటీ !' అనే పిలుపు కల్పన గుండెల్లో దిగ్గిన బాణం గుచ్చినట్లయింది. తన బాధ పసివాడికి తెలియదు. అది గుర్తించి కిరణ్ ''ఆంటీ కాదు, బాబూ ! అమ్మ ... నీ కన్నతల్లి, బాబూ !'' అని చెప్పాడు.

''అమ్మా !'' ప్రకాష్ ఆశ్చర్యంగా చూశాడు.



'తోడుదొంగలు'లో చిరంజీవి, కృష్ణ

కల్పనను చూడగానే ''కల్పనా ! నువ్వా రోజుల్లో కాస్త కళ్ళు తెరిచి ఉంటే ... '' అన్నాడు కిరణ్.

''నాకు తెలుసండి. నేను చేజేతులా చేసుకున్న పాపమిది. ఆడది కలలు కనే అదృష్టాన్ని చేతికి దక్కించుకునీ దూరం చేసుకున్నాను. ఇల్లాలి సౌభాగ్యం భర్త నీడలోనున్న నిజాన్ని ఆలస్యంగా అర్థం చేసుకున్నాను. సాధ్యమైతే మళ్ళీ జీవితంలో ఒక్కసారి వెనక్కిపోయి ... ఏమిటో పిచ్చి ఊహలు, పిచ్చి ఆశలు ... చెప్పండి. నా మీద మీకు కోపం లేదు కదా ?''

''లేదు. జాలిగా ఉంది.''

''నా మీద అసహ్యం లేదా ?''

''సానుభూతి ఉంది.''

''అయితే, నాకో వరం ఇస్తారా ? నా బిడ్డను నాకు ఇస్తారా ? జీవితంలో అన్నీ పోగొట్టుకున్న దాన్ని — కనువిప్పు కలిగినా—తిరిగి పొందలేని దాన్ని. కనీసం బిడ్డకు తల్లిగా బతికే అదృష్టాన్నయినా ప్రసాదించండి, ప్లీజ్ !'' అంటూ భర్త కాళ్ళమీద పడింది. ఆమెను లేవనెత్తుతూ, ''పిచ్చిదానా ! ''అయితే, నాకో ముద్దివ్వు !''

కల్పన ముఖంలో కొన్నివేల జ్యోతులు వెలిగినంత ఆనందం ... చటుక్కున బాబుని దగ్గరికి తీసుకొని, ముఖం నిండా ముద్దులు కురిపించింది. గట్టిగా గుండెలకు హత్తుకొని, ఆనందోద్రేకంతో పరుగులు తీసింది.

కిరణ్ కనుకొలకుల్లో ఆనందాశ్రువులు నిలిచాయి.

ఇటీవల బాబూ ఆర్ట్స్ ''ఇల్లాలు'' చిత్రం కోసం వాహినీ స్టూడియోలో అయ్యప్పస్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా నిర్మించి, శబరిమలై అయ్యప్ప ఇక్కడ వెలిశారా అన్నంత గొప్పగా అయ్యప్ప మందిరాన్ని సృష్టించారు. ''చల్లని నీ దయ చల్లర స్వామీ ... శరణం శరణం అయ్యప్పా'' అంటూ భక్త బృందం పారవశ్యంతో పాడే పాత్రను చిత్రీకరించారు. ''ఎప్పుడూ గుడి ప్రాంగణంలోకి ప్రవేశించని కల్పన — ఆ రోజు ప్రవేశిస్తుంది,'' అని సన్నివేశాన్ని వివరించారు డైరెక్టర్ తాతినేని రామారావు. శ్రీదేవి, రంగనాథ్, సత్యనారాయణ, రమాప్రభ, వెంకన్నబాబు, హరిజన్ రాజ్యలక్ష్మి ముఖ్య తారాగణం. ''నాల్గురోజుల షూటింగ్ ఉంది. ఈ జనవరిలోనే పూర్తయిపోతుంది,'' అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే పూర్ణచంద్రరావు

గొల్లపూడి, చక్రవర్తి, ఆత్రేయ, వేటూరి, కన్నప్ప, జి. వి. సుబ్బారావు, కృష్ణస్వామి, బాలు, సత్యనారాయణ, పుల్లారావు ప్రభృతి సాంకేతిక బృందంతో జి. బాబు నిర్మాత.

కె. వాసు దర్శకత్వంలో హాస్య ప్రధాన చిత్రం


''జనవరి ఫస్టున మొదలెడుతున్నాం,'' అన్నారు కె. వాసు. ఈయన దర్శకత్వంలో పి. వి. సుబ్బారావు సమర్పించే హాస్య ప్రధాన చిత్రంలో చంద్రమోహన్, చిరంజీవి, చలం, గిరిబాబు, ప్రభాకరరెడ్డి, గీత ఇంతవరకు ఎన్నికయ్యారు. సత్యానంద్, మహదేవన్, సి. బాబూరావు, పి. సురేష్ ప్రభృతి సాంకేతిక బృందంతో కిలారు బాబూరావు నిర్మాత.

పల్లె పిలిచింది

నాటక రచయిత, ప్రయోక్త, నటుడు యర్రంనేని చంద్రమౌళి తొలిసారిగా కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహించే శ్రీ విశ్వరంజని ఆర్ట్ పిలిమ్స్ చిత్రానికి డిసెంబర్ 25న నాలుగు పాటలు రికార్డయ్యాయి. జనవరి 3వ వారం నుంచి కృష్ణాజిల్లా తిరువూరు గ్రామంలో ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుందని నిర్మాత ఎస్. వెంకటరెడ్డి తెలిపారు. ఘంటసాల విజయకుమార్ సంగీత దర్శకత్వంలో ఎస్. వి. భుజంగరాయశర్మ, కోవెల్లి శివరామ్ గీతాలు రాశారు.

'హడలిమల్లి'లో కళారాణి





'అగ్నిపూలు'లో జయప్రద

ఓ అమ్మ కథలో ఓ అయ్య కథ!

రాజావరప్రసాదరావు (నూతన్ ప్రసాద్) పేదపిల్ల సౌభాగ్యాన్ని కోరి పెళ్ళి చేసుకున్నాడు. సౌభాగ్యం (శారద) అనుబంధం పెంచుకుంది. జీవితంలో భాగం పంచుకుంది. మూడు రాత్రులూ కలలా, కర్పూరంలా, అగరు పరిమళంలా కరిగి పోయాయి. ఆ మత్తులో కలలు నెమరువేసుకుంటూ ఉండగా — రాజా పిలిచాడు. "రేపు ఆలయానికి వెళ్తున్నాం. నువ్వు చక్కగా ముస్తాబై మాతో రావాలి."

"అలాగేనండి," అంది సౌభాగ్యం — తన భావి జీవితానికి దేవుడి ఆశీస్సులు అవసరమని భావించి. ఇంతలో "అక్కడ చిన్న తమాషా చెయ్యాలి," అని భర్త అనేసరికి "ఏమిటండీ అది?" అంటూ ప్రశ్నార్థకంగా చూసింది.

"పూజారిగారిచ్చిన హారతి కళ్ళకద్దుకొని నువ్వు కళ్ళు తిరిగి పడిపోవాలి."

"నేనెందుకు పడతానండి?" సౌభాగ్యం ఆశ్చర్యంగా చూసింది.

"పడిపోవాలి. పడితీరాలి. పడతావ్!"

"ఇదేం విడ్డూరమండీ? నేను పడను," మారాం చేసే చిన్నపిల్లలా చెప్పింది సౌభాగ్యం.

"అంటే... పెళ్ళయిన మూడో రోజునే భర్త మాట ధిక్కరిస్తావన్నమాట?" రాజా మాటలో కటుత్వం, చూపులో చనువు కనిపిద్దాయి — ఏ జన్మలో చేసిన పుణ్యంవల్లనో ఈ ఇంటి కోడలైంది. కూలి చేసుకునే తను రాణీవాస యోగ్యత పొందింది... రాజాగారి ఆగ్రహం తన కలల కోనేటిలో అలజడి కలిగిస్తుందని భయపడింది సౌభాగ్యం. అందుకే అనకువగా "అబ్బే — లేదండి," అంది.

"నువ్వు కళ్ళు తిరిగి పడిపోతే నేను నిన్ను అందోళనగా లేవనెత్తుతాను. అప్పుడు మనతో మామూలుగా తిరిగిన సౌభాగ్యం రాజావారిచేత సపర్యలు చేయించుకునే భాగ్యానికి నోచుకుందని అందరి కళ్ళూ కుట్టాలి. అది చూసి మేం సంతోషించాలి. తెలిసిందా, పిచ్చిదానా?"

ఆ పిచ్చిదానికి తెలిసిందొక్కటే. తన భర్త తన దైవం! కళ్ళు తిరిగి పడిపోయేలా చేసినా — చంపేసినా, ఎదురాడకూడదు. అందుకే అంగీకరించింది.

తన భార్యకి తను సపర్యలు చెయ్యటం ప్రజలు చూస్తే, ఆమె అంతస్తు పెరిగి, తన స్థాయికి వస్తుందని రాజా వింత అభిప్రాయం.

నూతన్‌ప్రసాద్ ద్విపాత్రాభినయం నిర్వహించే పవన్ ఇంటర్నేషనల్‌వారి "ఓ అమ్మ కథ"ను వసంతసేన్ దర్శకత్వంలో వి. జోషి, సి. తమ్మారెడ్డి, ఎస్. ఆర్. వేజెళ్ళ నిర్మిస్తున్నారు. జానకి, అనుపమ, ప్రసాద్‌బాబు, పి. ఎల్. నారాయణ, వాళ్ళపల్లి, పొట్టిప్రసాద్, సురేష్‌బాబు, టెక్కం సూర్య నారాయణ, కిరణ్‌బాబు ఇతర పాత్రధారులు. వాసం గోపాలకృష్ణ, వసంతసేన్ రాసిన కథకు వాసం సంభాషణలకర్త. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సంగీత దర్శకుడు. జె. సత్యనారాయణ ఛాయ, చంద్ర శిల్పం, కిరణ్‌బాబు నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు. ఫిబ్రవరి రెండవ వారంలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు తెలియజేశారు.


ఎ. ఎన్. ఆర్., దాసరి, రామానాయుడు సమ్మేళనంలో "ప్రేమమందిరం"

శ్రీ సురేష్ ప్రొడక్షన్స్ చిత్రంలో జయప్రద, సూర్యకాంతం, రాజసులోచన, జగ్గయ్య, సత్యనారాయణ, సుమ్మడి, గిరిబాబు, అల్లురామలింగయ్య, కొత్త హీరోయిన్ అంబిక ఇతర పాత్రధారులు. మహదేవన్, ఆత్రేయ, వేటూరి, సెల్వరాజ్, ఎస్. కృష్ణారావు, మార్తాండ్, రాధాకృష్ణ, జనార్దనరావు వగైరా సాంకేతికవర్గం. "ఫిబ్రవరి, మార్చి నెలల్లో 1 నుంచి 10, చివరి షెడ్యూల్ ఏప్రిల్ 1 నుంచి 15 వరకు ఉంటుంది," అన్నారు నిర్మాత డి. రామానాయుడు.

కె. హేమాంబరధరరావు దర్శకత్వంలో

శ్రీ శ్రీమరాజా పిక్చర్స్ బానర్‌లో ఎస్. రాజా నిర్మించే తొలి చిత్రానికి డిసెంబర్ 24న తొలి గీతం ధ్వనిముద్రిక చేయబడింది. చంద్రమోహన్, శ్రీలక్ష్మి నాయికా నాయికలు. సత్యానంద్ సంభాషణలకర్త. సత్యం సంగీత దర్శకుడు. "జనవరి 21 నుంచి షూటింగ్ ఉంటుంది," అన్నారు డైరెక్టర్ కె. హేమాంబరధరరావు.

'అమావాస్య చంద్రుడు'లో నటుడన్ ఎల్. వి. ప్రసాద్, మాధవి



జి. వి. జి.



'తీర్థయాత్ర'లో సత్యేంద్రకుమార్, రూప

విచిత్రమైన ఇంటర్వ్యూ!

''మీరెక్కడ చదువుకున్నారు ?''

''బెంగళూరు కంట్రోల్‌మెంట్‌లో ఒక కాన్వెంట్‌లో చదువుకున్నాను.''

''సినిమా రంగంలో ప్రవేశించకుండా ఉంటే, మీరేం చేసేవారు ?''

''చక్కా బి. ఎ., ఎల్. టి. చదువుకొని, హాయిగా ఏ లేడీ డాక్టర్ అయి ఉండేదాన్ని.''

''ఇరాన్ – ఇరాక్ యుద్ధం గురించి ఏమైనా చెప్పండి ?''

''ఆ పిక్చర్‌లో హీరోయిన్‌గా వెయ్యమని ముందు నన్నే అడిగారు. కాల్‌షీట్లు అడ్జస్ట్ కాక వీల్లేకపోయింది.''

''ఎలిజబెత్ టేలర్ గురించి మీ అభిప్రాయం ?''

''మా బట్టలు కుట్టే టైలర్ వేరే ఉన్నారు.''

''క్రితంసారి బెంగళూరులో ఫిల్మోత్సవ్ చూశారా ?''

''అప్పుడోసారి బెంగళూరుకు ఫ్లయిట్‌లో వెళ్తున్నప్పుడు ఆ పిక్చర్ ఎంతో బాగుంటుందని ఎవరో మాట్లాడుకోవడం విన్నాను. కాని, టైమ్‌లేక చూడలేకపోయాను.''

''మీ అభిమాన హాలీవుడ్ డైరెక్టర్ ఎవరు ?''

''ఆల్‌ఫ్రెడ్ హైజాక్.''

''మీ చలన చిత్ర జీవితంలో మీకు బాధ కలిగించిన విషయమేదైనా ఉంటే, చెప్తారా ?''

''నేను నటించిన ఒక చిత్రం ఈ ఊళ్ళో షుమారు పది థియేటర్లలో రెండు వందల రోజులకు మించి ఇంకా ఆడుతోంది. కాని, ఇంతవరకు నాకు షీల్డు ఇవ్వలేదు.''

''ఏ చిత్రమండీ అది ?''

''పళ్ళపొడి పెళ్ళికూతురు చిత్రం.''

''ఇటీవల మీరు ఉన్నట్టుండి వివాహం చేసుకున్నారట కదా ? మా కెవ్వరికీ ఆహ్వాన పత్రికలు పంపలేదేం ?''

''సారీ – మరిచాను. అంతా హడావిడిగా జరిగిపోయింది లెండి. ఇటుపైన తప్పకుండా గుర్తుంచుకొని, పత్రికల వాళ్ళకే ముందుగా పంపిస్తాను ఇన్విటేషన్లు.''

''ఇక, చివరి ప్రశ్న...మీ అసలు పేరేమిటో తెలుసుకోవచ్చా ?''


''కోటమ్మ ... నా పేరేకాక, నాకు అయిదారు పిక్చర్లలో బుక్కింగ్‌లు వచ్చాక, మా ఇంట్లోని వారందరి పేర్లూ మార్చేశాను.''

''ఎందుకని ?''

''మా నాన్నపేరు పుణ్యకోటి. మా అన్న పేరు ధనుష్కోటి. మా చెల్లెలిపేరు రత్నకోటి. మా అమ్మపేరు నాగకోటి. మా ఇంట్లో అయిదు కోట్లున్నాయని ఇంకమ్ టాక్స్ వాళ్ళు ఎక్కడ అనుమానించి దాడి చేస్తారో అన్న భయంవల్ల అందరి పేర్లూ మార్చేశాను.''



విజయవాడ ఆఫ్టావారు యువతీల హీరోయిన్ కవితని 'స్వీట్‌గర్ల్' అని బిరుదునిచ్చి, సన్మానించారు. బొమ్మలో హీరో చంద్రమోహన్, దాదారావు, వి. వి. వి. సోమేశ్వరరావులున్నారు.



తెలుగు సినీ పత్రికారంగంలో నవోదయానికి నాంది
ప్రచారంలో ప్రథమ స్థానం
వార్తల సేకరణలో ప్రథమ స్థానం
పాఠకుల ఆదరణలో ప్రథమ స్థానం
అదే
సంచలన సినీ వార పత్రిక
చిత్ర సీమ చిత్ర విచిత్ర వార్తలతో
మురిపించే తారల ముచ్చట్లతో
కవ్వించే సెట్సుపై కబుర్లతో
చలన చిత్ర ప్రపంచాన్ని
మీ ముందుంచే
జ్యోతిచిత్ర
అనన్య ప్రచారం కలిగిన తెలుగు సినీ వారపత్రిక
madhav

భోగిమంటలులో
గుండెల్లో గునపాలు !

మహాలక్ష్మమ్మ (అంజలీదేవి) చిక్కు చిక్కుమంటూ ఇంటికి చేరుకుంది. హాల్లో కొడుకు రఘు (కృష్ణ)ను చూడగానే జంకింది.

"అమ్మా, ఎక్కడికెళ్ళొస్తున్నావ్ ?" రఘు అడిగాడు.

"మీ మామయ్య ఇంటికి," అంది మహాలక్ష్మమ్మ.

"అక్కడికి వెళ్ళే అధికారం నీకెవరిచ్చారు ?"

"తమ్ముడింటికి తోబుట్టువు వెళ్ళడానికి ఒకరి అధికారం కావాలా ?"

"వెళ్ళడానికక్కర్లేదు. అభిమానం లేని ఆ తమ్ముడి ఎదుట 'దేహీ' అని కొంగుపట్టి యాచించేందుకు కావాలి. ఆత్మగౌరవం గల నీ కొడుకులందుకు ఒప్పుకోరని నీకు తెలుసు. అక్కసుతో నిండివున్న వాళ్ళ మనసులు మార్చి దక్కించుకోవడం సాధ్యమనే వెళ్ళావా ?"

"పెదబాబూ, శారద నా కోడలు. అది వేరాయి ఇంట్లో అడుగుపెడితే, నా గుండెల్లో గునపాలు గుచ్చినట్టేరా. ఏం చేస్తావో – ఎట్లా చేస్తావో, నువ్వు శారదను దక్కించుకుతీరాలి."

ఇంతలో కోటాయ్ (వల్లం) రొప్పుతూ రోజుతూ వచ్చి, "అబ్బాయిగారూ, అబ్బాయిగారూ ! శారదమ్మగార్ని బయటకు కదలకుండా గదిలోపెట్టి



'లక్ష్మీనారాయణ వైభవం'లో ఒక దృశ్యం

సినిమా

తాళమేశారు, బాబుగారూ ! యెట్టాగో యీ వుత్తరం రాసి మీకిచ్చిరమ్మని పంపింది," అంటూ ఓ ఉత్తరం ఇచ్చాడు.

దాన్ని రఘు చదవసాగాడు. అందులో ఇలా ఉంది : "బావా, సిగ్గువిడిచి ఇట్లా ఉత్తరం వ్రాసిందేమిటా – అనుకుంటావేమో ! వేరే శరణ్యం లేదు. వాళ్ళు ఆ వరహాలికి కట్టబెట్టగలిగేది నా శవాన్నే. సమయం మించిపోకముందే నన్ను దక్కించుకో, బావా !"

రఘు నిశ్చయమైనవదనంగా పరుగుతీశాడు.

విజయనిర్మల చిత్రానువాదం, దర్శకత్వంలో తయారవుతున్న రోహిణీ ఆర్ట్స్ "భోగిమంటలు" చిత్రానికి ఇటీవల మద్రాసులోని ఓ భారీ హోటల్లో కృష్ణ, హెలెన్, జ్యోతిలక్ష్మి ఆడుతూ పాడుతూ పాల్గొన్న "అల్లిబిల్లి అందమంతా" అనే వేటూరి గీతాన్ని చిత్రీకరించారు. "ఓ విరోషిని రక్షించేందుకు ఈ ముగ్గురూ ఇలా నాటకమాడతారన్నమాట... ఏదు పదుల వయసు దాటినా హెలెన్ ఎంత చురుగ్గా డాన్స్ చేస్తోందో చూశారు కదా ?" అన్నారు విజయనిర్మల. కృష్ణ, రతిపై హోగినేకల్ జలపాతంవద్ద మరో పాటను చిత్రీకరించడంతో షూటింగ్ పూర్తిం ముగిసిందని తెలియజేశారు. నిర్మాత టి. ఎస్. కిశోర్. కృష్ణ, రతి, రాజ్యలక్ష్మి, సుధాకర్, గీత, నూతన్‌ప్రసాద్, గుమ్మడి, అల్లురామలింగయ్య, అంజలీదేవి, కాంతారావు, కృష్ణకుమారి, పి.హెచ్. కృష్ణమూర్తి, రాజ్‌బాబు, వల్లం నరసింహారావు, కాకరాల, జగ్గారావు, ప్రభాకర్, రమాప్రభ, మూర్తి, జయమాలిని, హెలెన్, జ్యోతిలక్ష్మి తెరముందు– రమేష్‌నాయుడు, పుష్పాల గోపీకృష్ణ, ఎస్. వి. చౌదరి, ఆదుర్తి హరనాథ్, కొండపనేని రామలింగేశ్వరరావు, తరణి, శేషు తెరవెనుక కృషి చేస్తున్నారు. "జనవరి మొదటి వారంలో పాచ్‌వర్క్ కూడా పూర్తిచేశాం," అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే రచయిత మహారథి. ★

ఆమె పనులు చురుకుగా సాగేయి తన దరఖాస్తు మీద కలకత్తా రమ్మని పిలవగా వెళ్లింది విలియమ్‌ని సాయం తీసుకొని అమెరికన్ కన్సలేట్ కార్యాలయంలో అధికారులను కలుసుకొని తన కాగితాలన్నీ చూపింది. వారడిగిన ప్రశ్నలకి జవాబులిచ్చింది — తనకింకా పెళ్లి కాలేదనే చెప్పింది తనకి అమెరికా పౌరసత్వం (గ్రీన్ కార్డ్) దొరుకుతే, అక్కడ తను రామాన్ని పెళ్లాడినట్టు చూపి, అతడికూడా పౌరసత్వం సులభంగా సంపాదించవచ్చు కన్సలేట్ అధికార్లు తృప్తిపడి ఆమె అప్లికేషన్‌ని స్టేట్స్ పంపేరు. వారి లేబర్ డిపార్ట్‌మెంటు క్లియరెన్సివ్వాలి ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంటూ ఒప్పుకోవాలి .

పాస్‌పోర్ట్‌కి కూడా అప్లయిచేసి, ఆ ఆఫీసులో పూర్తిచేసుకోవలసిన పనుల తరవాత తిరిగి తమ ఊరు వచ్చింది లిల్లీ

* * *

తాను రామం భార్యనన్న సంగతి కాశీపతికీ అతడి కుటుంబానికీ తెలియకపోయినా వారితో పరిచయం పెంచుకొనే ఉద్దేశంతో లిల్లీ వీలుపడి నప్పుడల్లా చంపాని చూసే మిషమీద వారి ఇంటికి వెళ్లడం ఒక పనిగా పెట్టుకుంది శ్రీనివాస్ పెళ్లికి, ఏడాది క్రితం, తను ఇక్కడే ఉండడం తటస్థించింది ప్లీడర్ ప్రకాశరావు, ఊళ్లోని ప్రముఖులందరికీ పంపే ఇన్విటేషన్లతోపాటు, తన పిల్ల మీనాక్షి పుట్టుకకు సాయపడ్డ శాంతమ్మని పిలవడం మరిచిపోలేదు !శాంతమ్మ, లిల్లీని కూడా పెళ్లికి తీసుక వెళ్లినప్పుడు, లిల్లీ హిందూ సాంప్రదాయం ప్రకారం బొట్టూ, కాటుకా పెట్టుకొని, జరీ అంచు కంచిపట్టు చీర కట్టుకొని, మెడలో ఒంటిపేట గొలుసు, చేతులకి బంగారు గాజులు, గాజు గాజులతో వెళ్లినపుడు, పెళ్లి పందిరిలో వెయ్యివాట్ల బల్బులా మెరిసిపోయింది ! తను పట్టుక వెళ్లిన బహుమతి చదివించేసి, తిరిగి వచ్చేసేక పెళ్లి పందిరి చిన్నబోయింది పెళ్లి గురించి వివరంగా రామానికి రాసినపుడు రామం జవాబు నవ్వు తెప్పించింది ! "వదిన గారిని శ్రీను గుర్తు పట్టలేదన్నమాట ! నీకు జరగవలసిన మర్యాదలూ, దొరకవలసిన చీరలూ వగైరాలూ దొరక్కపోవడం విచారకరమే ! ఇవన్నీ తరవాత అసలు వడ్డీలతో వసూలు చెయ్యవచ్చు !"

ఆ తరవాత ఎం డీ చెయ్యడానికి శ్రీనివాస్ మద్రాసు కాలేజీలో చేరడం, మీనాక్షి కూడా విశాఖపట్నం వెళ్లిపోవడం గురించి,- అప్పుడప్పుడు అమ్మ రాసిన ఉత్తరాల వల్ల తెలియగా, ట్రెయినీ నర్స్‌గా, డాక్టర్ శ్రీనివాస్‌ని చూసింది.

"హల్లో ! లిల్లీ ! హౌ ఈజ్ లైఫ్ !" చిరునవ్వుతో అడిగేడు

"ఫైన్ శ్రీనూ . మీరు ఎక్కడుంటున్నారు ?"

"మహారాణీపేటలో—మీనాక్షి ఉంటున్నారు— వారి ఇంట్లో ! వీలుచూసుక ఒకసారి రాకూడదూ ?" మాటవరస కన్నాడు ..

"తప్పకుండా వస్తాను ! ఇంటి నంబరు చెప్పండి !"

శ్రీను ఆ ఇంటి నంబరు చెప్పేడు . కాని

స్పందన

[23 వ పేజీ తరువాయి]

మనసులో కాస్త బెరుకుగానే ఉంది లిల్లీకి — మీనాక్షి తనకి కాలేజీలో ఒక ఏడాది జూనియర్ — పరిచయం బాగా ఉంది — కాని మీనాక్షిలో స్వార్థం పాలు ఎక్కువ ఏ సంగతైనా తన మంచి దృష్ట్యా చూస్తుంది శ్రీను తనని ఇంటికి ఆహ్వానించడం అనావసరమైన అనుమానాలకీ, మనస్పర్థలకీ దారి తియ్యదు కద ? శ్రీను డాక్టర్‌గానూ, తను నర్స్‌గానూ ఒకే హాస్పిటల్‌లో ఉండడం శ్రీను తన పరిచయం పెంచుకోడం ఆమె ఇష్టపడక పోవచ్చు.

నెల్లాళ్ల వరకూ వెళ్లకపోగానే ఓనాడు శ్రీను కనిపించి, "ఏం లిల్లీ ? మా ఇంటికి దారి తెలీలేద ? మీనాక్షి, నువ్వెప్పుడొస్తావా అని ఎదురుచూస్తూంది! దానికిక్కడ పరిచయస్తులెవరూ లేరింకా !"

కమ్మని కవిత్వం

వెన్నెల
కన్నుల నిండా
పండినా
కడుపు
కమ్మని భోజనంతో
నిండినా
కవిని
ఏర్‌కన్డిషన్‌డు
గదిలో
బంధించినా
డబ్బును
జేబుల్లో
నింపినా
కావాలంటే
కమ్మని
కవిత్వం రాదు
అది దానంతట
అదే రావాలి !

చివుకుల రామేశ్వర్

"ఈ ఆదివారం వస్తానండి !"

"అయితే ఒక పని చెయ్యి! లంచ్‌కి ఉండిపో!"

"సరే " శ్రీను ఇంత ఫార్వర్డా, లేక ఇది శ్రీమతిగారి ఆర్డరా ?

ఇది మీనాక్షి వేసిన ఆర్డరేనని, ఆదివారం ఉదయం శ్రీను ఇంటికి వెళ్లేసరికి లిల్లీకి తెలిసింది. గేటు చప్పుడు అవగానే, వీధిగదిలో కూర్చున్న మీనాక్షి చిరునవ్వుతో గబగబా వచ్చి లిల్లీ చెయ్యి అందుకొని, "హాయ్ ! లిల్లీ ! ఏమిటమ్మా ఊళ్లో ఉండి మొహం చాటు చేసేసున్నావ్ ? నీ ఫ్రెండ్స్‌నే మరిచిపోయేంత సెల్ఫిష్ పెర్సన్‌వయిపోయేవా ? కాలం గడవక బోర్‌కొట్టి చస్తున్నాను ! అతని కిరవైనాలుగ్గంటలూ హాస్పిటలూ చదువూ తప్ప, మరో గొడవలేదు! నువ్వు వస్తావని మూడువారాలై ఎదురు చూస్తున్నా ! నా పెళ్లికి వచ్చికూడా భోజనం చెయ్యకుండా వెళ్లిపోయేవ్ ! నిన్ను లంచ్‌కి మరిచిపోకుండా పిలవమని రెండువారాలై అతన్ని పోరగా ఎప్పుడూ నువ్వు కనిపించడం లేదనడమే ! ఏమయితేనేం ! నువ్వొచ్చేవ్ ! ఐ ఏమ్ సో హేపీ !"

ఏకబిగిని మాట్లాడేస్తూ లోనికి తీసుక వెళ్లింది మీనాక్షి !

మీనాక్షి చిన్నాన్నగారి ఇల్లు పెద్దదే ప్రకాశరావులానే అతనూ లాయరు. ప్రాక్టీసు బాగా ఉంది అతనికి ఇద్దరే పిల్లలు వాసు కాలేజీలో అడుగు పెట్టేడు ఈ ఏడే, ఆర్ట్స్‌లో అమ్మాయి పదోక్లాసులో ఉంది పేరు పద్మజ

తము ఉన్న భాగానికి అద్దె అవసరం లేదుకాని, వంటా వార్పూ వేరే పెట్టుకున్నారు, చిన్నాన్న వద్దంటున్నా వీధి మొగలోకి పక్కగా ఉన్న గది డ్రాయింగ్ రూము — లోపల ఉన్నగది పడకగది ఒక భాగం, డైనింగ్ రూమ్‌గా ఒక భాగం ఒక చిన్నగది వంట యిల్లు ఈ భాగాన్ని ఇదివరకు అతిథి గృహంగా కేటాయించి, పూర్తిగా ఫర్నిష్ చేసి ఉంచడం వల్ల, వేరేగా ఏమీ కొనుక్కోనవసరం లేక పోయింది మామగారు నెలనెలా శ్రీను చదువుకే కాక, ఈ సంసారం ఖర్చుకి కూడా డబ్బు పంపుతున్నాడు — ఈ డబ్బంతా, ఏమీ బకాయి ఉంచకుండా తన ఆర్జనలోంచి తీర్చేస్తానని శ్రీను మామగారికి హామీ ఇచ్చేడు, అతడు అటువంటి హామీ కోరకపోయినా !

లిల్లీ, మీనాక్షీ చెప్పుకొనే కబుర్లతో శ్రీను కొంతవరకూ చేరేడు — కొంతసేపు కూర్చొని, మెడికల్ కాలేజీలోని తన గదికి పోయేడు స్టడీ చేసుకోవాలంటూ — ఒంటిగంటకి తిరిగి వచ్చేడు —

"రామం ఏమన్నా నీకు ఉత్తరాలు రాసేడా లిల్లీ ?" ఏదో రహస్యం ఛేదించ పూనుకున్నట్టు అడిగింది మీనాక్షి —

లిల్లీ చిరునవ్వు నవ్వింది — "రాసేడు "

"హమ్మ దొంగా ! ఏం రాసేడేమిటి ?" చిన్న గొంతుతో అడిగింది

"ఏవో అమెరికా సంగతులు . "

"నా దగ్గర దాస్తున్నావ్ !"

"దాచడానికేముంది మీనా ?"

కొద్దిసేపు ఊరుకుంది మీనాక్షి తరవాత గొంతులోకి ఎంతో సిన్సియారిటీ తీసుక వచ్చి అడిగింది "మీ ఇద్దరి గురించీ ఎన్నో పుకార్లుండేవి !"

"తెలుసు "

"మీ ఇద్దరూ ప్రేమించుకోలేదా?" మీనాక్షి వేసిన ఆ ప్రశ్నకి లిల్లీ గలగలా నవ్వింది మీనాక్షి విస్తుపోయింది —

"అలా అనే అందరూ అనుకుంటున్నారా ?" లిల్లీ అడిగింది

"నాకు సిన్సియర్‌గా చెప్పు లిల్లీ ! నీ మనసుకి తెలీదా ?"

"తెలుసు మీనా ! ఎందుకు తెలీదు ?"

"మరి ? నీ మనసుకి తెలిసిందేదో నాకూ చెప్పు !"

"మేం ఇద్దరం మంచి మిత్రులం !" లిల్లీ మళ్లించింది —

"అంటే మీ ఇద్దరిమధ్యా ప్రేమలేదంటావా?"

"సర్వ జీవులనీ మనం ప్రేమించాలని ఏసు ప్రభువు ఆదేశం ... !"

"రామం పెళ్లి మరెవరితోనన్నా జరిగితే నువ్వు ఆనందిస్తావా ?"

"ఎందు కానందించను ?"

"నీ వాడనుకున్న మనిషి నీకు దక్కకుండా పోయినప్పుడు బాధ వెయ్యదా ?"

"ఎవరూ ఎవరికీ స్వంతదారు కారు !"

"సరి సరి ! వేదాంత ధోరణి వంటపట్టి నట్టుంది !" మీనాక్షి అంది, రామం బహుశా ఈమెను కాదని వెళ్ళిపోయేడన్న నిర్ణయానికి వచ్చి–

ఇద్దరూ కలిసి వంట చేసేరు. ఒంటిగంటకి శ్రీను వచ్చినప్పుడు సరదాగా కబుర్లాడుకుంటూ భోజనం చేసేరు – ఆ తరవాత ఒకటి రెండుసార్లు మీనాక్షి ఇంటికి వెళ్లింది కాని రామం సంగతి ప్రస్తావనకి రాలేదు.

* * *

తను అమెరికా వెళ్తున్న సంగతి రహస్యంగా ఉంచిన లిల్లీ, వీసా వచ్చి, తను వెళ్ళే రోజు నిర్ణయించబడ్డాక ఆ సంగతి మరి దాచలేదు. అక్టోబరు, పదహారున ఫ్లయిటు మద్రాస్ నించి – న్యూయార్క్ ఎయిర్ పోర్ట్‌లో దిగాక డొమెస్టిక్ ఫ్లయిట్‌లో కేలిఫోర్నియాలోని లాస్ ఏంజిలెస్‌కి. న్యూయార్క్‌లో లిల్లీని రిసీవ్ చేసుకొని రెండవ ఫ్లయిట్‌లో కూర్చోపెట్టేందుకు రామం న్యూయార్క్‌లో సెటిలయిన చంద్రారెడ్డిగారి సహాయం కోరేడు – ఆయన తన ప్రొఫెసర్ రామచంద్రారెడ్డిగారి తమ్ముడు – న్యూయార్క్‌లో ఒక హాస్పిటల్‌లో సర్జన్‌గా ఉంటున్నాడు – రామం వచ్చినప్పుడూ ఆయనే రిసీవ్ చేసుకొని, రెండు రోజులు తన ఇంట ఉంచుకొని, న్యూయార్కంతా తిప్పి చూపించి, లాస్ ఏంజిలెస్ పంపే ఏర్పాట్లు చేసేరు.

లాస్ ఏంజిలెస్ చేరుకున్నాక ఆమె పని చెయ్యవలసిన హాస్పిటల్ కేంపస్‌లో నర్సెస్ క్వార్టర్స్‌లో ఒక గది బసగా ఆమెకు ఏర్పాటయింది. కాగితాలలో ఆమె ఇంకా మిస్‌గానే చూసబడుతోంది కాబట్టి, ఇద్దరూ కొంతకాలం వేరేగా ఉండాలి. అయితే వారిద్దరూ వేరేగా ఉన్న, ప్రేమికుల్లా తిరగడానికీ, శారీరక సంబంధం కలిగి ఉండానికీ అమెరికాలో సామాజికంగా ఎటువంటి ఆటంకాలూ లేవు కాబట్టి, విరహం అనుభవించవలసిన అవసరం లేదు-- అక్కడికి చేరుకున్న ఆరునెలల తరవాత నలుగురి స్నేహితులని పిలిచి వారిముందు దండలు మార్చుకొని ఒకరి నొకరు హిందూ మతం ప్రకారం పెళ్లి చేసుకున్నట్టు ప్రకటించుకోడం, అవసరం పడితే రిజిస్ట్రార్ ఆఫీసులో అక్కడి పద్ధతి ప్రకారం పెళ్లి చేసుకోడం జరుగుతుంది.

ఒకనాడు సాయంత్రం కాశీపతి ఇంటికి వెళ్లింది లిల్లీ – తను ఊరికే కూర్చొని ఆడపిల్ల ఆర్జనమీద బతుకుతున్నాడన్న అపవాదు ఉండకుండా, కాశీపతి 'జ్యోతిష్య నిలయం' అన్న చిన్నబోర్డు ఇంటికి వ్రేలాడ కట్టేడు – జాతక చక్రాలు వెయ్యడం, పెళ్లి జాతకాలు సరిపోతున్నాయోలేదో చూడడం, పెళ్లి ముహూర్తాలు పెట్టడం, దశాంతర్దశలు కట్టి ముందుకేం జరుగుతుందో చెప్పడం మొదలైన పనులకి తృణమో పణమో డబ్బు పుచ్చుకోడం చేద్దామన్న ఉద్దేశం – కాని ఎప్పుడూ కాశీపతివల్ల ఊరికే జాతకాలు చెప్పించుకుందుకి అలవాటుపడ్డ ఆ ఊరివాళ్ళు, ఇప్పుడూ అదే పని చేస్తున్నారు – కాశీపతికి మొహమాటం ఎక్కువ... నోరు విడిచి డబ్బు అడగలేదు ... అందువల్ల, బోర్డు కట్టినా వచ్చేది అతి తక్కువ !

లిల్లీ వచ్చేసరికి అప్పుడే ఉచితంగా సలహా పొందిన ఇద్దరు పెళ్లి పార్టీవాళ్ళని వదిలించుకున్న కాశీపతి... "రా అమ్మా రా! ఈమధ్య రావడమే మానీసేవు ? అమెరికా వెళ్తున్నట్టు విన్నాను !" అంటూ ప్రశ్నతో ఆహ్వానించేడు –

లిల్లీ లోనికి వచ్చి చాపమీద కూచుంది – అమ్మలూ (కాశీపతి భార్య) చంపా కూడా లోనుండి వచ్చేరు – ఆమెతోపాటు చాపమీద కూర్చున్నారు –

"రామం ఉత్తరం రాసేడు... నువ్వక్కడికి వెళ్తున్నట్టు వాడికీ తెలిసినట్టుంది – నీద్వారా రెండు జతల బాటా జోళ్ళు పంపించమన్నాడు – అక్కడ జోళ్ళు చాలా ప్రియంట !" కాశీపతి చెప్పేడు – రామం ఆ ఉత్తరంతోపాటు నూరు డాలర్లకి చెక్కు పంపేడు మొట్టమొదటిసారిగా – ఇక్కడి బ్యాంక్‌లో తెలిసినవాళ్ళుండడంవల్ల ఆ చెక్కుకి వెంటనే డబ్బు దొరికే ఏర్పాటు జరిగింది – తర్వాత ఆ చెక్కుకి డబ్బు అమెరికానించి రాకపోతే వెంటనే కాశీపతి ఆ డబ్బుని కట్టేయాలి బ్యాంక్‌కి – అదీ షరతు – రెండు జతల జోళ్ళకీ వంద పోతే ఐదు వందలు మిగిలేయి. చంపా తెచ్చే మూడు వందల్లోనూ వంద బట్టలకనీ, తదితర అవసరాలకీ పోగా రెండొందలిస్తోంది. అందులో యాభై చంపా పేర బ్యాంక్‌లో వెయ్యడం జరుగుతోంది. నూటయాభైతో ఇల్లు ఎలా గడుస్తుంది? చిల్లరకొట్టువాడికి అప్పు పెట్టడం తప్పడంలేదు – పాలవాడికి బాకీ తప్పడంలేదు – ఈ మిగిలిన ఐదు వందలతోనూ ఆ బాకీలన్నీ తీర్చగా చేతిలో రెండొందలు మిగిలింది –

"నేనక్కడికి వెళ్తున్నట్టు రామంకి నేనే రాసేనండీ – కొత్త జాగా–పై దేశం–తెలిసినవారి సాయం లేకపోతే కష్టమండి!" లిల్లీ నమ్రతతోఅంది.

"ఔనమ్మా... ఔను ! కాని నువ్వంత దూరం ఎందుకమ్మా వెళ్లడం – ఈ ఊళ్లోనే హాస్పిటల్‌లో నిక్షేపంలా నౌఖరీ చేసుకోవచ్చు కదా ?" అమ్మలడిగింది – ఆమెని అనుమానం పీకులోంది – మగాడు వెళ్లినా అర్థముంది... పెళ్లికాని ఆడపిల్ల వెళ్లడంలో అర్థమేమిటి ? వెళ్తున్నది, వెళ్లీ వెళ్లీ రామం ఉన్న ఊరే వెళ్లడంలో అంతర్యం ఏమిటి ? వీళ్లిద్దరి మధ్యా ఉత్తరాలు నడుస్తున్నాయన్నమాట ! లిల్లీ ఈ ప్రశ్నలకి జవాబులు తయారుగాఉంచుకుంది.

"ఇక్కడిచ్చే జీతం ఏపాటండీ ? ఇక్కడ డాక్టర్‌గా మంచి ప్రాక్టీసున్నా ఆర్జించలేనిది అక్కడ నర్సుగా ఆర్జించవచ్చు ! అంతేకాక అక్కడి జీవన స్థాయికీ ఇక్కడి జీవన స్థాయికీ ఎంతో తేడా ! అమ్మని కూడా అక్కడికి తీసుకపోతాను !"

"పెళ్లి చేసుకోవా లిల్లీ ?" అమ్మలడిగింది కుండ బద్దలు కొట్టినట్టు –

ఆ ప్రశ్న వస్తుందని ఆశించని లిల్లీ గతుక్కుమంది – సిగ్గుపడి తల వంచుకొని ... "పెళ్లికేం తొందరొచ్చిందండి ... ?" అని తిరిగి అడిగింది –

"ఆడపిల్లకి పెళ్ళే కదా ముఖ్యం తల్లీ ! ఇల్లూ సంసారం ముఖ్యం !"

కాశీపతి అడ్డుపడి ... "నువ్వింకా నీ పాత కాలంలోనే ఉన్నావు అమ్మలూ ! ఈనాటి అమ్మాయిలు ముందు తమ కాళ్లమీద తాము నిలబడ దలచుకున్నారు – నీలా వంటిల్లు పట్టుక వేలాడతారనుకుంటున్నావా ? తరవాతే పెళ్లి !"

ఇలా కొంతసేపు మాటా మంతీ అయ్యేక లిల్లీ వచ్చేసింది--చంపా లిల్లీకి సాయంగా వీధి కొసవరకూ వెళ్లింది. "మీ అన్నయ్య కేమన్నా చెప్పాలాచంపా?"

"ఏముంది చెప్పడానికి లిల్లీ ? వీలుంటే నెల నెలా ఓ పాతిక డాలర్లన్నా పంపమను !" నాన్న ఆరోగ్యం దిగజారుతోంది, దిగులు వల్ల, ఆర్థిక ఇబ్బందుల వల్లా – తన పెళ్లి గురించి బెంగ.

"అలాగే చంపా ! తప్పక చెప్తాను !" లిల్లీ, చంపా చెయ్యి చేతిలోకి తీసుకుంది ...

వీధి మొగలో ఇద్దరూ ఆగేరు ... చంపా ఎన్నాళ్ళనుంచో అడగాలనుకుంటున్న ప్రశ్న అడిగింది ... లిల్లీ వచ్చే వారం వెళ్లిపోతుంది ఎలాగూనూ – "ఓ ప్రశ్నకి జవాబియ్యి లిల్లీ ! నువ్వూ రామం పెళ్లి చేసుకుంటారా ?" లిల్లీ కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగింది చంపా.

లిల్లీ ఈ ప్రశ్నకి విచలితురాలయింది. తడబడింది. చంపా కళ్లలోకి నిస్సహాయంగా చూసి, తల దించుకొని అంది చిన్న గొంతుతో ... "అంత దూరం ఒంటరిగా ఆడదాన్ని, రామం కోసం కాకపోతే మరెందుకు వెళ్తాను చంపా !? ఆడది ఒక్కరికే మనసివ్వగలదు ! ఈ సంగతి మనిద్దరి మధ్యా ... ఉండనీ !"

"విష్‌యూ ఆల్ ది బెస్ట్ లిల్లీ !" లిల్లీ రెండు చేతులూ తన చేతుల్లోకి తీసుకుంది చంపా... "మమ్మల్ని మరిచి పోకు !" అంటూ కన్నీరు పెట్టుకుంది –

"ఎప్పుడూ మరిచిపోను చంపా! మీ కుటుంబం నించి రామాన్ని విడదీసే ఉద్దేశం నాకెప్పుడూ లేదు ! నన్నే మీరు స్వీకరించగలగాలి !"

"అందుకు నువ్వూ అన్నయ్యా అంతదూరం వెళ్లిపోవాలా లిల్లీ ?"

"తప్పదు కదా చంపా ? అమ్మా నాన్నలకి అట్టే కష్టం కలగడం సహించలేరు మీ అన్నగారు– దూరం కష్టాన్ని దూరం చేస్తుంది కదా ?"

ఇద్దరూ విడిపోయేరు బరువైన మనసులతో – చంపా మనసులో ఏదో దిగులు ! ఎవరి బాగు వారు చూసుకుంటున్నారు – అమ్మా, నాన్నా, చెల్లీ వీరు ముఖ్యం కాదు రామంకీ, శ్రీనుకీ... అమ్మా నాన్నలకి ఆఖరికి ఆడపిల్లయిన తనమీద ఆధార పడవల్సివచ్చిందా ? ఎంత దుస్థితి !

పది రోజుల తరవాత లిల్లీ లాసేంజిలెస్ విమానాశ్రయంలో దిగినప్పుడు, రామం పరవళ్లు తొక్కే ఆనందంతో ఆమెను పొదవి పట్టుకున్నప్పుడు, వారిరువురికీ ప్రపంచంలో మరే సంగతీ, వ్యక్తీ గుర్తుకురాలేదు తమ ఉనికి తప్ప !

(ఇంకా ఉంది)

మీ చర్మానికి ప్రకృతిసహజమైన సౌందర్యం



ప్రభుత్వ సంస్థ యొక్క ఒక విశిష్టమైన తయారీ

వేప్

టాయ్‌లెట్ సోప్

వేప్ అంతర్గతంగా వెమ్మను కలిగిన సబ్బు. మీ చర్మం ఎండి బీటలువారకుండాను, ముడతలు పడకుండాను సంరక్షించి, అభ్యంగస్నానంవల్ల కలిగే సకల ప్రయోజనాలను సమకూర్చగలదు. దీని సువాసనలీనే పరిమళం మిమ్మావహించుతూ, చర్మాన్ని పరిశుభ్రపరచే దీని గుణం, ప్రకృతిసహజమైన కళ, కాంతులతో, రూప, సౌందర్యాలు వుట్టిపడేటట్టుగా మీకు తగిన సంరక్షణను సమకూర్చగలదు.


కేరళ సోప్స్ & ఆయిల్స్ లిడ్.,
కాలికట్.


మీ చర్మానికి అవశ్యమయ్యే ప్రకృతిసహజమైన సంరక్షణకు- **వేప్**

FDS KSO 3383A TEL

(గత సంచిక తరువాయి)







[ఇంకా ఉంది]

హార్లిక్స్
మీకు ఎక్కువగా అవసరమయినప్పుడు శక్తినిచ్చే కీలకపోషక పదార్థం.







గర్భవతిగా ఉన్న కాలంలో

గర్భిణీ స్త్రీకి మంచి సమతూకంలో ఉండి, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం అవసరం. అందువల్లనే గర్భిణీగా ఉన్నప్పుడు హార్లిక్స్ ఆదర్శప్రాయమయిన ఆహారం. ఇది తల్లికీ, పిల్లకీ కూడా శరీర నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, కార్బోహైడ్రేట్లు సరిఅయిన సమతూకంలో సమకూరుస్తుంది. రాత్రిళ్ళు సేవించిన మలబద్ధకం ఉండదు. ఉదయమే నిస్సత్తువగా ఉండటం పోతుంది.

అస్వస్థత / అస్వస్థనుంచి కోలుకునే కాలంలో

జబ్బు చేసినప్పుడు మీ శరీరం ఎంతో విలువయిన మాంసకృత్తులు, పోషక పదార్థాలు కోల్పోతుంది. దీనివల్ల నిస్సత్తువ ఏర్పడుతుంది. ఈ నష్టాలని భర్తీ చేసేందుకు హార్లిక్స్ తేలిగ్గా జీర్ణమయ్యే రూపంలో శరీర కణాల నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు ఖనిజాలు సమకూరుస్తుంది దీనివల్ల మీరు త్వరగా కోలుకొంటారు. మళ్ళీ జబ్బు పడకుండా తట్టుకునే శక్తి ఏర్పడుతుంది.

ప్రపంచమంతటా డాక్టర్లు సిఫార్సు చేశారు
హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

Hx-4569 Tel 1

హైదరాబాద్ నోట్‌బుక్

తెలుగు నాటకరంగం శతజయంతి :

ప్రపంచంలో ప్రతిదీ సాపేక్షందేనని పూర్తిగా బాగాలేదు అనలేము. ఇది సమగ్రమనీ అనలేము. సమగ్రం, సంపూర్ణం అనేవి అభివృద్ధికి పురోగతులు. నేను ప్రతిదానినీ ఈవిధంగానే చూస్తాను. ఈ అనంత విశ్వంలో ఏదీ సమగ్రం కాదు. ఈ దృష్టితో చూచినప్పుడు డిసెంబర్ రెండు మూడు వారాలలో రాజధానిలో జరిగిన తెలుగు నాటక రంగ శత జయంతి, బళ్ళారి రాఘవ శతజయంతి విజయవంతమయ్యాయనే చెప్పాలి. రాఘవ శత జయంతి నాడు శ్రీ మండలి కృష్ణారావు చొరవతో రాఘవ స్మారక నాటక కళా కేంద్రం నెలకొనడం, అక్కడికక్కడే దాదాపు పదివేల రూపాయల విరాళం చేకూరడం ప్రశంసించదగిన అంశాలు. 13, 14 తేదీలలో జరిగిన గోష్ఠులలో అన్ని రాష్ట్రాల వారు పాల్గొనేటట్లు చేసి ఉంటే బాగుండేదనిపించింది. ఇరుగు పొరుగు రాష్ట్రాలనాటకాలు, నాటి ప్రదర్శనాలు జనాన్ని ఆకర్షించడం, రచయితలు కూడ ధైర్యంగా రచనలు సాగించడం చూస్తున్నప్పుడు మనలోని లోపాలు తెలుసుకొనడానికి ఇతరరాష్ట్ర నాటక రంగ నిపుణుల సలహాలు పనికి వస్తాయి. ఆ మధ్య శ్రీ సోమంచి యజ్ఞన్నశాస్త్రి నాటకం 'మనిషి నాతిపోడితే' ను దూరదర్శన్‌లో చూచినప్పుడు, అలాటి వ్యంగ్య రచనలు పుంఖాను పుంఖంగా వస్తే ఎంత బాగుండును అనిపించింది. మనకు హాస్యం తక్కువ, కన్నడ, మహారాష్ట్ర, తమిళులకు ఎక్కువ. దీనికి కారణం పరిశ్రమలు పెరగడం, పారిశ్రామిక సంస్కృతి పెరగడమున్నూ. మనమింకా కన్యాశుల్కం, వర విక్రయాలు దాటి పోలేదు. అవి ఎంత సాహిత్య నాటకాలయినా ప్రదర్శనలో అవి మునుపు అంతగా జనాన్ని ఆకర్షించక పోవడానికి కారణం ఏమిటి? పట్నీ బాపన బోరుడా? అని బాహాటంగానే విమర్శపాలు కావడానికి కారణం ఏమిటి? దేనినయినా చప్పే వరకు బాదరాదుగదా? ఇంత ఇదిలోను చివరి నాటి సురభి నాట్యమండలి వారు మాయాబజారు, ఏమి సౌకర్యాలూ లేని త్యాగరాజ గాన సభతో రక్తి కట్టింది. దీనికి కారణం దృశ్యాల మార్పు కనురెప్పపాటులో జరగడం, అసమానమయిన ప్రెసిషన్, దర్శకత్వంలోని సమర్థత, పాత వస్తువు రక్తికట్టదని, నూతన సమస్యలు ఆకర్షిస్తాయని, సహజత అత్యవసరమని, ఏదో సందేశం ఉండాలనిభావించడం పొరపాటు. వీటన్నిటిని మించి, సహృదయుని హృదయతంత్రులు మీటేది ఒకటుంది అది ప్రదర్శన చాతురి. అది కరువైతే కాళిదాసు వచ్చినా, కాయలేడు. మన ఇటీవలి నాటకాలలో సహజత మరీ ఎక్కువయిపోయి, పట్నీ న్యూస్ రీల్స్‌గా తయారయినాయి నాటకాలు. సరే. ఏది ఏమయినా శత జయంతులు నిర్వహించి సామాన్య జనాన్ని రంజింప చేసి, ఆలోచింపగల వారిని ఆలోచనాపరులను చేసిన రాష్ట్ర సంగీత నాటక అకాడమీ నిర్వాహకులు శ్రీయుతులు గోపాలస్వామి, సుబ్బారావు, కృష్ణంరాజు మున్నగువారిని, ఏర్పాట్లను క్రమ శిక్షణతో, ఓర్పుతో చేసిన అకాడమీ ఉద్యోగులు శ్రీయుతులు ఆర్. వీరభద్రరావు, ఎం. జగన్నాథరావు, డి.పండరి, పి వి ఎస్ సత్యనారాయణ మూర్తి, కె. ఆదినారాయణమూర్తి మున్నగువారిని నాటక సంఘాలను, నటులను అభినందిస్తున్నాను.

రెండు కళా ప్రదర్శనాలు :

డిసెంబరు మూడునాలుగు వారాలలో కళాభవన్‌లో జరిగిన రెండు కళా ప్రదర్శనలు రెండు విశిష్ట రీతులకు ప్రతీకలుగా నిలిచాయి. మొదటిది— కాస్మిక్ స్పెక్ట్రం పెయింటింగ్స్ [విశ్వకాంతి పుంజచిత్రావళి], కళాకారులు శ్రీ ఉర్బి, బాపట్లలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కళాకారుడు. మద్రాసు ప్రభుత్వం సాంకేతిక విద్యాపరి రక్షణలో ఉత్తీర్ణుడు. భావన ప్రక్రియ [వాష్ పెయింటింగ్]లో ప్రత్యేక పరిశోధన చేసినవాడు. ఈ ప్రదర్శనంలో 50 చిత్రాలున్నాయి. ఆయన వాటిలో రంగులతో విశ్వంలోని వివిధ గ్రహాల స్వరూప స్వభావాలను వూహించి త్రియాయతన రీతిలో చిత్రించారు. సుప్రసిద్ధ కళా విమర్శకులు శ్రీ సంజీవ దేవ్ అన్నట్లు "ఈచిత్రావళి ఇటీవలివరకు మానవ జాతికి తెలియని విశ్వ రహస్యాలను అరయడానికి ఉర్బి జరిపిన సర్జన, విమర్శనాత్మక కృషి ఫలితం". రెండవది శ్రీ కొండేపర్తి శ్రీధర్ ప్రదర్శనం. ఈయన 21 సంవత్సరాల నవ యువకుడు. చలన చిత్ర కళా దర్శకులలో వయసులో చిన్నవాడు. కుక్క చిత్రం దర్శకుడు. ఈయన 20 చిత్రాలు ప్రదర్శించారు. జీవితంలో తృతీయ పురుషార్థం బలమైంది [వయసో, వలపో కాదో అన్నారుగదా పెద్దలు!] అదే జీవితంలో అన్నిటినీ నిర్ణయిస్తుంది. స్త్రీ పురుషులలో ఇద్దరూ తమ ఆధిక్యం కోసం పెనుగులాడతారు. ఇది అనంత సమస్య అనేది ఈ యువ కళాకారుని సిద్ధాంతం. కనుక చిత్రాలన్నీ సెక్స్ స్ట్రగుల్ వస్తువుగాగలవే. జయాపజయాలు, బహు భంగులుగా, బహు భంగిమలతో చిత్రితాలు.

ఇండియన్ రినయజాన్స్ సంస్థ :

అన్ని రంగాలలోను భారత పునరుత్థానాన్ని ప్రోత్సహించి, దేశసమైక్యాన్ని దృఢపరచి, సాంస్కృతిక, సాంఘిక, నైతిక మూల్యాలను పునరుజ్జీవింప చేసి, స్వాతంత్ర్య సమర చరిత్ర ప్రధానంగా వివిధ విషయజ్ఞానాన్ని ప్రజలకు కలిగించి, గ్రామీణాభివృద్ధి ప్రధానంగా దేశాభ్యుదయానికి ప్రణాళికలు సిద్ధపరచి, గ్రంథాలయోద్యమాన్ని కొనసాగించి, ఉత్తమ ప్రజా సేవకులను సిద్ధ పరచడానికి శిక్షణ కేంద్రాలువృద్ధి పరచి వివిధ రంగాలలో గొప్ప వారికి బహుమతులు, పురస్కారాలు ఇచ్చే లక్ష్యంతో ఏర్పడినది ఈ సంస్థ. దీని కార్యాలయం సుల్తాన్ బజారులోని గాంధి జ్ఞాన మందిరం. దీని నిర్వాహకులు శ్రీయుతులు కోదాటి నారాయణరావు [అధ్యక్షుడు], శ్రీ దేవగుప్తాపు విశ్వేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి), ఎస్. వి రావు, మామిడిపూడి ఆనంధం, వి కే. రాఘవాచార్యులు మున్నగు వారు. ఈసంస్థ తన లక్ష్యాలను సాధించగలదనే ఆశిద్దాం.

— తిరుమల రామచంద్ర




ఇటీవల విజయవాడలో జరిగిన జిల్లా కార్టూనిస్ట్‌ల పోటీలో, బహుమతులు గెల్చుకున్నవారికి ప్రముఖ కార్టూనిస్టు, పబ్లిసిటీ ఆర్టిస్టు శ్రీ 'గీతా' సుబ్బారావు ముఖ్య అతిథిగా వచ్చి బహుమతులు అందజేసినప్పుడు తీసిన చిత్రం. శ్రీయుతులు (ఎడమనుంచి) ఎవిఎస్ఆర్ విద్యా, 'గీతా' కె. రాజన్, 'మోహన్', సురేష్, శేఖర్, రమణ, సర్వన్, హరిప్రసాద్, ప్రసాద్, నజీం, వేణు, 'శివ'లను చూడవచ్చును.





విసిల్ వాడండి

నోరువిప్పి కులాసాగా నవ్వండి



నోరు విప్పి కులాసాగా నవ్వడానికి రెండు ఉండాలి మెరిసే తెల్లటి పళ్ళూ, తాజాదనం చిందించే సువాసనగల శ్వాసాను.... ఈ రెండూ మీ వశమవుతాయి మీరుగనక వి పళ్ళ పొడిని క్రమం తప్పకుండా వాడితే.

విసిల్ పళ్ళపొడి మీ పళ్ళని ఎంతో అప్యాయంగా శుభ్రపరచి వాటిని ముత్యాల్లా మెరిసేలాగ చేస్తుంది. దీనిలోగల పిప్పెర మెంటు రుచి మీ శ్వాసని సువాసనా చిందేలా చేస్తుంది, మరి దీనిలోని పుష్కలమైన, ఎన్నో లక్షణాలుగల నురగే సంగతి- దీన్ని గూర్చి ఎంత చెప్పినా తక్కువే!

ఇది మీ పళ్ళలోకి సరాసరి చడీచప్పుడూ చెయ్యకుండా వెళ్ళి, అక్కడ దాగిన అన్న కణాలలోంచి వచ్చేదుర్గంధాన్ని వెనువెంటనే నాశనం చేసేస్తుంది, నోటిలో కరిగిపోతుంది, చల్ల చల్లగా, తాజా తాజా అయిన రుచి, ఎంత మజావస్తుందని యిక.

ఇక ప్రతి ఉదయం, ప్రతి సాయంత్రం విసిల్ పళ్ళపొడితో పళ్ళు తోముకోవడం మర్చిపోకండి.

గుర్తుంచుకోండి విసిల్ వాడండి. మరి మీరు తాజాదనం, వెల్లివిరిసే చిరునవ్వును ...పుకోలేరిక!

విసిల్ పళ్ళపొడి

SIMOES/BOI/5A/80

వనితలకు మనవి

కొత్తరకం వంటలు

క్లుప్తంగా వ్రాసి పంపితే

త్వరగా పరిశీలించబడును —సం.

వారఫలం

30-1-1981 శుక్రవారం మొదలు 5-2-1981 గురువారం వరకు

మేషం గ్రహ గతులందు కొన్ని మార్పులు సంక్రమించినవి అవి అనుకూలదాయకములు అభివృద్ధి, అధిక గౌరవం, ఉద్యోగ వ్యాపారాలలో అనుకూలత, ఆనందం, అప్రయత్న ధనలబ్ధి కలుగనున్నది. స్త్రీలకు : విద్యావైజ్ఞానిక రంగాలలో గమనించదగిన అభివృద్ధి, క్రీడారంగానుకూలత కనిపించగలదు.

వృషభం మీరు అనుకుంటున్న కార్యక్రమం క్రమంగా సాగుతుంది ధనాదాయం గల వారం కళా రంగాలలో చొరవ గల వారికి అనుకూలత గలదు. క్రయవిక్రయాదులలో లాభమున్నది నూతన వస్తు సేకరణకు అనుకూలత గలదు. కృషి చేయండి లబ్ధి కూడా గల్గుట గమనించగలరు. స్త్రీలకు : గృహ కార్యభారం, అధిక వ్యయం, అనవసరంగా గొడవలుండగలవు

మిథునం : నూతనంగా అగ్రిమెంట్లు చేయుటకు, కంట్రాక్టు పనులకు దిగుటకు అనుకూల వారం. చాలమందికి సదవకాశములుండగలవు. పత్రికా ప్రకటన కర్తలకు, రచయితలకు అనుకూలమైన వారం. సకాలానికి డబ్బు అందటం, ఆనందంగా కాలక్షేపానికి అనుకూల వారం. స్త్రీలకు : పలు విషయములు క్రొత్తవి గ్రహింపగల్గుట, నాల్గు విధాలా ఆదాయం సమకూడుట గమనించగలరు.

కర్కాటకం. ప్రశాంతత, హాయి, మానసికానందం, ఆరోగ్యాభివృద్ధి, ఆదాయంలో అభివృద్ధి అలవాటుపడిన వ్యవహారాలలో కావలసినన్ని అనుకూలములు లభించుటం, సమయానికి ధనలబ్ధి చెప్పదగిన వారం స్త్రీలకు : నూతన వస్తుసేకరణ, అప్రయత్న లబ్ధి, శుభ కార్యానుకూలత, కొందరకు క్రీడావనిలో ఆదరణ లభింపగల వారం.

సింహం : మీ అభివృద్ధిని అడ్డుకొనే పరిస్థితులున్నను, ధనాదాయానికి మాత్రం లోటు లేదు కనీసం అప్పులైనా వసూలయ్యే మార్గమున్నది ఇచ్చిపుచ్చుకొనుటయందు జాగరూకత వహించాలి. ఉద్యోగ ప్రయత్నాలు చాలమందికి ఫలించే అవకాశమున్నది. స్త్రీలకు : వృత్తిలో అభివృద్ధి, కుటుంబానందం చెప్పదగిన వారం

కన్య వారంలో, ఈ మొదటి దినం మీకు సర్వానుకూలంగా ఉండగలదు. ప్రయత్న లోపముండరాదు ఆదాయం కూడా అంది పుచ్చుకొన్నట్లు లభించగలదు వృత్తి పట్ల, అధిక గౌరవం లభించగలదు స్త్రీలకు : అన్ని రంగాలలో అభివృద్ధి, ధనాదాయం, ఉద్యోగాభివృద్ధి, నూతనంగా కొన్ని అవకాశాలు కూడా లభించగల వారం.

తుల: నూతనంగా కొన్ని ప్రయత్నాలు చేయబోతారు. అందుకు తగిన అంగబలం, అర్థ బలం సమకూడగలదు దూర ప్రయాణం గూర్చిన ఆలోచనలుండగలవు సంతాన విషయంగా శుభ ప్రస్తావనలుండగలవు ఉద్యోగ విషయంలో కూడ ఉన్నత పదవి లభించే అవకాశాలు చాలమందికి ఉండగలవు. స్త్రీలకు అనుకోకుండా లబ్ధి ఉత్సాహం, కుటుంబానందం చేకూరగల వారం

వృశ్చికం మీ పనులు సక్రమంగా నెరవేరగలవు మీ ఆలోచనలు ఫలించగలవు నూతన వ్యాపారమేదైనా ప్రారంభించాలనే ఉబలాటం కార్యరూపం ధరించగలదు. జాయింటు వ్యాపారమైనా సుంచిదే మీ రాశికి ఏకాదశ స్థానమందలి గ్రహం సర్వానుకూలత ఫలములను ప్రసాదింపనున్నవి స్త్రీలకు సాహిత్య కళారంగాలలో చొరవ, స్వలాదాయం, వృత్తిలో పెంపు చెప్పదగిన వారం

ధనుస్సు వ్యాపారం చేసే వారైతే అనుకూలమే క్రయవిక్రయ లాభం సమకూడి రాగల దినం మానసికంగా ఏదో బాధననుభవించగల వారం ఏదో లోపం కనిపిస్తుంది కాని ధనలోపం రాదు. పైగా నూతన వస్తు, వస్త్ర సేకరణకు అనుకూల వారం. బంధు మిత్ర గోష్ఠి, తన్మూలంగా ధనాదాయం సంభవం స్త్రీలకు ఉద్యోగంలో వికాసం, గృహ సంబంధమైన కార్యరూపంలో విఘ్నాలు కావటం కూడా సంభవమే.

మకరం : అప్రయత్న ధనలబ్ధి గలదు ఆరోగ్యానికి ఎలాటి లోపం కనిపించదు. రాశికి తొమ్మిదింట గల గురు గ్రహం, సాహిత్య కళారంగంలో మీకు ఉపకారం చేయనున్నాడు వ్యాపార విస్తరణ కార్యక్రమం సాఫీగా సాగిపోతుంది శుభకార్యాన్ని గూర్చి నిర్వహణ కార్యక్రమాన్ని గూర్చి కుటుంబ సభ్యులతో చర్చింపగలరు. స్త్రీలకు విద్యా వైజ్ఞానిక రంగంలో వికాసం సంభవం.

కుంభం మీరు భారీ వ్యాపారం చేసేవారైనా, చిత్రరంగ వ్యాపారం చేయదలచినా, క్రొత్త ప్రయత్నం చేయదలచినా ఉత్తమమైనవారం మిత్ర బృందం సహాయ సంపత్తులు ఉండగలవు. స్త్రీలకు : ఉద్యోగం కాంక్షించేవారికి అనుకూలత గలదు ధనం అందే మార్గమున్నది

మీనం : ఆలోచనలకు లోపముండదు ఆశకు మేరలేదు. కాని మీ ప్రయత్నాలు సానుకూలం కావటం కష్టమే. అట్టి గోచార గ్రహస్థితి గలదని గ్రహించాలి. మీతో చాలకాలం క్రితం వివాదపడినవారు మరలా చేరగలరు స్త్రీలకు సర్వరంగాలలో అనుకూలత చెప్పదగి ఉన్నది. ధనాదాయ లోపం లేదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



కథా రచయిత పరమేశ్వర్ ఆఫీస్ నించి ఇంటికి రాగానే అతని భార్యతో చెప్పాడు—

"నానిగాడు చదువులో పొత్తిగా వెనక్కి పడి పోతున్నాడని దారిలో కనపడి చెప్పారు మేష్టారు."

"వాడు నా మాట వినటం లేదు. మీరేమో ఇంటికి రాగానే కాగితాల ముందు కూర్చుంటారు."

కాఫీ తీసుకు రావడానికి వంట గదిలోకి వెళ్ళింది అతని భార్య

తన రైటింగ్ టేబిల్ మీద నాలుగు ఉత్తరాలు ఎదురు చూస్తూ కనిపించాయి. కవరుమీద చేతి వ్రాత కొత్తగా కనబడటంతో ముందువాన్ని కత్తెరతో కత్తిరించి లోపల నించి మడత బెట్టిన ఉత్తరం తీసాడు. విప్పి చదివాడు.

ప్రఖ్యాత రచయిత శ్రీ పరమేశ్వర్‌కి—

మీ విలువైన కాలం వ్యధా చేస్తూ ఉత్తరం రాసే ఈ అపరిచిత వ్యక్తి ఎవరా అనుకుంటున్నారు కదూ ? నమస్కారమండి నా పేరు రామం. మీ కథలు చాలా సంవత్సరాలుగా చదువుతున్నాను ముఖ్యంగా మీ సీరియల్ నవల 'మనసులో మనసు' నన్ను బాగా ఆకట్టుకుంది. మీరు నా అభిమాన రచయిత.

మీ నుంచి చిన్న సహాయం కావాలి ఈ ఉత్తరంతో పాటు జత జేస్తున్న కాగితంమీద మీ ఆటోగ్రాఫ్ కావాలి నాకు. మీ సౌకర్యం కోసం నా చిరునామా గల కవరు కూడా జత చేస్తున్నాను. సంతకంచేసి, వ్రాస్తే నాలుగు ముక్కలు ఏమైనా రాసి పంపించండి ఎందు కనుకుంటున్నారా ? మీలాంటి రచయితల సంతకాలు సేకరించడం హాబీగా పెట్టు కున్నాను. ఈ విధంగా దాదాపు వంద మందివి సేకరించాను. ఆ కాగితాలన్నీ కలిపి బైండ్ చేయించ దలచుకున్నాను. చాలా మందికి స్టాంపులు, నాణాలు సేకరించే హాబీ వుంటే, నాకు రచయితల చేతి వ్రాత, ముఖ్యంగా సంతకాలు సేకరించే హాబీ వుంది.

మరో సహాయం కూడా చేయాలి. ఇంతదాకా మీ ఫోటో ఏ పత్రికలో ప్రచురింప బడలేదు. మీరు పంపలేదు, పంపినా సంపాదకుడు వేయలేదో తెలీయదుకాని దయచేసి మీ ఫోటో కూడా ఒకటి పంపండి రచయితల ఫోటోలుండే ఆల్బంకూడా ఒకటి నాదగ్గర వుంది.

తప్పక పై రెండింటినీ పంపుతారని ఆశిస్తూ ఈ ఉత్తరం ముగిస్తున్నాను

భవదీయ

రామం.

ఆ వుత్తరాన్ని చదివి చిన్నగా నవ్వు కున్నాడు పరమేశ్వర్. అతని హాబీకి ముచ్చట కూడా వేసింది

భార్య కాఫీ కప్పుతో వచ్చింది భర్తకి కప్పు అందించి ఆ వుత్తరం అందుకుని చదివింది.

"పంపటంలేదా ?" అడిగింది భర్తని ఆ వుత్తరంతోపాటు పంపబడ్డ ఖరీదైన తెల్లటి కాగితంచూసి.

తల అడ్డంగా వూపాడు పరమేశ్వర్.

"ఇతనికిమాత్రం పంపండి. అందరి సంతకాలుంటాయి కాని మీది మాత్రం వుండదా బైండ్‌లో. ఫోటోఎలాగూపంపరు."

"ఉహు. పద్ధతంటే పద్ధతే"

పరమేశ్వర్ కాఫీ తాగి, మిగతా వుత్తరాలు చదివి, మొహం కడుక్కోడానికి బాత్‌రూం లోకి వెళ్ళాడు

పద్దెనిమిదేళ్ళుగా పరమేశ్వర్‌తో కాపరం చేస్తున్న ఆవిడకి తెలుసు—తన భర్త అభిమానులకి, కొత్తవాళ్ళకి వుత్తరం రాయటం

కాని, ఫొటోలు పంపటం కానీ చేయరని. అనేకసార్లు అతన్ని పోరింది ఫొటో పత్రికలకి ప్రచురణకి పంపమని పక్కింటి వాళ్ళకి, కూరల దుకాణంలో, పచారీ దుకాణంలో, బంధువులకి...అందరికీ గర్వంగా చూపించుకోవచ్చు ఆ ఫొటో పడ్డ పుస్తకం.

ఎంత బ్రతిమాలిడినా మొండిగా నిరాకరించాడు. అంతేకాదు. తరచు జరిగే సాహితీ సభలకి ఆహ్వానం వచ్చినా వెళ్ళడు.

"నాకు ఇష్టంలేదు బలవంతంచేసి పంపకు" అంటాడు.

"ఎందుకు ఇష్టంలేదు?" నిలదీస్తుంది.

"అక్కడికి వెళితే ఫొటోలు తీస్తారు. కొన్ని వందలమంది కళ్ళబడాలి"

"ఇదేం పద్ధతండీ మీది? తమ ఫొటో పేపర్లో పడాలని కోరుకోని వాళ్ళు వుండనే వుండరు"

"ఒక్క నేను తప్ప" నవ్వుతాడు.

విసిగిపోయి ఇక ఆ ప్రసక్తి మానేసి పదేళ్ళు దాటింది.

పరమేశ్వర్ ఆ రాత్రి ఓ కథ రాద్దామని రైటింగ్ టేబిల్ ముందు కూర్చున్నాడు. మళ్ళీ రామం రాసిన వుత్తరం అతని కంట పడింది.

వెంటనే అతనికి సౌమిత్రి గుర్తుకు వచ్చింది.

ఇప్పుడెక్కడుందో? ఎలా వుందో అనుకున్నాడు.

సౌమిత్రి అన్నయ్య కూడా గుర్తుకు వచ్చాడు.

అజ్ఞాత రచయిత

పరమేశ్వర్ కాలేజీలో చదువుతున్న రోజులవి బి ఏ. ఆఖరి సంవత్సరంలో చేరడానికి శెలవలయాక కాకినాడకి వచ్చాడు మళ్ళీ. వారం రోజులు ప్రయత్నించాక ఓ డాబాలో మేడమీద చిన్నగది అద్దెకి దొరికింది. అది ఇండిపెండెంటు గది కాబట్టి, యింటి వాళ్ళతో ఎలాంటి సంబంధం వుండేది కాదు.

ఆ డాబాలో కింద ఓ పోర్షన్‌లో అద్దెకుండేవాళ్ళు సౌమిత్రి, సౌమిత్రి అన్నయ్య, వాళ్ళ తల్లి దండ్రులు.

చాలాసార్లు సౌమిత్రిని చూశాడు పరమేశ్వర్. లంగా వోణీలతో, చామన చాయతో పద్దెనిమిదేళ్ళ సౌమిత్రి పరమేశ్వర్ మనసుని దోచింది సౌమిత్రి కూడా పరమేశ్వర్‌ని అవకాశం దొరికినప్పుడల్లా దొంగ చూపులు చూసేది

ఓసారి మేడ మెట్లెక్కుతూంటే సౌమిత్రి పలకరించింది పరమేశ్వర్‌ని.

"మీరు స్టూడెంట్ కదా?"

"అవును." తడబడుతూ చెప్పాడు.

"నవలలేమైనా వుంటే ఇస్తారా?"

"ఉండండి తెస్తాను."

గబగబా పైకి పరిగెత్తి గదిలో వున్న రెండు నవలలు తెచ్చి సౌమిత్రికి ఇచ్చాడు

ఆ తర్వాత సాహిత్యం అంటే చాలా అభిలాష వున్న పరమేశ్వర్ తనకోసం తెచ్చుకునే ప్రతీనవలా, ప్రతీ పత్రికా సౌమిత్రికి ఇస్తూండేవాడు.

ఇంటిదగ్గిర మాట్లాడుకునేవాళ్ళు కారు. కాని బయట ఎక్కడైన కనబడితే రోడ్డుమీద మాట్లాడుకునేవారు

నాలుగైదు నెలల్లోనే అది ప్రేమకు దారి తీసింది "బి ఏ. అయాక ఎం ఏ చదివి లెక్చరర్ అవుదామనుకున్నాను కాని ఏదో ఓ వుద్యోగం చూసుకుని నిన్ను పెళ్ళి చేసేసుకుంటాను" అనేకసార్లు చెప్పాడు సౌమిత్రికి

ఆరోజు బాగా వర్షం పడుతోంది కాలేజీ నుంచి ఇంటికి వచ్చిన పరమేశ్వర్ మేడ మెట్లెక్కి పైకెళ్ళాడు తలుపు తాళం తీద్దామని జేబులో చూసుకుంటే తాళంచెవి లేదు

హొటల్‌లోనో, ఎక్కడో జారిపోయి వుంటుందనుకున్నాడు తాళం పగలకొట్టించడానికి ఎవరయినా మనిషిని పిలుచుకురావాలని మెట్లుదిగి కిందకి వచ్చాడు

వాళ్ళింటి గుమ్మంలో నిలబడ్డ సౌమిత్రి పలకరించింది అతన్ని

"ఎక్కడికి ?"

జరిగింది చెప్పాడు.

"ఎవరూ దొరక్కపోతే ఓ స్నేహితుడి గదిలో పడుకొంటాను ఈ రాత్రికి"

"కాసేపు లోపలికిరండి."

"ఎవరూలేరా?"

"ఉహుం అమ్మ, నాన్న పుష్కరాలని రాజమండ్రి వెళ్ళారు అన్నయ్య సినిమా కెళ్ళాడు"

పరమేశ్వర్ లోపలికి వెళ్ళాడు సౌమిత్రి తలుపుమూసి లోపల గడియ పెట్టింది.

"మంచినీళ్ళు కావాలా ?" అడిగింది.

"వద్దు. దాహంలేదు బయట వర్షంగా" చిలిపిగా నవ్వింది సౌమిత్రి.

"బయట వర్షం పడుతుంటే దాహంగా లేదా ?"

"ఉంది."

సౌమిత్రిని దగ్గరకి లాక్కున్నాడు. అతని భుజాల చుట్టూ రెండు చేతులూ వేసి అన్నది—


"ఐ లవ్ యు మీరు పేసవగానే మనం ఎలాగూ భార్యా భర్త లవుతాంగా!"

ఆ తర్వాత ప్రేమ లేఖలు రాసి పుస్తకాలలో వుంచి ఎక్స్చేంజి చేసుకునేవారు.

ఓ రోజు కొంప మునిగింది.

"ఏమిటిది?"

మొదటిసారిగా పరమేశ్వర్ గదిలోకి వచ్చిన సౌమిత్రి అన్నయ్య, పరమేశ్వర్ రాసిన ఓ



అజ్ఞాత రచయిత

ప్రేమలేఖని అతని చేతికిచ్చి అడిగాడు ఉగ్రంగా.

పరమేశ్వర్‌కి వెంటనే ఏం మాటా డాలో తెలియలేదు

"ఇంకోసారి ఇలాంటి పిచ్చివేషాలు వేస్తే, నా సంగతి నీకు తెలుసుగా?"

పరమేశ్వర్ మాట్లాడలేదు

"వారం టైం ఇస్తున్నాను ఈ లోగా గది ఖాళీచెయ్యి లేదా నేనే సామాను బయట పారేస్తాను అందరి ముందు అల్లరి పెడతాను."

మర్నాడు సౌమిత్రి వచ్చింది. మొహం పీక్కుపోయి వుంది

"నిన్నేమయినా అన్నారా ?" అడిగాడు

"నాకు నెల తప్పింది ఈ సంగతి మా ఇంట్లో తెలుస్తే చంపేస్తారు" సౌమిత్రి కళ్లలో నీళ్లు తిరిగాయి.

"గుడ్ గాడ్. ఎలా ఇప్పుడు?" అడిగాడు కంగారుగా.

"ఏం చేద్దాం ? పారిపోదామా ?" అడిగింది సౌమిత్రి.

"ఎక్కడికి ?"

"ఎక్కడికయినా."

"ఎలా బ్రతుకుతాం ?"

"... ... ..."

"ఇంట్లో చెప్పక అప్పుడే. నన్నో రెండు రోజులు ఆలోచించుకోనీ."

మర్నాడు వుదయం పరమేశ్వర్ కాలేజీ లైబ్రరీలో తీసుకున్న పుస్తకాలు రెండూ తిరిగి ఇచ్చేసి, టి. సి. తీసుకుని అర్ధరాత్రి రహస్యంగా గది ఖాళీచేసి, తన వూరు పారిపోయాడు. బి. ఏ. వైజాగ్‌లోపూర్తిచేసాడు.

ఆ తర్వాత కాకినాడ మళ్లీ ఎన్నడూ వెళ్లలేదు

యం. ఏ. సాగర్‌లో చేసాడు. హైద్రాబాద్‌లో తను కోరుకున్న లెక్చరర్ వుద్యోగం దొరకలేదుకాని అసెంబ్లీలో యు. డి. సి. వుద్యోగం దొరికితే అందులో చేరాడు.

క్రమంగా సాహిత్యం మీదవున్న అభిలాష రచనావ్యాసంగానికి దారి తీయించింది.

ఉద్యోగంలో చేరాక కథలు రాయసాగాడు. పత్రికలు ప్రచురించసాగాయి. చక్కటి కథా రచయితగా గుర్తింపు వచ్చాక నవలలు రాయసాగాడు. అవీ ప్రచురింపబడ్డాయి.

నాలుగుసార్లు కథలపోటీలో బహుమతులు లభించాయి. ఫొటో, జీవిత వివరాలు పంపమని రాసారు సంపాదకులు, మొదటిసారి బహుమతి లభించినప్పుడు. ఫొటో తీయించుకున్నాడు. పోస్ట్ చేయబోయే ముందు ఓ సహోద్యోగి అన్నాడు కొద్దిగా అసూయగా —

"నీ ఫొటో లక్షలమంది పాఠకులు చూసారు అందులో అమ్మాయిలూ వుండచ్చు బావున్నాడు అనుకుంటారు కొందరు కదా ?"

సౌమిత్రి కూడా చూడచ్చు అనిపించింది ఆ మాటలు వినగానే సౌమిత్రి అన్నయ్య, వాళ తల్లిదండ్రులు, కాకినాడలోని తన ఇంటి వాళ్ళు, తన క్లాస్‌మేట్స్ ... ఇంతమందిలో ఏ ఒక్కరూ చూసినా తనెక్కడున్నాడో తెలుసు ంది

మూడుసంవత్సరాల్లో తన పగని మరిచి పోకపోవచ్చు ఆఫీసుకో, ఇంటికోవచ్చి తనని నిలదీసి అడిగితే ఏంసమాధానం చెప్పగలడు ?

ఫొటో పంపలేదు. చింపేసాడు. ఆ తర్వాత నవలలు సీరియల్స్‌గా మొదలయినా, ఏ అవకాశం వచ్చినా తన ఫొటోని ప్రచురణకి పంపలేదు. అభిమానులమంటూ వుత్తరాలు పాఠకులనించివచ్చినా సమాధానాలు రాయలేదు

పరమేశ్వర్‌కి తెలుసు. జవాబు రాస్తే వాళ్ళు ఆ వుత్తరాన్ని గర్వంగా అనేక మందికి చూపించే అవకాశం వుందని.

యాదృచ్ఛికంగా అది సౌమిత్రో, సౌమిత్రి అన్నో చూసి, తన చేతి వ్రాతని గుర్తుపడతారనే భయం పరమేశ్వర్‌లో, నరనరాల్లో పేరుకుపోయింది అందుకే ఎవరికీ జవాబులు వ్రాయడు.

పత్రికలకి తన గురించి పంపే పరిచయంలో తను బి. ఏ. మూడేళ్ళు వైజాగ్‌లో చదువుకున్నట్టుగానే రాస్తాడు, నిజానికి కేవలం ఆఖరి సంవత్సరమే వైజాగ్‌లో చదివినా.

పద్నెనిమిది సంవత్సరాలుగా ఇలా సాగుతోంది.

* * *

ప్రతీ సంవత్సరం లాగే ఆసారి కూడా పరమేశ్వర్ భార్యా, పిల్లలతో హైదరాబాద్‌లో జనవరి, ఫిబ్రవరిలలో జరిగే ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌కి వెళ్ళాడు.

పిల్లలు గొడవచేస్తే, జైంట్‌వీల్ ఎక్కాడు వాళ్ళతో పాటు.

దిగి బయటకి వచ్చాక, "హలో" అన్న ఆడ కంఠం వినిపించింది.

అటు చూసాడు. ఎవరో కొత్త వ్యక్తి. రెండడుగులు ముందుకు వేసాక, ఆ వ్యక్తిని ఎక్కడో చూడటం జరిగిందనిపించి వెనక్కి తిరిగి చూశాడు మళ్ళీ.

"సౌమిత్రి?" అన్నాడు పెగుల్చుకుని.

"ఎలా వున్నావ్ ? బట్టతల వచ్చేస్తోందే?" నవ్వింది సౌమిత్రి పరమేశ్వర్‌ని ఎగా దిగా చూసి

పరమేశ్వర్ మొహంలోకి భయం, ఆశ్చర్యం కలగా పులగంగా పాకాయి.

"కులాసానా ?" అనడిగాడు ఈజీవితంలో ఎవరి కంట మళ్ళీ పడకూడదనుకున్నాడో ఆ వ్యక్తి తటస్థించింది!

"పిల్లలా !" అడిగింది నానిగాడిని, వాడి చెల్లెళ్ళిద్దరినీ చూసి.

"ఎవరండీ?" అడిగింది పరమేశ్వర్‌ని, అతని భార్య రహస్యంగా.

"నా భార్య!" పరిచయం చేసాడు సౌమిత్రికి తన భార్యను వెంటనే.

"నమస్తే."

"నమస్తే."

"మీ పేరు ?"

"సౌమిత్రి. మీ వారెప్పుడూ చెప్పలేదా నా గురించి ?"

"పెళ్ళయిందా ?" అడిగాడు పరమేశ్వర్ తల వంచుకుని చేతి గడియారానికి కీ ఇస్తూ

"అయింది."

"పిల్లలా ?"

తల ఎత్తకుండానే అడిగాడు.

"లేరు."

తలెత్తి చూసాడు సౌమిత్రి వంక.

సౌమిత్రి కూడా పరమేశ్వర్ కళ్ళలోకి చూసింది. ఆ కళ్ళలోని భావం అంతుపట్టలేదు పరమేశ్వర్‌కి.

"ఎక్కడ వుండేది ?"

"రాంచి ఆయనకు అక్కడ వుద్యోగం. మా అన్నయ్యకి సంవత్సరం క్రితం బదిలీ అయింది ఇక్కడికి. ఎగ్జిబిషన్ చూద్దామని వచ్చాను."

నడుస్తున్నారు అంతా కలిసి. సౌమిత్రిని అడగాలనుకుంటున్నాడు కాని పక్కన భార్య వుండటంతో ఎలా వంటరిగా మాట్లాడాలా అని సతమతమవుతున్నాడు పరమేశ్వర్. అది గ్రహించి చెప్పింది సౌమిత్రి.

"నాకు పిల్లలు పుట్టరని డాక్టరమ్మ తేల్చింది. పుట్టుకలోనే గర్భసంచీలో ఏదో లోపంట."

చటుక్కున ఆగిపోయాడు — పరమేశ్వర్ కళ్ళు సౌమిత్రిని గుచ్చి గుచ్చి చూసాయి

పరమేశ్వర్ భార్య సానుభూతిగా చూసింది సౌమిత్రి వంక.

నవ్వింది సౌమిత్రి. ఆ నవ్వులో దిగులు.

"ఓసారి నిజంగా నాకు నెలతప్పిందనుకుని ... సంతోషపడ్డానండి. కాని రెండు నెల్లు ఆలస్యంగా అయింది మెన్సెస్. ఇప్పుడూ అంతే మూడునాలుగు నెలలకోసారి అవుతూంటుంది."

"ఎప్పుడైనా మా ఇంటికి రండి వెళ్ళే లోపల" మర్యాదగా ఆహ్వానించింది మిసెస్ పరమేశ్వర్.

"ఆనంద్‌నగర్ కాలనీలో కదా మీ ఇల్లు?" అడిగింది సౌమిత్రి.

"అవును. నీకెలా తెలుసు?" అడిగాడు పరమేశ్వర్ వెంటనే.

ఆ ప్రశ్నకి సమాధానం చెప్పకుండా సౌమిత్రి పరమేశ్వర్ భార్య వైపు తిరిగి చెప్పింది —

"మా వదినకు మీవారి కథలంటే బాగా ఇష్టం. వెళ్ళేలోగా ఓసారి తప్పకుండా వస్తాం."

గుడ్ బై చెప్పి వెళ్ళిపోతున్న సౌమిత్రివంక అయోమయంగా చూసాడు పరమేశ్వర్

ఫాలాక్షుని డైరీ

సర్పభక్షకుడు !

చైనాకు చెందిన లీనెక్సిన్ అనే యువకుడు సర్పాలను అల్పాహారంగా తీసుకుంటారుట. పాములను టిఫినుగా తినని రోజున అతనికి అసంతృప్తిగా వుంటుందట. ఈతని తండ్రి పాములు పడుతూ వుంటాడట. ఈ కుర్రాడు పాములను తినడమే గాక విష సర్పాలతో తమాషా ప్రదర్శన లిస్తాడట. పాములతో చిన్న సైజు వాటిని తీసుకుని ముక్కు లోంచి లోపలకు తీసుకుని నోట్లోంచి వదలడం నోట్లోంచి తీసుకొని ముక్కులోంచి వదలడంవంటివి కూడా చేస్తాడట.

సినీ రాజకీయాలు !

నటుడు రాజకపూరు కూతుర్ని నటుడు రాజేంద్రకుమారు కొడుకు గౌరవ్‌కు యిచ్చి పెళ్ళి చేయాలని నిశ్చయ తాంబూలాలు పుచ్చుకున్నాక, కారణాంతరాల వల్ల అది బెసిగిందట. గౌరవ్ హీరోగా నటిస్తున్న మొదటి చిత్రం బయటకు రాకూడదని, అతను నటుడుగా రాపీల్లేదని రాజకపూర్లు, ఆయన కొడుకులు రణధీర్ కపూరు, ఋషి కపూరు వగైరాలు తమ శక్తి నంతా వుపయోగించారట. ఆ సినిమాను డైరెక్టు చేస్తున్న రాహుల్ రావల్ చేత ఆ సినిమాను నానా తిప్పలూ పెట్టించారట. కొన్ని లక్షలు నష్టమై సినిమా ఆదిలోనే హంసపాదై తన కొడుకు భవిష్యత్తు నాశనమై రాజేంద్రకుమారు తలపట్టుకుని కూర్చున్నారట. ఏమిటో! పాలిటిక్సులో సినిమాలు, సినిమాల్లో పాలిటిక్సూ!!

సంవత్సరం ఊరేగిన శవం !

పెకింగ్‌కు చెందిన జనరల్ ఇభున్ అనే ఆయన 1912 జూన్ ఒకటో తారీఖున చనిపోయాడట. ఆయన భౌతిక కాయాన్ని ఆయిన వారంతా మోసుకుని పూరేగింపుగా బయలుదేరి రెండు వేల మూడు వందల మైళ్ళు పూరేగింది 1913 జూన్ ఒకటో తేదీకి సికియాంగ్‌కుచెందిన కాష్ఘర్ స్మశాన వాటికకు చేరారట. సంవత్సరం కాలం వారు అంచెల పద్ధతి మీద ఆయన శవాన్ని మోశారట. ఎందుకు అసలంత దూరం మోయడం, తెలియదు.

అమృతరాజ్ సహోదరుల సాహసం !

ప్రముఖ టెన్నిసు ఆటగాళ్ళయిన అమృతరాజు సహోదరులు ఒకేసారి నాలుగు ఇంగ్లీషు సినిమాల్ని ఒకదాని తరువాత ఒకటి నిర్విరామంగా తీయడానికి అన్నిసన్నాహాలు హాలీవుడ్‌లో చేసేసుకున్నారుట. ఈ సినిమాలకు మొత్తం ఇరవై కోట్ల రూపాయలు ఖర్చవుతుందని వారు అంచనా వేసుకున్నారట. మొదటి సినిమా కథ ప్రముఖ ఆంగ్లరచయిత మార్క్ షెర్లిక్ వ్రాసిన కల్ట్ నవలా కథట. ఆయనకు ఇరవై లక్షల రూపాయలిచ్చి ఆ కథకు హక్కులు కొనుక్కున్నారట. ఈ సినిమాకు మైకేల్ అండర్సన్ దర్శకుడనీ, రాబర్ట్ వాల్కెన్, జిన్ అగ్మెన్ వంటి ప్రముఖ నటుల ఎన్నిక అయిపోయిందనీ, నటీమణుల ఎన్నిక కూడా త్వరలో అవుతుందని ఆ అమృతరాజు సహోదరులు అన్నారట. వీరు అమృతరాజు సహోదరులా ! అపూర్వ సహోదరులా !

కాటేజిలో స్త్రీ శవం !

తిరుపతి తిరుమల దేవస్థానం కాటేజిలలోని ఒకకాటేజిలోంచి 12వతేదీన దుర్వాసన వస్తూంటే దేవస్థానం అధికార్లు పోలీసుల సాయం కోరితే వాళ్ళొచ్చి తలుపులు పగలేసి చూస్తే లోపల నడి వయస్సులో వున్న ఒక అమ్మాయి శవం కుళ్ళి పోతున్న స్థితిలో కనపడ్డదట పక్కమీద ఒక ఇంజక్షను, రెండు సూదులు, విషపు ఖాళీ సీసా పడి వున్నాయట. ఈ కాటేజిని మద్రాసునుంచి వచ్చిన ఒకతను తీసుకున్నట్లు రికార్డులో వున్నదట. ఆ వ్యక్తి ఎవరో, ఈమె ఎవరో ఇంకా తెలియ లేదట.

మూడోరోజు అందిన మంత్రిగారి తంతి !

నేను జబల్పూరుకు వస్తున్నాను స్టేషనుకు వచ్చి నన్ను కలుసుకోవలసినది అనే కేంద్ర టెలి కమ్యూనికేషన్సు మంత్రి ఎం. స్టీఫెన్‌గారు జబల్పూరు శాసనసభ సభ్యుడు దివేకర్ మిశ్రాకు వో టెలిగ్రాం యిచ్చారట. ఇనక ఆయన జబల్పూరు వచ్చి, వో రెండ్రోజులు పర్యటించి వెళ్ళిపోయిన మూడోరోజున ఆ టెలిగ్రాం మిశ్రాకు చేరిందిట. అయ్యవాహా! టెలిగ్రాఫు సంస్థ నిష్పక్షపాత వైఖరికి జోహార్లు.


హత్యకి దారితీసిన అక్రమ సంబంధం !


నాయక్కల్ అనే వూరుకు చెందిన షణ్ముగం అనే అతను తన భార్య చిన్నిపొణ్ణు ప్రవర్తన మీదఅనుమానంవచ్చి, అది నమ్మకం చేసుకుని ఆమె నిద్రపోతూ వుండగా కొడవలితో ఆమెను నరికి చంపివేశాడట, ఆపైన ఆమె శవాన్ని వో గోనె సంచిలో మూటకట్టి నూతిలో పారవేశాడట. చట్టం ఈతనికి యావజ్జీవ కారాగార శిక్ష విధించిందట చిన్నిపొణ్ణుకు మగ్గురు పిల్లలు. ఆమె ఇళ్ళు కట్టడంలో కూలి పనిచేసేదట. ఆమె మేస్త్రికీ, ఆమెకు రహస్య సంబంధం వున్నదన్న అనుమానం వివాదనా షణ్ముగం అంతపనీ చేసింది.

మహాపత్రికా రచయిత !

పేరున్న రచయితలు [అనవ్వా]గా చాలామంది వుంటారు. కాలమిస్టులుగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టులుగా కూడా చాలామంది వుంటారు. ఇలాటివారు తమ వ్యాసాలను, తదితర రచనలను ఒకటో రెండో పత్రికలకు ఇస్తుంటారు. మహా గొప్ప రచయిత అయితే వో అరడజను పత్రికల్లో వ్యాసాలు ప్రచురించవచ్చు. ఒకే సమయంలో ఒకే విషయాన్ని చాలా పత్రికలకు పంపడం, ప్రచురింపజేసుకోవడం తేలిక అయిన విషయంకాదు. కానీ ఆర్ట్ బుస్వాల్డ్ అనే ఆయన రచనలు సుమారు 510 పత్రికలు [ఏక కాలంలో ఒకే విషయం మీద రాసినవి] ప్రచురిస్తాయట.




వివా
పగలూ రాత్రీ
చేవనిచ్చే పానీయం


VIVA
ViVA
The Day & Night Health Drink
BUILDS UP STAMINA
గొప్ప రుచి!

"నాకిట్లా చాటు మాటుగా కలుసుకోటం తృప్తి కలిగించటం లేదు శంకరం."

"ఊ... అయితే"

డాబామీద మసక వెన్నెలలో గాఢ పరిష్వంగంలో ఒకరి కొకరు బందీలై వున్నాం నేనూ, శకుంతలా.

అరుదుగా దొరికే అవకాశాన్ని మాటలతో వ్యర్థపుచ్చాలని లేదు నాకు. అందుకనే ఆ ప్రశ్నకు సమాధానం ఆశించలేదు. ఆమెను చెప్పనివ్వలేదు.

నడిగేది మనిద్దరం ఎప్పుడూ కలిసివుండేలా.."

"నీకంటూ ఓ సంసారం వుంది... భర్త..."

"నీకూ వుందిగా, భార్యా...బాదరబందీ"

"శకుంతలా! నేను నా కష్టాలు, బాధ్యతలు యివన్నీ మరిచిపోయి హాయిగా గడిపే అమూల్యమయిన ఆ కొన్ని క్షణాల్ని అలా మధురంగానే వుండనీయి" అన్నాడుతను.



శకుంతల చుట్టూ నా చేతులని మరింత గట్టిగా బిగిలచి నాలోకి లీనంచేసుకోటానికి ప్రయత్నిస్తున్నాను ఆ మసక వెన్నెలలో నాకు లభిస్తున్న అందాన్ని, హాయిని క్షణం కూడా పోగొట్టుకోవాలని లేదు.

* * *

ఇంటికి తిరిగి వస్తూ శకుంతల మాటలే మననం చేసుకోసాగాను

"ఇట్లా తృప్తిగా లేను శంకరం ప్రతి క్షణం నీతో కలిసి వుండాలనే వుంది' అంది.

"ఎలా సాధ్యం?" అన్నాడు తను

"మనసుంటూ ఉంటే మార్గం ఉండక పోదు"

"నాకు మనసులేకనే నీకోసం పరిగెత్తుకుంటూ వస్తున్నాననుకుంటున్నావా!"

"నా కోసం, కొన్ని క్షణాలు దొరికే ఆనందంకోసం నువు రావటం కాదు నే

ఆలోచనల్లో పడి యింటిముందు కొచ్చినట్టు గుర్తించనేలేదు తను.

తమ యింటి వరండాలో క్రీనీడలో కూర్చునివున్న ఆకారం చప్పనలేచి నిలబడ్డట్టు అయేసరికి వులిక్కిపడ్డాడు.

"రాజ్యం."

"నేనే. ఇంత పొద్దుపోయిందేం." లోపలికి దారితీసింది.

"చలిలో ఎందుకు కూర్చున్నావ్?"

"మీరిప్పటి దాకా రాకపోతే ఏదో బెంగగా అనిపించి...."

గిల్టీగా ఫీలయ్యాను.

కాళ్లు కడుక్కొని వంటింట్లోకొచ్చాను. కంచాలు సర్దుతోంది రాజ్యం.

"నీవింకా భోంచేయలేదూ?"

"మీతో కాకుండా, మీరు తినకుండా, నేనెప్పుడయినా భోంచేశానా!"

చప్పన తలెత్తి రాజ్యం కళ్లలోకి చూశాను

గుండెల్లో మెదిలే ఆర్ద్రత ఆ కళ్లలో ప్రతిఫలిస్తున్నట్టుగా.. అది మెరుపా? తడి అయి వుండొచ్చునా!

"రాజ్యం! నీకసలే ఒంట్లో బాగులేదు. యింతసేపు భోంచేయకుండా ఎందుకుండటం? నేను మామూలుగా వచ్చేసే టైం వరకు చూసి తినేయమని ఎన్నిసార్లో చెప్పాను నీవిట్లా అపరాహ్ణం దాకా, అర్ధరాత్రిదాకా ఎదురు చూట్టం నీ ఆరోగ్యాన్ని మరింత పాడుచేస్తుంది. ఇప్పటిదాకా ఆకలితో అలాగే కాచుకు నుండి పోతానంటే అది నా కెంత బాధగా ఉంటుందో నీకు తెలీదు.. "భోజనం చేస్తూ అన్నాను.

"నాకన్నీ తెలుసు నేను ఆకలి గొని వుంటానని, ఎంత పొద్దు పోయినా సరే మీ కోసం ఎదురుచూస్తూ కాచుకునే వుంటానని మీ మనసుకు బాధకలుగుతుంది గనుక, సాధ్యమయినంత త్వరగా యిల్లు చేరడానికి, ప్రయత్నిస్తారు నిజంగా మీరన్నట్టే, నేను వేళకింత తినేసి, పడుకోడం జరిగితే మీరేవేళ కయినా వస్తారా చెప్పండి." రాజ్యం నా ముఖంలోకి చూస్తూ అంది.

ఎంత బాగా అంచనా వేసింది!?

నీరసంగా కనబడుతున్న ఆ కళ్ల వెనుక దీనత్వం... లోతుకు పోయిన చెంపలు... అనారోగ్యం, ఆమె దేహాన్నయితే శుష్కింపచేస్తోంది కానీ... ఆమె హృదయంలో తన మీదున్న అనురాగం...ప్రేమ... ఆప్యాయత...

నా అంతరాంతరాల్లో చప్పన పొంగిన భావోద్రేకం... రెండు చేతులతో చుట్టేసి దగ్గరికి లాక్కున్నాను.

"అయ్యయ్యో! ఏమిటండీ యిది. ఆ ఎంగిలి చేత్తో... అయ్యో! నా బట్టలకు ఎంగిలి పూసేశారు ఈ అన్నం...మజ్జిగ..." మనసారా ఆ చెంపలమీద ఓ ముద్దు పెట్టేసి బయటకు వచ్చేశాను.

* * *

రాజ్యం నిద్రపోతోంది పక్కనే మంచం మీద.

తదేకంగా తననే చూస్తున్నాను. ఎలాంటి మనిషి ఎలా అయిపోయింది. పిల్లలు లేరనే

ఔంగ బగ వ్యంగ ఉన్నాయి. ఆర్ధకమ్మైన యిబ్బందులు...

నవ్వున కళ్ళముందు శకుంతల మూర్తి సాక్షాత్కరించినట్లయింది.

పూచిన పున్నాగలా విరిసినమందారంలా..

శకుంతల తలపుతో నా ఒళ్ళంతా పులకరిస్తోంది... లోలోపల ఏదో ఉద్వేగం.

శకుంతలతో నా పరిచయం... ఊహ దృశ్యంగా మారి...

మామూలుగా తల వంచుకుని పోతున్నవాడినల్లా ఆ మేడ ముందు కొచ్చేసరికి అనుకోకుండా తలెత్తి చూశాను ఎప్పటి దృశ్యమే!

మేడ బాల్కనీలో నిలబడి నా వేపే చూస్తోంది తను. చప్పున తల దించుకుని ముందు కడుగేశాను. అయినా నా వీపును అంటి ఆ చూపులు నన్ను తాకుతున్నాయని వెంబడిస్తున్నాయని అనిపించినట్లు ఏదో భావన, ఉత్కంఠ. స్కూలు గేటు లోపలికి తిరగబోతూ వెనక్కి తిరిగి చూసిన నాకు ఆవిడ చేయి గాలిలో వూగుతూ నాకు ఏక్కోలు చెబుతున్నట్లు అనుభూతి కలిగిందెందుకో!

నేను అనుభూతి చెందినట్లు ఆమె చేతిని గాలిలో విసరటం లేదుకానీ ప్రతిరోజు రంచమగా నేను స్కూలుకు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు, అలా మేడమీద నిలబడి నేను మరుగుపడేదాకా చూస్తుండేది.

వివాహితుడ్ని, పరాయి యింటికేసి,పరస్త్రీకేసి అలా చూడకూడదని తెలిసిన వాడినే అయినా అక్కడి కొచ్చేసరికి నా కళ్ళు అప్రయత్నంగా బాల్కనీకేసి మరలేవి. నా కాళ్ళు నెమ్మదిగా కదిలేవి ఇది అలవాటుగా మారింది అప్పుడప్పుడు ఆవిడ నన్ను చూస్తున్నప్పుడు చిరునవ్వు నవ్వినట్లుగా అనిపించేది. కానీ, బదులుగా నవ్వటానికి ఏదో జంకు రాను రాను స్కూలుకు ఎప్పుడు టైం అవుతుందా అన్నట్లు చూసేవాడిని ఆత్రుత పట్టలేక ఒక్కోసారి ముందే బయలుదేరి వెళితే తను కనిపించేది కాదు ఆ నిరాశను భరించలేక పని వున్నట్లు మళ్ళీ యింటికి వచ్చి తిరిగి వెళ్ళేవాడిని.

ఆ రోజు క్లాసులో...

యింగ్లీష్ పాఠం మొదలెట్టాను. పది నిముషాలయినా కాలేదు.

'మీరేనా శంకరం మాష్టరంటే ..."

ఆశ్చర్యపోతూ ఆమెకేసి చూస్తున్న నేను తలాడించాను

"ఒక్కసారలా బయటికి వస్తారా" వినయంగా అడుగుతోంది

పిల్లల్ని అల్లరి చేయకుండా నిశ్శబ్దంగా వుండమని సైగచేసి, క్లాసులోంచి బయటికి వచ్చాను. అంత దగ్గరగా ఆమెను చూస్తూంటే నాకు నిర్వచించలేని భావన.

"మీ రోసారి మా యింటికి రావాలి. యిప్పుడే, అదే ఆ కనిపిస్తున్న మేడ."

"తెలుసు కానీ.. " నాకేదో అనుమానం, లీలగా భయం.

"ఎందుకో చెబుతాను, నాతో రాగలరా" వెనక్కి తిరిగిందావిడ

"మీరు వెళ్ళండి, హెడ్మాష్టరుతో చెప్పి వస్తాను"

పర్మిషన్ తీసుకుని రెండు నిమిషాల్లో బయట పడిన నేను, మరో రెండు నిమిషాల్లో ఆ మేడ మీద గదిలో వున్నాను.

"కాఫీ తెస్తాను. ఒక్కనిమిషం" లోపలికి వెళ్ళింది.

దగ్గరగా చూస్తుంటే, ఎడిచి లోపలికి వెళుతూంటే నా గుండెలు లయతప్పినట్లు... ఎంత అందం, అంతకు మించిన హొయలు. రోడ్డులో నుండి బాల్కనీకేసి చూస్తున్నప్పటికన్నా, యిప్పుడింకా రెట్టింపవుతున్న కోరికేదో...

ఒక్కసారి దగ్గరగా చూడాలని, ఒక్కసారి మాట్లాడితే చాలని ఆశించిన యీ గుండె లోతుల్లో యింకా ఎన్నెన్ని కోరికలు దాగున్నాయో యిప్పుడే తెలుస్తోంది నాకు.

తండ్రి, అన్న, తమ్ముడు తప్ప, మరే మొగాడయినా ఆమె యెందు నిలబడి ఆమెను చూస్తూ చాలసేపు బుద్ధిమంతుడుగా వుండలేడని నాకు బాగా తెలిసిపోయింది.

కాఫీ తాగి, కప్పును పెట్టేసి,ఏమిటన్నట్లు చూశాను

లోపలికి దారి తీసింది అక్కడ మంచం మీద మురళి, నా స్టూడెంట్...

"మేష్టారూ! కొట్టకండి యింక కొట్టకండి " పలవరిస్తున్నాడు ముట్టుకుని చూశాను, జ్వరం పేలిపోతోంది తప్పు చేసినట్టుగా ఆవిడకేసి చూశాను

"అందుకే మిమ్మల్ని తీసుకొచ్చాను. చూస్తేతప్ప మీరు విధించిన శిక్షకు పర్యవసానమేమిటో తెలీదు మీకు "


"క్షమించండి యిలా జరుగుతుందనుకోలేదు కాని ఎన్నిరోజులుగా చెబుతున్నా, ఎంతగా నేర్పించినా పాఠం అప్పచెప్పకపోడంతో...అయినా, మాకుమాత్రం ఎంతకని సహనం వుంటుంది " కొంచెం రోషంగా అన్నాను

"నిజమే. కాని అందరు తెలివైనవాళ్ళే వుండరు కదా ? నయాన, భయాన చెప్పవలసిందే కాని ఆ భయం యింత దారుణంగా ."

నేనేం మాట్లాడలేదు

"క్షమించండి మిమ్మల్ని నొప్పించాలని పించలేదు వాస్తవం గ్రహిస్తారని మీరు మా మురళికి ట్యూషన్ చెప్పగలరా "

అలా జరిగిన పరిచయం క్రమంగా, మురళికి గంటసేపు చెప్పే ట్యూషన్‌తో ఆగి



గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది. —సం.

పోకుండా, శకుంతలతో కాలక్షేపానికి, కబుర్లకు మరో గంట టైం వెచ్చించేదాకా వచ్చి బలపడింది.

నేను బ్రహ్మచారినేం కాదు. రాజ్యం నా జీవితంలో కొచ్చి ఎనిమిదేళ్ళ యింది.

శకుంతల భర్త, వ్యాపార మేమిటో తెలియదుగానీ, పెద్ద మేడ, బోలెడు నగలు, బీరువాల నిండా చీరలు, భార్య సుఖ సంతోషాలకే కొరత లేకుండా భోగభాగ్యాల మధ్య నిలబెట్టాడు

అదే జీవిత పరమార్థమయి వుంటే నా స్థితికి నేను శకుంతల నీడ కూడా తొక్క లేకపోయే వాడిని.

రాత్రి పదిగంటలకు బాగా తాగేసి, మత్తుగా వచ్చి పడిపోయే భర్తతో తనకు కావలసిందేమిటో ఏమని చెబుతుంది ? ఎలా చెబుతుంది?

చీరలు సింగారించుకుని, నగలు దిగేసుకుని గుడిలో అమ్మవారిలా పడివుండటానికి తను విగ్రహం కాదని, విరబూసిన యవ్వనం, బుసలుకొట్టే కోరికలు తనను వేధిస్తున్నాయని, వాటి సాఫల్యం కోసమే పెళ్ళంటూ చేస్తారని, యిలా ఏంచెప్పబోయినా ఆ మత్తు మనిషికి అర్థం కాదుట.

పగలంతా డబ్బుపిచ్చి, వ్యాపారం. రాత్రయితే మందుపిచ్చి. మత్తెక్కి పడిపోటం. ఈ రెండురకాల పిచ్చి పూర్తిగా ఎక్కనప్పుడు జన్మానికి శివరాత్రిలా మరోపిచ్చి అతని తలలో చోటు చేసుకోగలిగినపుడు, అలాంటి రాత్రి శకుంతల శరీరం... మనసు అప్పటికి చల్లబడినట్టు అనిపించినా మరుసటి రోజు నుండి ఆ అనుభూతి, సెగలు ఆమెనుమరింత కాలిస్తే...

సరిగ్గా యిట్లా జరిగిందని చెప్పలేనుగానీ శకుంతల తాపాన్ని చల్లబరిచానొకరోజున. స్వర్గంలో విహరించినట్టయింది ఆరోజు నాకు. మురళి సినిమాకు వెళ్ళిన రోజది. శకుంతల భర్త ఏ రాత్రికోగానీ యిల్లు చేరని రోజు అది.

ఆ రోజంతా రాజ్యంతో మాట్లాడలేక పోయాను. అసలు ఆమె కళ్ళలోకే చూడలేక పోయాను. అప్పుడే తెలిసింది నేను చేసిన పని చాల తప్పని.

తప్పని తెలిసినా కొన్ని మళ్ళీ మళ్ళీ చేయాలనే బలహీనత. ఆ బలహీనతకు లొంగిపోయినపుడు, ఆ తప్పు అలవాటుగా మారినప్పుడు, అది తప్పే కాదనేంత మొండి ధైర్యం.

ఆ తరువాత మురళి చాలా సినిమాలు చూశాడు

మొదట్లో మురళి శకుంతల కొడుకే అనుకున్నాను. భర్త యీవిడకి కాలక్షేపం కోసం చెల్లెలి కొడుకుని తెచ్చి పెట్టుకుని చదివిస్తున్నాట.

భార్యలకు సరైన కాలక్షేపం యివ్వలేని భర్తలంతా యిలాగే ఆలోచిస్తారు కాబోలు. మరి... నేను...

నాకేం... ఆర్థికంగా కాస్త యిబ్బందున్నా రాజ్యాని కింకే విషయంలోనూ లోటు చేయలేదు నేను. తల్లి, తండ్రి, పెళ్ళీడు చెల్లెళ్లు, చదువుకునే తమ్ముళ్లు యిలాంటి బాధ్యతలున్న బడిపంతులును.

ఈమధ్య పిల్లలు కలగలేదనే బెంగతో తనలా తయారయింది గానీ...

'అంతేనా?... ఆవిడకు కావలసిన సౌకర్యాలన్నీ అమరుస్తున్నావా?' నా అంతరాత్మ అప్పుడప్పుడు ప్రశ్నిస్తుంది.

లేదు. నా కంత శక్తి లేదు. నాకు యీ బాధ్యతలన్నీ వదిలించుకుని ఒక్కోసారి ఎటైనా పారిపోదా మనిపిస్తుంది. అట్లాంటప్పుడు రాజ్యానికి, నేనేదో అందలం ఎక్కిస్తానను కుని నన్ను పెళ్ళి చేసుకుని వచ్చిన రాజ్యానికి యీ బాధ్యతలన్నీ తలనొప్పి కలిగించడంలోనూ, దిగులుతో తను కృంగి పోడంలోనూ వింతేముంది.

నేను తనకు అందివ్వగల ప్రేమ, అనురాగాలలో మాత్రం ఏ లోటు లేకుండా చూసుకున్నాను. కాని యిప్పుడు..యిప్పుడు...

శకుంతల నా గుండెల్లో తిష్టవేసుకుంది. నా ఆలోచనల్లో నిండిపోయింది రాజ్యంతో మనస్ఫూర్తిగా కలవలేకున్నాను. అలా వుండగలిగినా నాలో తీరని అసంతృప్తి. ఎంత విచిత్రం ?

ఈ శకుంతల నా దృష్టిలోకి రాకముందు యీ రాజ్యంలో ఎన్ని అందాలు చూడగలిగాను. ఆమె పొందులో ఎంత సుఖం పొందగలిగాను?

ఇప్పుడు అందమంటే ఏమిటో శకుంతలను చూశాక, స్వర్గమంటే యింకెక్కడుంది?ఆమె పొందులో గాక అని తెలిశాక రాజ్యం ఒట్టి

రాజ్యంలా... యింటో వంటకి మాత్రమే పనికొచ్చే ఒక ఆడదానిలా...

నా వూహాలకు నన్ను నేనే నిందించుకున్నా, రాజ్యానికి నేను ద్రోహం చేస్తున్నాననే భావన తన ముందు నన్ను దోషిగా మార్చినట్టాయి...

రాజ్యంతో మనసు విప్పి మాట్లాడలేక, తన కళ్ళలో కళ్ళు పెట్టి చూడలేక...

"మీరేమిటో మారిపోయారు" అంది ఓ రోజు.

క్షణంసేపు బిత్తరపోయినా ఫక్కున నవ్వుతూ తెప్పరిల్లుకున్నాను

"అవును. పెళ్ళయి ఎనిమిదేళ్ళయింది. యింకా అప్పటి పెళ్ళికొడుకులానే వుంటానేమిటి?"

"అది కాదు"

మరేమిటో నాకు తెలుసు. కాని బయట పడాలని లేదు. మాట మార్చాలని, అంతే...

"మీరు మునుపట్లాగా వుండటంలేదు... నాతో..."

'నాతో' అన్నమాట సరిగ్గా తన మనసులోని బాధను బయట పెట్టినట్టయింది

"వ్యామోహం అలాంటిదేం లేదు అయినా పెళ్ళయిన కొత్తలో కొంగు వదలకుండా తిరిగినట్టు యిప్పుడు తిరగాలంటే అవుతుందా భామామణీ.."

సన్నివేశాన్ని హాస్యంగా మార్చాలని చూశానే గానీ నా మాటలు నాకే వెలితిగా, వెకిలిగా తోచాయి.

ఏం మాట్లాడకుండా వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది రాజ్యం.

తన గుండెల్లో తెలని బాధేదో మెరమెరలాడుతోందని నాకు తెలుస్తూనే వుంది. అయినా ఎదురుపడిన క్షణ మాత్రాన నన్ను వుత్తేజపరిచే శకుంతల అందం ముందు, నన్ను నేను మరిచి పోయేంతగా అనుభూతి కలిగించే ఆమెతో అనుభవం ముందు రాజ్యం బాధ పెద్ద పరిగణించవలసిందిగా అనిపించలేదు. నేనసలు పట్టించుకోలేదు.

ఒక్క మాటలో చెప్పాలంటే శకుంతల నన్ను పిచ్చివాణ్ణి చేసింది. ఆమె పిచ్చిలో పడిపోయిన నేను రాజ్యాన్ని దూరం చేస్తూ వచ్చాను ఆమె భోజనం చేస్తోందో లేదో గమనించని స్థితికి వచ్చేశాను.

తను నాతోనే భోజనానికి కూర్చుంటుందన్న విషయం జ్ఞాపకం వున్నా ఆలస్యమయిపోతుందని, ఒక్కోసారి ప్రొద్దు గ్రుంకకనే వెళ్ళిపోయి శకుంతల ముందు వాలేవాడు.

అలా తిరకుండా వెళ్ళి ఏ పదిగంటల రాత్రపుడో వచ్చినపుడు ఎదురు చూపులతో గుమ్మం ముందు కూర్చున్న రాజ్యాన్నిచూస్తే గుండె మూలల్లో కలుక్కుమన్నట్టయేది.

"శంకరం! ఇలా ఎన్నాళ్ళు? మన విషయం నలుగురికీ తెలిసిపోయింది. అందుకని నాకు బాధలేదు కానీ, నిన్ను అనుక్షణం నా కళ్ళ ముందుంచుకోవాలనే నా తాపత్రయం" అంది శకుంతల

నలుగురూ ఏమయినా అనుకోనీ, నన్ను మాత్రం వదలలేనని శకుంతల ముందు వింతో గొప్పగా ఫీలయ్యేవాడిని.

నలుగురూ అనుకోడం నాకూ తెలుస్తోంది.

గావు కేకలు !

కిరాతకుని కరాళ శరం
క్రౌంచపక్షి కంఠంలోకి
కసుక్కున దిగబడినప్పుడు
ఆవిర్భవించిన విషాదమే...
అయింది కవితా తరువుకు బీజం—
కర్కోటకుల దౌర్జన్యాలు
కటికపేదల కంఠాలకు
ఉరుల్లై బిగిసినప్పుడు
ఉవ్వెత్తుగాలేచే గావుకేకలే...
ఉద్రిక్త విప్లవాగ్ని కావడం నిజం—

— వీరపల్లె వీణావాణి

నా తోటి టీచర్లు... నా స్నేహితులు... నన్ను ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కూడా పొగుడుతూ, హాస్యమాడుతూ, అసూయ పడుతూ ఎన్నో విధాలుగా నా ముందు బయట పడ్డారు.

రాజ్యానికి తెలుసో లేదో గాని నన్ను ఒక్క మాటయినా అడగలేదు.

తెలిసినట్టుగానే వుంది దిగులు పడుతున్నట్టు కనబడుతోంది. కాని 'ఎందుకలా వున్నావని' అడగటానికి మాత్రం భయం నాకు.

తన తాగుబోతు మొగుడికి తెలియదనీ, తెలిసినా తను లెక్కచేయననీ, తేల్చి చెప్పేసింది శకుంతల.

ట్యూషన్ ఫీజు పేరుతో అడపా తడపా డబ్బు సర్దుతూ, నాకు ఆర్థికపరంగా అప్పుడప్పుడూ కలిగే మనస్తాపాన్ని తీర్చేది.

ఇలా ఎంతోకాలం జరగదని అనిపిస్తున్నా, ఎంత కాలం జరుగుతుంది? అనే ప్రశ్న వేధిస్తున్నా, కాలంతో పాటు మేమూ ముందుకే వెడుతున్నాం.

సరిగ్గా యిలాంటి సమయంలో ఓనాటి మసక వెన్నెల రాత్రిలో నా గాఢ పరిష్వంగంలో బందీ అయి వున్న శకుంతల నన్ను వులిక్కిపడేలా చేసింది

"యిలా చాటుమాటుగా కలుసుకోటం తృప్తి కలిగించటంలేదు శంకరం" అంది.

"ఊఁ అయితే..."

ఆ మధుర క్షణాల్ని మాటలతో వ్యర్థపరచటం యిష్టంలేక తనని మాట్లాడనీయలేదు గానీ, ఆ తరువాత శకుంతలన్న మాట నాలో అలజడి రేపింది.

"మనిద్దరం ఎక్కడైనా వెళి పోదాం"

ఎంత ధైర్యంగా అంది శకుంతల! ఏమీ మాట్లాడలేక పోయాను.

"అవును శంకరం, పగలంతా నీకు స్కూలు. రాత్రి ఏ రెండు, మూడు గంటల సేపో నాతో వుంటావు. నీవు వెళిపోయాక మిగిలిపోయిన ఆ రాత్రంతా, మరుసటి పగలంతా ఒంటరిగా, నీ గురించిన ఆలోచనలతో, నీ కోసం ఎదురుచూస్తూ, ఎన్నాళ్ళని యిలా! నీకు దూరంగా వుండాలంటే యిక నావల్ల కానిపని. ఈ జంకు, భయం, ఆంక్షలు, అనుమానాలు యివేవీ లేని చోటుకి వెళ్ళిపోదాం పద."

"ఇది కథ, సినిమా కాదు శకూ! జీవితం. అడవిలో పువ్వులు అందుకోవాలంటే ఎన్ని ముళ్ళు తొలగించుకోవాలో, ఎన్ని రాళ్ళు కాళ్ళకు అడ్డుపడతాయో ..."

"నీకు గుచ్చుకునే ముళ్ళు, నీ కాళ్ళకు కొట్టుకునే రాళ్ళు నేను ఏరేస్తాను శంకరం. నేను బాగా ఆలోచించే యీ నిర్ణయాని కొచ్చాను. నీవు 'ఊఁ' అను"

"తొందరపడకు శకుంతలా, నాకూ సంసారం వుంది, భార్య వుంది, నామీద ఆధారపడి బ్రతుకుతున్న తల్లిదండ్రులు, చెల్లెళ్ళు, చదువు సాగించే తమ్ముళ్ళు. యిందరున్నారు. వీళ్ళనిలా నట్టేట్లో వదిలేసి..."

అనుబంధాలూ — అంతఃకరణలు

"నీ నుండి వాళ్ళకు అందుతున్న సహాయమేమిటి? డబ్బేగా! ఎంత డబ్బు యిచ్చగలిగిః వాళ్ళ బాధ్యతలు నీకు తప్పుతాయో చెప్ప నేనిస్తాను. నాకేమాత్రం సుఖం ప్రసాదించు యీ డబ్బును మీ వాళ్ళకు యిచ్చేసి, నీవ నాతో వచ్చేయి శంకరం. స్టైలు లాంటి ఈ కాపురం నాకొద్దు, హాయిగా, స్వేచ్ఛగా వెళ్ళిపోయి ప్రేమ పల్లెల్లో బ్రతుకుదాం.'

శకుంతల మాటల్లో ఆవేశం, వెళ్ళిపోవాలన్న తొందర, వెళ్ళాక తమకు కలిగే ఆనందం వూహించుకుంటూంటే కలిగే తన్మయత్వం, అలా పోలేకపోతే తనకు కలిగే వేదన యివన్నీ నాకు అర్థమయ్యాయి కాని, వెంటనే 'సరే'ననలేదని నామీద అసహనం శకుంతలకి క్షణంలో వచ్చేసింది.

"మాట్లాడవేం? నేనంటే మోహం మొత్తిందా? దేబిరించి అడుగుతున్నానని చులకనగా వుందా."

"లేనిపోనివి వూహించుకొని నీవు బాధపడి నన్ను బాధపెట్టకు శకుంతలా! క్షణాలమీద నిర్ణయం తీసుకోవాల్సిన అవసరమేమిటి? ఆలోచిద్దాం."

"ఇందులో ఆలోచించి నిర్ణయం తీసుకోడానికేముంది శంకరం? నాకు నీవు కావాలి. మీ వాళ్ళకి నీ డబ్బు కావాలి. అది నేనిచ్చి నిన్ను తీసుకుంటాను."

"కొనుక్కుంటావా?" నవ్వుతూ అడిగాడు.

"కాదు. నా సర్వస్వం ధారపోసి నిన్ను శాశ్వతంగా నాతోనే వుంచేసుకుంటాను."

"శకుంతలా! ఆవేశపడుతున్నావేమో!"

"కాదు. ఆవేదన చెందుతున్నాను. యీ ఆవేదననుండి విముక్తి పొంది, యీ బంధనాలను తెంచుకుని నీతో కలిసి దూరంగా వెళ్ళిపోవాలని ఆత్రుతపడుతున్నాను శంకరం."

"నేనే కాకుండా యీ స్థానంలో యింకెవరున్నా యిలాగే అడిగేదానివా?"


దెబ్బ తిన్నట్టు చూసినా, సర్దుకుంది.

(ఇంకా వుంది)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3
Editor: S. Radhakrishna.

లాన్సర్

స్టెయిన్‌లెస్ బ్లేడు



ప్రతి క్షౌరములో మృదుత్వాన్ని సుఖాన్ని చేకూర్చటానికి

లాన్సర్ బ్లేడు యొక్క ప్రత్యేకముగా తయారు చేయుబడిన పదునైన అంచులు ప్రతి క్షౌరాన్ని మృదువుగాను సుఖంగాను చేయుడమేకాక ఎంతో తృప్తినిస్తుంది.

ఈ ఉదయమే లాన్సర్‌కు మారండి.




ఒక బ్లేడు ధర
25 పైసలు
స్థానిక పన్నులు
అదనము

లాన్సర్ - మృదువుగా క్షౌరము చేయు బ్లేడు

మార్కెట్ చేయువారు : టి.టి. కృష్ణమాచారి అండ్ కో. మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ

Imageads TTK-1274 Tel


MEENA
SYNTHETIC TWINES
FOR STRENGTH, QUALITY AND DURABILITY
Off: Ph. No. 41275
ARATI POLYMERS
Office: Sree Building, Adj. Indian Bank, Osmangunj, Hyderabad-500 001 Factory: D-6, Industrial Estate, Patancheru, Medak District Ph. No. 240
Grams: FISHNET